సంపుటము III
నెం. 5

26 ఆగస్టు, 1992,
బుధవారము,
(శక. సం. 1914,
భాద్ర0-4.)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. | .. 357 |
| 2. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. | .. 358 |
| 3. | సభా కార్యక్రమము. | .. 386 |
| 4. | ప్రకటనలు. | .. 408 |
| 5. | సభా సమక్షములో వుంచిన పత్రములు. | .. 409 |
| 6. | అర్జీల సమితి నివేదికా సమర్పణ. | .. 409 |
| 7. | వివరణ నిమిత్తం కోరిన అంశం – రాష్ట్రంలో ప్రైవేటు వైద్య, దంత వైద్య కళాశాలలను మంజూరు చేయుట గురించి. | .. 409 |
| 8. | 1992-93 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణ చర్చ. (మూడవ రోజు) | .. 428 |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది
1992.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సి.హెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకటరావు |
| | : | శ్రీ ఎస్. స్కైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి డి. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఏడవ సమావేశము . ఐదవ రోజు)

బుధవారం, ఆగస్టు 26, 1992.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభాకార్యక్రమము

*శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, నేను ఒక ఎడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చాను.

మిష్టర్ స్పీకర్ - ఏద్కైనా క్వశ్చన్ అవర్ అయిన తరువాత. క్వశ్చన్ అవర్ తరువాత ఏమి చెప్పినా వింటాను. మీ ఎడ్జర్న్‌మెంటు మోషన్ నేను చూశాను రిజెక్టు కూడ చేశాను. క్వశ్చన్ అవర్‌ముందు ఏమీ వినను. తరువాత వింటాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈవేళ ఈ ఎడ్జర్న్‌మెంటు మోషను యొక్క ప్రాధాన్యత ఏమిటంటే ప్రభుత్వము పాస్పేటు, పొటాష్‌కి సంబంధించినటువంటి ధరల కంట్రోలు ఎత్తి పారేసి దానిమ్మీన నియంత్రణ తీసి పారేసి రవాణాకి కూడ నియంత్రణ లేకుండా చేయడంవల్ల 75 శాతము నుంచి నూరు శాతము దాకా ఈ ధరలు పెరిగేటటువంటి పరిస్థితి ఏర్పడింది. నూటికి నూరు రూపాయలు పెరిగేటటువంటి పరిస్థితి ఏర్పడింది ఇప్పటికే దేశ ఆర్థిక వ్యవస్థ కృంగిపోయింది. ఆర్థిక పరిస్థితి కూడా దివాళా తీసే పరిస్థితికి వచ్చింది. దీనివల్ల అన్ని రకాల నష్టాలు జరిగేటటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి ఇది చాల కీలకమైన సమస్య. దేశములో మన రాష్ట్రము ఒక భాగము కాబట్టి మన రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానంచేసి పంపించాలని మా ఎడ్జర్న్‌మెంటు మోషన్‌యొక్క సారాంశం అధ్యక్షా. ఇది ప్రాధాన్యత తీసుకుని చర్చకు తీసుకోవాలని తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్:- అది డిజెలౌ చేశాను, క్వశ్చన్ అవర్ తరువాత మాట్లాడతాను అన్నాను. ఇప్పుడు క్వశ్చన్స్.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):- మన అసెంబ్లీ చరిత్రలో ఎడ్జర్న్‌మెంటు మోషన్ అంటూ ఉందా, లేదా తమరే చెప్పండి అధ్యక్షా. ఎడ్జర్న్‌మెంటు మోషన్ అంటే అర్థము ఏమిటి? ఏద్కైనా అతి ముఖ్యమైన సమస్య వచ్చినప్పుడు మన హౌసు బిజినెస్ ఎడ్జర్న్‌చేసుకుని దానికి ప్రాధాన్యత ఇవ్వాలి అనే కదా. అర్థము తమకు తెలియంది కాదు.

* An asterisk before the name indicates confirmation by the Member.

మిస్టర్ స్పీకర్:– ఎడ్జర్న్మెంటు మోషన్ డ్రిజెలో అయిన తరువాత మన ప్రొసీజరు ఏమిటంటే క్వశ్చన్ అవర్ తరువాత ఏదైనా చెప్పాలికాని క్వశ్చన్ అవర్‌కి ముందుకాదు

(అంతరాయం)

వైద్య ఆరోగ్యశాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):– అధ్యక్షా, తమరు ఏదైనా 4 రోజులు క్లాసెస్‌పెట్టి ఈ రూల్సు సభ నడిపే పద్ధతి ఏదైనా మాకు నేర్పించండి అధ్యక్షా. లేకపోతే జనం నలిగి పోటున్నారు.

(ఇంటరప్షన్సు)

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు క్వశ్చన్ నెం. 6259

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ఆర్.టి.సి. ఓవర్–హాల్ విభాగాన్ని కౌలుకిచ్చుట

31–

*6259–సర్వశ్రీ యన్ రాఘవరెడ్డి (నక్రేకల్), టి. వెంకటేశ్వరరావు, పి. రామయ్య (నిడుమోలు), కె. బొజ్జి (భద్రాచలం):– రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఆర్.టి సి. బాడీ ఓవర్–హాల్ విభాగాన్ని ప్రైవేటు పార్టీలకు కౌలుకు ఇచ్చినారా;

(ఆ) అయినచో, అందుకుగల కారణాలెవ్వి; దానిని ప్రైవేటు వ్యక్తులకు ఏయే నిబంధనలు, షరతులమీద ఇచ్చినారు;

(ఇ) సమర్థవంతముగా పనిచేయుటకు వీలుగా ఆర్.టి.సి. ఓవర్–హాల్ విభాగాన్ని, ప్రాంతీయ వర్క్‌షాపుతో విలీనం చేసే ప్రతిపాదన ఏదైనా కలదా?

రవాణా శాఖమంత్రి (శ్రీ పి. సాంబశివరాజు):–

(అ) లేదండీ.

(ఆ), (ఇ) ఈ ప్రశ్నలకు తావులేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇప్పుడు కాదు, లేదు అని చెబుతున్నారు సమాధానము. కాదు లేదు అని అంటే మరి తిరుపతిలో యూనిట్ ప్రయివేటు వారికి ఎట్లా ఇచ్చినారు? వాళ్ళు ఈ బస్సుషెడ్డుకి ఎదురుగానే షెడ్‌వేసి నడుపుతున్నారా? లేదా? ఇప్పుడు ఇంకా ఎన్ని ప్రయివేటు కంట్రాక్టర్లకు ఇవ్వడం జరిగింది? దయచేసి చెప్పమని అడుగుతున్నాను. ఎందుకని అంటే మీరు పనిముట్లు ఇచ్చేకాడ ఒక నటీ, టోల్బు కాడ నుంచి ప్రయివేటు వారికి అయితేనేమో సప్లయి చేస్తున్నారు, ఆర్.టి సి. ఏదైతే ఓవర్–హాలింగ్ యూనిట్ ఉందో వాడికి ఏమీ సప్లయి చేయడంలేదు పాతవిపెట్టి నడపాలి అని చెప్పి వాడికి సమర్థత లేదు అని చెప్పి ఇతరులకు ఇచ్చే పద్ధతి వస్తూ ఉన్నది; అది అవునా, కాదా?

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, తిరుపతిలో ప్రయివేటు వారికి ఇచ్చే ప్రశ్న లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇచ్చారు, ఆల్రెడీ ఇచ్చారు, వారు చేస్తున్నారు

శ్రీ పి. సాంబశివరాజు:– యూనిట్ ఎక్కడా ప్రయివేటు వారికి రిపేరుకి ఇవ్వలేము. అయితే 1990–91, 1991–92 సంవత్సరాలలో అధిక బస్సులు రిపేరుకు రావడంవల్ల విజయవాడలో ఉన్న బాడీ రిపేరు కెపాసిటీ 32కే ఉండడంవల్ల అక్కడ ప్రయివేటువారికి ఇవ్వడం జరిగింది. అది తెచ్చి మన ట్రయినింగు స్కూలులోనే పెట్టి దగ్గర ఉండి అవి రిపేరు చేయించడం మాత్రమే జరుగుతున్నదని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామయ్య:– ఇప్పుడు విజయవాడలో పెట్టాము అన్నారు. అంత అవసరం ప్రయివేటు వారికి ఇవ్వవలసిన అవసరం ఏమి వచ్చింది? ఒకటి సర్. అక్కడ కార్మికులు ఉన్నారు షెడ్‌లో. వారిచేత చేయించవచ్చు. ఆ కార్మికుల చేత సరిగా చేయించలేము అనే ఉద్దేశముతో, సకాలములో చేయించలేము అనే ఉద్దేశముతో ప్రైవేట్స్‌కు ఇచ్చారు. దాదాపు 5000 రూపాయల దాకా వారికి ఖర్చు అవుతుంది. ఈ కార్మికుల చేతనే కొన్ని ఓవర్‌టైమ్ ఇచ్చి చేయించుకుంటే ఆ టైము లోపలనే వారిచేత చేయించవచ్చు. ఈ కార్మికులు చేసి పెడతారు. డబ్బు కూడా, 3000, 3500కి చేసేవానికి వీలు ఉంటుంది. కాబట్టి ఆ విధంగా ఆర్.టి.సి.కి ఆదా చేసుకోవచ్చు. దానిని విస్మరించి ఈ స్పేరు పార్ట్సుతోన అవకాశం ఉన్నది, ఆ ప్రయివేటువారిచేత చేయించుకోవడంవల్ల వాళ్ల డబ్బు వృధా అవుతున్నది, వాళ్లకు పని లేకుండా పోతున్నది, ఆ విధంగా ఆర్.టి.సి.కి నష్టమువచ్చే దానికి కూడ అవకాశం ఉంది. ఆ పరిస్థితిని ఏమైనా ఏర్పాటు చేయగలరా? అని అడుగుతున్నాను.

మిష్టర్ స్పీకర్:– ఇది డిమాండు కాదు. ట్రయినింగు అంటే కోపపడతారు. వర్కుషాప్ అంటే కోపానికి వస్తిరి.

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, బెజవాడలో కెపాసిటీ తక్కువ ఉండడంవల్ల కెపాసిటీకి ఎక్కువవున్న రిపేరు ఉన్న బస్సులను చేయడంవల్ల ఆ ప్రయివేటువారికి ఇవ్వడం జరిగింది. దానికి కూడ ముగ్గురు సీనియర్ ఇజంనీర్సుని పంపించి టెండర్సు పిలిచి సెలెక్టు చేయడం జరిగింది. అయితే ప్రయివేటువారిచేత చేయిస్తే మనకు 12,500 రూపాయలు బాడీ రిపేరుకి అవుతున్నాయి. అదేగాని డిపార్టుమెంటుచేస్తే సుమారు 38 వేలు అవుతున్నది. అందుచేత దానిని దామాషా అది చూసుకునే ప్రయివేటువారికి ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, ఇది ఎలుకలు ఉన్నాయి అని ఇంటికి నిప్పు పెట్టుకుండే దానికి తయారయింది; ఈ ప్రభుత్వం. ఇది ప్రయివేటువారు చేస్తే 12 వేలు అవుతుంది మా డిపార్టుమెంటులో చేస్తే 36 వేలు అవుతుంది కాబట్టి ఏమిటంటే మేము పబ్లిక్ సెక్టారుని మూసి వేస్తాము అని, ప్రయివేటుకి అప్పజెబుదాము అనే నిర్ణయం ఏ ఆధారముమీద తీసుకుంటున్నారు? అది కూడ ప్రధానంగా మనయొక్క ఇనెఫిషియన్సీ మిస్ ఎప్రోప్రియేషన్ దీనితో తెస్తున్నటువంటి చెక్కులండి. ఇప్పటికైనా ప్రభుత్వము ఈ ప్రయివేటువారికి ఏదో విధంగా అప్పజెప్పే ప్రయత్నం మానివేసి ఇప్పటికి

తిరుపతిలోను విశాఖపట్టణంలోను ప్రయివేటువారికి ఇచ్చిన యూనిట్‌లను రద్దుపరచి మొత్తానికి మొత్తం డిపార్టుమెంటల్‌గానే ఇది చేయడానికోసం పూనుకుంటుందా?

శ్రీ పి. సాంబశివరాజు:– పూనుకోవడం ప్రశ్నలేదు. మాన్ పావరుకి ప్రయివేటు వారికిఇస్తే 12 రూపాయలు అవుతుంది మా డిపార్టుమెంటు చేస్తే 32 రూపాయలు అవుతుంది అందుచేత డిపార్టుమెంటు చేసే ప్రశ్నలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– నా సహచర మిత్రులు ఓంకార్‌గారు ఒకమాట చెప్పారు. కొంపలో ఎలుకలు పడ్డాయి అంటే ఇల్లు తగలబెట్టమన్నట్టుగా ఉంది మంత్రిగారి సమాధానం అని. నేను ఒక ఉదాహరణ చెబుతాను అధ్యక్షా. తిరుపతి వర్కుషాపులో క్రాంకు షాఫ్టు గ్రైండింగు మెషిన్ బిగించి ఆరు నెలలు అయినా, దానికి ఆపరేటరుని నియమించని కారణంగా పనులు అన్ని మద్రాసుకి తరలిస్తున్నారు ఎందుకు లక్షల రూపాయలుపెట్టి మెషిన్ కొనడం ఎందుకు? ఆపరేటర్‌ని నియమించకపోవడానికి కారణం ఏమిటి? అది వాస్తవమా, కాదా? విజయవాడలో ఆర్.టి.సి కాంప్లెక్సుకి దగ్గరకి ఒక షెడ్‌వేసి అక్కడ వారికి మీరు పనులు ఇస్తున్నారు, స్పేరుపార్టులు కూడ మీరు వాళ్లకు సప్లయి చేస్తున్నారు. ఇక్కడ ఉన్నటువంటి కార్మికులు నిపుణులు ఉన్నారు. ఆఖరికి ఇప్పుడు మన డిస్కులకి బెజ్జాలువేసే పని కూడ ఇస్తున్నారు. అది కూడ మన దగ్గర మెకానిక్కులు ఉన్నారు. చేత కాదా? ప్రభుత్వంయొక్క అసమర్థతని రుజువుచేయడానికి తప్ప ఏమీకాదు. ఇది పబ్లిక్‌రంగాన్ని దుర్వినియోగం చేయడం. మెషిన్ బిగించి ఆరునెలలు అయింది. మద్రాసులో పని చేయిస్తారా? ఇది యదార్థమా, కాదా?

శ్రీ పి. సాంబశివరాజు:– తిరుపతిలో క్రాంకు షాఫ్టు గ్రయిండింగు మెషిన్ పని ప్రారంభించడం జరిగిందండి. కాని విజయవాడలో మాత్రము వారు చెప్పిన జాగా ఆర్ టి.సి వారి జాగా అది. ఆర్.టి.సి.వారి జాగాలోన మన పాడయిపోయిన బస్సులు దగ్గరపెట్టి ఒక సూపర్‌వైజరునిపెట్టి దగ్గర ఉండి మనం రిపేరు చేయిస్తున్నాము. అందుచేత మన జాగాలోనే చేయిస్తున్నాము అని మాత్రము నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఆర్.టి.సి.లో నిపుణులు వర్కర్సు లేరు అని కాదు; ఉద్దేశం. ఇది ఎకనామికల్‌గా ఉంటుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టిందని మనవిచేస్తున్నాను.

---

శ్రీ ఏ. నరేంద్ర (హిమాయత్‌నగర్):– ప్రయివేటురంగంలో చేస్తే మనకు 12 వేల చిల్లర అవుతుంది అన్నారు. డిపార్టుమెంటుపరంగా చేస్తే 30 వేలు అవుతుంది అన్నారు, బస్ బాడీకి. అయితే అధ్యక్షా, ఇప్పుడు ఆల్విన్ కంపెనీ అతి పురాతనమైనటువంటిది. ఆల్విన్‌లో బస్ బాడీ చేయడంలో చాల పెద్దపేరు ఉన్నటువంటి సంస్థ. అది ప్రభుత్వపరంగా నడుస్తున్నటువంటి యూనిట్ ఇప్పటికి, ప్రస్తుతం. అయితే దాంట్లో చేస్తున్నటువంటి దానికి ఎంత రేటు పడుతున్నది. దీంట్లో ఎందుకు ఆర్డరు ఇవ్వలేదు? ఆల్విన్‌లో వర్కర్సు అంతా ఐడిల్‌గా ఉంటున్నారు. బయట ప్రయివేటుకి ఇవ్వడంకంటే ఆల్విన్‌లో వర్కర్సుకి వర్కు అప్పజెప్పినట్లయితే అది ఇంకా మంచిగా నడవడానికి అవకాశం ఉంటుంది కదా, ఎందుకు ఇవ్వలేదు?

శ్రీ పి. సాంబశివరాజు:– సెపరేటు క్వశ్చను వేయమనండి.

శ్రీ ఏ· నరేంద్ర:– అధ్యక్షా, ఇది సెపరేట్ క్వశ్చను క్వావడానికి వీలులేదు·

(ఇంటరప్షన్సు)

శ్రీ పి· సాంబశివరాజు:– ఇప్పుడు ఆల్విన్ సంబంధం ఉంది అని సెపరేటు అన్నాను గాని, ఆల్విన్ కంపెనీలో కొత్తగా బాడీ బిల్డింగుకి తీసుకుంటామే తప్ప రిపేర్సు అక్కడ చేయము·

## ప్రైవేటు నర్సింగ్ హోంలు

32–

*5556– శ్రీమతి జె· గీతారెడ్డి (గజ్వేల్), శ్రీ జి నాగిరెడ్డి (ధర్మవరం):–ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా: 8·40 ఉ

(అ) ప్రస్తుతం రాష్ట్రంలోవున్న ప్రైవేటు నర్సింగు హోంల సంఖ్య ఎంత;

(ఆ) చికిత్స మరియు యితర విషయాలలో వాటిపై ప్రభుత్వం ఎట్టి నియంత్రణను నిర్వహించింది?

వైద్య, ఆరోగ్య శాఖమంత్రి (శ్రీ కె· రోశయ్య):–

(అ) రాష్ట్రంలో వైద్య, ఆరోగ్యశాఖ వద్ద ప్రయివేటు నర్సింగు హోంలను రిజిస్టరుచేసే పద్ధతి అమలులోలేదు· అందుచేత, రాష్ట్రంలో ప్రయివేటు నర్సింగుహోంల సంఖ్యకి సంబంధించి సమాచారమేదీలేదు·

(ఆ) రాష్ట్ర ప్రభుత్వానికి ప్రయివేటు నర్సింగు హోంల పనితీరుపై ఎట్టి నియంత్రణలేదు· అయితే, పరికరాల దిగుమతికి కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు సదుపాయాన్ని పొందుతున్న ప్రయివేటు నర్సింగు హోంల విషయంలో, ఆకుపచ్చ కార్డులున్న వారికి లోపలి రోగులలో 10 శాతంమేరకు, బయటి రోగులలో 40 శాతం మేరకు ఉచితంగా చికిత్స చేయాలని వాటిని కోరడమవుతున్నది·

Dr. J. Geetha Reddy:- Sir, the Hon. Minister has mentioned that in the case of private nursing homes who avail exemption of customs duty, free service is extended to the poor people to the extent of 10 per cent in inpatients and 40 per cent in outpatients. Actually, this is the essential part of my question. There is so much poverty. So many poor people are there, who cannot afford, who cannot even dream of such treatment or get the investigations done in these big centres. When the Government is giving these nursing homes a free hand to import the equipment, it should ensure that the poor and needy people get the treatment free. Is there any agency in the Department to look into these things and see that poor people are not driven away from these hospitals?

శ్రీ కె రోశయ్య:– అధ్యక్షా, మనము వారికి ఇస్తున్నప్పటికీ [illegible] దృశ్యావారు ఏ మేరకు మనతో చేసుకున్నటువంటి ఒప్పందాన్ని అమలు చేస్తున్నారు అనే విషయంలో కొన్ని సందేహాలు ఉన్నమాట నిజం నేను ఈ శాఖ బాధ్యత తీసుకున్న తరువాత

అధికారులకు చెప్పాను. మనం ఒక పెరఫెక్టు ప్రొసిజరు ఒకటి ఇవాల్వ చేయాలి ఏ యే హాస్పటిల్సుకి ఏ మేరకు పరికరాలు దిగుమతి చేసుకునేదానికి మనం సదుపాయాలు కల్పించాము. ఆ హాస్పటిల్సులో మనతో ఒప్పందం చేసుకున్న ప్రకారంగా 10 పర్సంటు ఇన్ పేషెంట్సు 40 పర్సంటు అవుట్ పేషెంట్సుకి ట్రీట్‌మెంటు ఇస్తున్నారా, లేదా అని పీరియాడికల్‌గా చెక్‌చేసే దానికి ఒక మెషినరీని ఇవాల్వచేసి మనం అప్పుడప్పుడు చూడాలి అని చెప్పాను ఒకటి అధ్యక్షా, and we are at it. రెండవది అధ్యక్షా, ప్రయివేటు నర్సింగు హోమ్సు చాల పెద్ద ఎత్తున పట్టణాలలోనే కాకుండా నగరాలలో కాకుండా పల్లెలలో కూడ వస్తున్నాయి. రావడం మంచిదే. ప్రభుత్వంచేసే వైద్య సదుపాయాలకు తోడుగా అవి కూడ వస్తే మంచిదే కాని వాటి గ్రోత్ ఒక సిస్టమేటిక్‌గా లేకుండా ఉంటోంది. ఉదాహరణకు అధ్యక్షా, ఒక ఆపరేషన్ థియేటర్ అంటే దానికి కావలసినటువంటి హైజనిక్ కండిషన్సు అవి అన్ని కూడ ఉండాలి. ఏ పల్లెటూరిలోనో పెంకుటింటిలో ఒక గది చూపించి ఒక టేబిలువేసి అది ఆపరేషన్ థియేటరు అనే పరిస్థితులు కూడ ఉన్నాయి. అందుకనే గతములో 1987లో ప్రభుత్వము ఒకసారి డాక్టర్ వెంకట్రావుగారు, డా. సీతగారు, డా. వాగ్రేగారు అనే ముగ్గురు వైద్య ప్రముఖులతో దానిని ఎలా రిగ్యులేట్ చేయాలి ఏమిటి చూడమని చెప్పారు. అది ఒక స్టడీ కొంతవరకు జరిగింది గాని దాన్ని ఫైనల్‌గా ఏమి అయిందో తెలియలేదు. నేను మరల తెలియపరుస్తాను. అంతేకాకుండా అధ్యక్షా, ఈ మధ్య జరిగినటువంటి అనేక సమావేశాలలో చాల సలహాలు వస్తున్నాయి. మేధావుల దగ్గర నుంచి ప్రజాప్రతినిధుల దగ్గర నుంచి కూడ. దీనికి ఏదైనా ఒక సిస్టమ్ ఇవాల్వచేస్తే మంచిది. వీటికి కూడ ఏదైనా లైసెన్సింగు సిస్టమ్ అంటే వాళ్ళని ఇబ్బంది పెట్టే విధంగా కాకుండా వాళ్ళ గ్రోత్‌కి అవరోధం కలగకుండా ఉండే పద్ధతిలో ఏదైనా ఒక రిగ్యులేషన్ ఉండాలి అనే మాట అన్నారు. అదే గౌరవనీయులైన సభ్యులు అభిప్రాయము కనుక అయితే తప్పనిసరిగా ప్రభుత్వం దీనిని పరిశీలనచేసి త్వరలోనే అవసరం అనుకుంటే తాము కూడ అంగీకరిస్తే ఒక చట్టాన్ని తీసుకురావడానికి నాకు ఏమీ సందేహములేదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. నాగిరెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రభుత్వం నర్సింగు హోములను రెగ్యులేట్ చేయడానికి ఒక చట్టము తీసుకువస్తామన్నారు, చాల సంతోషం. కాని ఇప్పుడు ఆంధ్ర దేశంలో నర్సింగు హోములలో వాళ్ళు ఏయే స్పెషలిస్టులని చెప్పుకుంటున్నారో ఆయా స్పెషలిస్టుకి సంబంధించిన ఫిజిషియన్స్‌గాని లేకపోతే క్వాలిఫైడు సర్జన్సుగాని ఉన్నారా లేదా మరి అవసరమైన ఎక్విప్‌మెంటు ఉందా లేదా చూడాల్సిన బాధ్యత కూడ ప్రభుత్వంమీద ఉంది. లేకపోతే ప్రభుత్వ ఆస్పత్రిలలో పనిచేస్తున్న డాక్టర్లు అంతా కూడ నర్సింగు హోముల చుట్టూ తిరుగుతూ ప్రభుత్వ ఆస్పత్రిలలోఉన్న పేషెంటులను విస్మరించి వీటిమీదనే కాన్‌సెంట్రేటు ఎక్కువగా చేస్తున్నారు కాబట్టి ఖచ్చితంగా ప్రభుత్వం ఒక నర్సింగు హోము స్టార్టు చేయాలి. అంటే లైసెన్సు ఇవ్వాలి, ఆ నర్సింగు హోం ఏయే స్పెషాలిటీస్ పెట్టిందో ఆయా స్పెషాలిటీస్‌కి సంబంధించిన డాక్టర్లు ఉన్నారా? ఎక్విప్‌మెంటు ఉందా, లేదా చూడాల్సిన అవసరం కూడ ఉంది. ఆ తరువాత కూడ ఎట్లా రన్ చేస్తున్నారు ఫుల్ టైము డాక్టర్సుని అపాయింటు చేస్తున్నాదా ఆ నర్సింగు హోం ప్రభుత్వ ఆస్పత్రిలనుంచి డాక్టర్సుని తెప్పించుకుంటోందా. ఈ విషయాన్ని కూడ ఎప్పటికప్పుడు సమగ్రంగా వీటిమీద అజమాయిషీ కలిగి ఉండాలని చెబుతూ ఆ విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, గౌరవనీయులైనటువంటి నాగిరెడ్డిగారు అర్థము చేసుకున్నారు అనుకుంటున్నాను. మొట్టమొదటలోనే చెప్పాను. లైసెన్సింగుకి గాని రెగ్యులేషన్‌కిగాని ఏమీ అధికారం లేదు. అందువల్ల స్వయంగా వెళ్ళి చెక్‌చేసే దానికి తగినటువంటి అథారిటీ కూడ లేదు. నేను ఆ మాటే చెప్పాను. ఒక సమగ్రమైనటువంటి చట్టాన్ని తీసుకువచ్చి చట్టపరమైనటువంటి అధికారాలు ప్రభుత్వం తీసుకుని వాటిని రెగ్యులేట్‌చేసే దానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ప్రభుత్వం అధికారాలు తీసుకుని 8.50 లీగల్‌గా చేయడానికి ప్రయత్నంచేస్తే బాగుంటుందని కొందరు సలహా చెప్పుతున్నారు. ఉ. సమగ్రమైన చట్టం చేస్తామని చెప్పుచున్నాను. ఈ నర్సింగ్‌హోంలు పెరగడానికి గాని, వాటి ఉనికికి గాని అడ్డం వచ్చేరీతిలో స్పష్టంగా భావన వున్నది అని కూడా చెప్పాను; ఆ తరుణంలో దాన్ని ఆలోచనచేసి చట్టం తెచ్చుకొని, చట్టప్రకారం అధికారాలు తీసుకుంటే తప్ప —we do not have any type of control, as it is. We cannot go into the nursing homes and check up.

శ్రీ ఎ. మాధవరెడ్డి (ఖోన్గిర్):– హైదరాబాదు పట్టణంలో నర్సింగ్‌హోంలు కన్‌స్ట్రక్షన్ జరిగేటప్పుడు ప్రభుత్వం రుణాలుయిస్తున్నారు. ఎస్.ఎఫ్.సి., మిగతా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా రుణాలను యిస్తున్నారు. ఈ సందర్భంలో పెద్ద పెద్ద నర్సింగ్‌హోంలకు స్థలాన్ని, మార్కెట్‌వాల్యూకు ఫ్రీగా యిచ్చిన సందర్భంలో ఆ రోజు నియమనిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని మేనేజ్‌మెంటువారు చెప్పారు. గ్రీన్‌కార్డు హోల్డర్స్‌కు ఇన్‌పేషంట్స్‌కు, ఔట్‌పేషెంట్స్‌కు 40 శాతం చేస్తామని ఒప్పందంకలదు. అది అమలు జరగలేదు. నర్సింగ్‌హోంలకు పోయినప్పుడు 5 స్టార్ హోటల్, రేట్లను వేస్తున్నారు. డాక్టర్లు ఏమి చెప్పుతున్నారంటె, 10 లక్షలు మేము చదవడానికి ఖర్చు అయింది; నర్సింగ్‌హోం పెట్టడానికి ఇంకో రూ. 10 లక్షలు అయింది; మొత్తం 20 లక్షలు; మరియు లోన్స్ అవి తీర్చాలని డాక్టర్లు అంటున్నారని; డాక్టర్లు ఎలా సంపాధించాలని చూస్తున్నారు తప్ప, పేషంట్స్‌ను చూడడంలేదు.

మిష్టర్ స్పీకర్:– ఇట్ యీజ్ ఎ క్వశ్చన్ అవర్ – స్పీచ్ ఇవ్వవద్దు....

శ్రీ ఎ. మాధవరెడ్డి:– లాండు యిచ్చినప్పుడు, లోన్స్ యిచ్చినప్పుడు యివన్నీ ఒప్పుకుంటున్నారు. ఆ ఒప్పందం ఇంప్లిమెంటు అయ్యేటట్లు ప్రభుత్వం చూడాలి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, గౌరవనీయులైన మాధవరెడ్డిగారు చెప్పిన దానిలో లాండు యిస్తున్నారు, సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. నాకు తెలిసినంతవరకు సబ్జెక్టు టుకరెక్షన్, ప్రైవేట్ నర్సింగ్‌హోంస్‌కు ప్రభుత్వం లాండ్సుగాని, సదుపాయాలుగాని యివ్వడంలేదు. మనం చేస్తున్నదల్లా, హైటెక్నిక్ మెషిన్స్ ఇంపోర్టు చేసుకునేటప్పుడు కస్టమ్స్ డ్యూటీ, ఎక్సైజ్ డ్యూటీ లేకుండా ఇంపోర్టు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రెకమండ్ చేస్తున్నది. నేను చెప్పిన వాటిని లిస్టుఔట్ చేసి ఏ హాస్పిటల్స్ ఏ మేరకు మనతో చేసుకున్న ఒప్పందం ఏమిటి, దాని ప్రకారం అమలు జరుపుతున్నారా, లేదా అని చెక్ చేయడానికి ఒక పర్ఫెక్టు సిస్టమ్‌ను ఎవాల్వ్ చేస్తున్నారని చెప్పాను. వాటిని సమప్ చేసేటప్పుడు, మాధవరెడ్డిగారు ఒక సమగ్రమైన అధికారాలు వుండే చట్టం అవసరమని అంగీకరిస్తున్నట్లుగా భావిస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, యిప్పుడు జనాభాకు తగినంతగా బడ్జెట్‌లో మెడికల్‌కు కేటాయించలేకపోతున్నాము. కాబట్టి, ప్రైవేటు నర్సింగు హోమ్స్ రావడంలో అభ్యంతరం లేదుగాని, నియంత్రించడానికి తప్పకుండా ఒక చట్టం వుండాలి. ఈ రోజు, బ్యాంకుల్లో పూర్‌మాన్‌కు లోన్‌కావాలంటే దొరకదు. ఒక నియంత్రణ పెట్టండి; లేకుంటే, అవి వ్యాపార సంస్థలుగా మారడానికి అవకాశం వుంటుంది. శాసనసభ నెల రోజులు జరుగుతుంది; కాబట్టి, యీ శాసనసభలోనే యీ చట్టాన్ని చేస్తారా? తెస్తే అందరూ ఏక్సెప్ట్ చేస్తారు. అలా చేస్తే చాలా బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ కె. రోశయ్య:- గౌరవసభ్యులు చేసిన సూచనలు హర్షంతో స్వీకరిస్తూ తప్పని సరిగా ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):- ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు చాలా మంది ప్రైవేటు నర్సింగ్‌హోమ్‌లలో పనిచేస్తున్నారు. ఈ విషయంలో గత ప్రభుత్వం నిషేధించింది. ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటి? ఆ విషయంలో మళ్లీ, త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటారా?

శ్రీ కె. రోశయ్య:- గతంలో బాన్ చేసిన మాట వాస్తవమే. కాని, ఆచరణలో వీలుకాక, విత్‌డ్రా చేసుకోవడం జరిగింది. ఒకసారి ప్రయత్నంచేసి విరమించుకున్న ప్రతిపాదన మళ్లీ తొందరపడి ఆలోచించడానికి తయారుగాలేను. గవర్నమెంటు హాస్పిటల్‌లో పనిచేసే డాక్టర్స్ ప్రైవేటు నర్సింగ్‌హోంలో పనిచేయకుండా వుండడానికి నిబంధన ప్రకారం నాన్‌ప్రాక్టీసింగు ఎలవెన్సులు కొన్ని కేటగిరిస్‌కు ఇస్తున్నాము. వేరేచోట కన్‌సల్టేన్సీ పెట్టుకున్నచో, గవర్నమెంటుకు తెలియచేయాలి. తెలియచేయకుండా వున్నదనే విషయం మాత్రం వాస్తవం. దీని గురించి కూడా జాగ్రత్తగా ఆలోచించి చేయాలి. ఒకసారి ఇదివరకు ఫేల్ అయిన పద్ధతి పునరావృత్తం కాకుండా ఏదైనా మెరుగైన పద్ధతి కోసం ఆలోచన చేస్తున్నాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- శ్రీమతి గీతారెడ్డిగారు యీ ప్రశ్నను వేశారు. 'గీతా నర్సింగ్‌హోం'లో ఎంత ఫ్రీగా ఇస్తున్నారో తెలియచేయాలి? గ్రీన్‌కార్డు హోల్డర్స్‌కు ఎంత ఫ్రీగా యిస్తున్నారో చెప్పితే బాగుంటుంది.

## SETTING UP OF EYE-BANKS

36-

*6315-Q- Sarvasri K.R. Suresh Reddy (Balkonda) and G. Nagi Reddy:- Will the Minister for Medical and Health be pleased to state:-

(a) whether it is a fact that eye-banks are being set-up in Government Hospitals to procure eye-balls for CORNEAL grafting;

(b) whether it is also a fact that adequate publicity is lacking to impress upon the people to pledge their eyes; and

(c) if so, the steps proposed to propagate the same?

Sri K. Rosaiah:- (a) Yes, Sir.

(b) No. Sir.

(c) Does not arise.

Sri K.R. Suresh Reddy:- Mr. Speaker, Sir, for Question (A) the Minister said 'Yes, Sir.' With regard to setting up of Eye Banks to procure Eye Balls for Corneal grafting the Government said that it is taking it up. Sir, I would like to know from the Hon'ble Minister as there are many people in the remote areas who are not accessible to such facilities and we have many social organisations like Lions Club, the Rotary Club etc., for taking up such treatment, will the Government contact these agencies to identify such patients and help them. Regarding the second question about lack of adequate publicity this is one programme which symbolises the human feelings like pledging of a human part for the requirement of another human being and I would like to know from the Minister that if publicity is there, what kind of publicity is there and what are the grants given for such publicity. Thirdly and finally Sir, we say that charity begins at home and as this is a very important media of publicity and very important programme with you as a witness, in this august House I pledge my eyes for the needy and request the Hon'ble Minister to send me the papers so that I can sign them, Sir.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, గౌరవనీయులైన యువ శాసనసభ్యులను హృదయ 9 00
పూర్వకంగా అభినందిస్తున్నాను. వారు కళ్లను డొనేట్ చేయడానికి సిద్ధంగా వున్నామన్నారు. నేను కూడా డొనేట్ చేశాను, ముఖ్యమంత్రిగారు కూడా డొనేట్ చేయడానికి ఇష్టపడి దానపత్రంపై సంతకంచేసి ఇచ్చారు. ఇంకా చాలామంది ఇచ్చారు. అయితే దీనిని ఇంకా విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవసరం ఉంది. "నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లయిండ్‌నెస్" అనబడే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదకమైన పథకం క్రింద కేంద్ర ప్రభుత్వమే సెంట్ పర్సెంట్ గ్రాంట్ ఇస్తోంది. ఇప్పటివరకు అన్ని వసతులతో సరోజినిదేవి కంటి ఆసుపత్రిలోనే ఈ సదుపాయం ఉంది. ఇది 1964లో ప్రారంభమైంది. 1984లో దీనిని స్ట్రెంతెన్ చేయడం జరిగింది. 21 వేల మంది తమకు కనుగుడ్లు కావాలని దరఖాస్తులను రిజిష్టర్ చేసుకొన్నారు. అయితే 5 వేల కార్నియల్ గ్రాఫ్టింగ్స్ మాత్రమే ఇప్పటివరకు ఆ హాస్పిటల్‌లో జరిగాయి. అంటే డిమాండ్‌కు తగ్గట్టుగా ఐ బాల్స్ దొరకడంలేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కర్నూల్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, గుంటూర్, మరియు విశాఖపట్టణంలోని కె.జి. హాస్పిటల్‌లో కూడా ఇలాంటి సదుపాయాన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం 31-3-1989న జి.వో.ఎంఎస్.నెం. 252ను జారీచేయడం జరిగింది. అయితే 1989 నుంచి ఇప్పటివరకు కూడా అది అమలులోకి రాలేదు. అందుకు కారణం ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం దీనికి కావలసిన సెంట్ పర్సెంట్ గ్రాంట్ ఇచ్చేటప్పుడు యాన్యువల్ ప్లాన్‌లో పెట్టవలసివుండింది కానీ, అలా పెట్టలేదు. ఈ సందర్భంలో ఒకమాట చెప్పాలి. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు వ్యయం అయ్యే ప్రాజెక్టుకొరకు ప్రయత్నించింది. Government of India have conveyed that they are seeking World Bank assistance to the extent of 500 crores in order to make permanent infrastructure facilities for opthalmic services by providing operation theatres, eye camps, O.P.D. facilities and

development of otner services through mobile units by identification of camp sites, development of proper management, information systems, mechnaisms of monitoring and evaluation. ఇటీవలే అంటే జూన్‌లో కేంద్రప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ వారితో ఒప్పందం చేసుకొన్న తరువాత ఫస్ట్‌ఫేజ్‌లో ఐదు రాష్ట్రాలకు ఇచ్చారు. అదృష్టవశాత్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నికూడా అందులో చేర్చడం జరిగింది. అందుకు నేను కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ పథకం క్రింద మన రాష్ట్రంలో మరికొన్ని ఐ బ్యాంక్స్‌ను విస్తృతపరచుకొనడానికి, స్ట్రెంతెన్ చేసుకొనడానికి అవకాశం ఉంటుంది. ఇక ప్రచారం ఏరకంగా చేస్తున్నారన్ గౌరవ సభ్యులు ఒక ప్రధానమైనప్రశ్న అడిగారు. దీనికి పీరియాడికల్‌గా సమావేశాలు ఏర్పాటుచేయడం కూడా జరుగులోంది. నేత్రదానంకోసం ఒక ప్రైవేట్ ఆర్గనైజేషన్‌కూడా ఉంది. పూజ్యులు కపాడియాగారి నేతృత్వంలో ఇది ఉంది, వారు దీన్ని ఒక ఉద్యమంగా తీసుకొని కొంత దానం చేయడమేకాకుండా ఈ ఉద్యమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం, ప్రత్యేకించి హెల్త్ డిపార్ట్‌మెంట్‌లోకూడా దానికి కావలసిన ప్రచారం చేస్తున్నాము. ఏమిచేసినా డోనర్స్ దాన పత్రంమీద సంతకంచేసి ఇస్తున్నారు కాని వారు మరణించిన తరువాత వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తెలియపరచడంలో కొంత జాప్యం జరుగుతోంది. డోనర్ మరణించిన వెంటనే వారి కుటుంబసభ్యులు ఎవరైనా వెంటనే హాస్పిటల్‌కు ఈ విషయం తెలియజేసినట్లయితే హాస్పిటల్‌లోవున్న దీని గురించి ప్రత్యేకమైన హాలెడ్జ్ ఉన్న డాక్టరు వెంటనే వచ్చి కంటిలోఉన్న నల్లటిపొరను తీసుకువెళ్ళి దానిని జాగ్రత్తచేయాలి. వెంటనే దానిని అంధులైన వారికి గ్రాఫ్టింగ్ చేయవలసివుంటుంది. దీనిలో కొంత జాప్యం జరుగుతోంది కాబట్టి ఈ జాప్యాన్ని నివారించడానికి, ఇంకా సిస్టమెటిక్ చేయడానికి ప్రయత్నించవలసి ఉంది. మరో ఆలోచనకూడా ఉంది. అదేమిటంటే దాతయొక్క కుటుంబ సభ్యులు ఒకవేళ అందుకు అంగీకరించకపోతే ఎట్లా అనేది. అందుకు ఒక చట్టం చేస్తే మంచిదని కొందరు పెద్దలు సూచించారు. డాక్టర్ శివారెడ్డిగారు, డి.ఎం.ఇ.గారు, రంగారెడ్డిగారు, కపాడియాగారు మొదలైన వారితో నేను ఒక కమిటీని ఏర్పాటుచేసి వారిని స్టడీచేయమని కూడా చెప్పాను. వారి సూచనలుకూడా వస్తే ప్రస్తుత చట్టాన్ని ఇంకా పకడ్బందీగా చేయడానికి అవసరమైన మార్పులు చేయడానికిగాని, నూతనమైన ఆలోచనలు చేయడానికి గాని ప్రయత్నం చేస్తాము.

శ్రీ జి. నాగిరెడ్డి:– సర్, గౌరవ మంత్రివర్యులకు మనవిచేసేదేమిటంటే చదువుకొన్న వారికి, నగర ప్రాంతాలలో వుంటున్నటువంటి వారికి మాత్రమే నేత్రాలు ఎక్కడ దానం చేయాలన్న విషయం తెలుసు. మారుమూల పల్లెటూళ్ళలోనివారికి ఈ విషయం తెలియదు. దీనిగురించి ప్రచారం చేస్తాము, వరల్డ్ బ్యాంక్ కూడా అంగీకరించింది, అక్కడక్కడా యూనిట్స్ పెడతామంటున్నారు. కాని నేను మనవిచేసేది 100 బెడెడ్ హాస్పిటల్ వున్నచోటల్లా, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలతోపాటు దీనిని కూడా మారుమూల పల్లెటూళ్ళవరకు తీసుకువెడితే బాగుంటుంది, ఎందుకంటే మారుమూల పల్లెటూళ్ళలోకూడా చాలామంది నేత్రదానం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కాని నేత్రదానం ఏ విధంగా చేయాలో, ఎప్పుడు చేయాలో, ఎక్కడ చేయాలో అన్న విషయం తెలియని పరిస్థితిలో వారు ఉన్నారు. అందువల్ల దీనిగురించి ఎన్‌లైటెన్ చేయడమేకాకుండా ప్రతి 100 బెడెడ్ హాస్పిటల్‌లో ఒక యూనిట్‌పెట్టడం, మొబైల్ యూనిట్‌ను కూడా దానికి ఎటాచ్ చేసినట్లయితే ఇప్పుడు ఎంత

డిమాండ్ ఉందో ఆ డిమాండ్‌కంటే హెచ్చుగా నేత్రాలు ఖచ్చితంగావచ్చే అవకాశం ఉంది దీనిపై మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తోడ్పాటుతో ఈ కార్యక్రమానికి కూడా అధికమైన ప్రాధాన్యత ఇస్తున్నది అంతేకాకుండా "లయన్స్ ఇంటర్నేషనల్"వారు 'స్పైట్ ఫస్ట్' అనే ప్రోగ్రాంతో విస్తృతంగా సహాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఫ్యామిలీ ప్లానింగ్ విషయం వారు చెప్పారు. చాలా సంతోషం ఇన్నేళ్ల నిరంతరమైన కృషి తరువాత ఈవేళ ఒక స్థాయికి వచ్చింది. అయినాకూడా సంతృప్తికరంగా లేదు అట్లాగే నేత్రదానం విషయంలో జరుగుతున్న ప్రచారం మీరు చూస్తూ వుంటారు. ప్రతిరోజూ కాకపోయినా వీలైనప్పుడల్లా టి.వి.లో దీనికి సంబంధించిన వార్తలు, విజ్ఞప్తులు వస్తున్నాయి. అలాగే రేడియోలోనూ వస్తున్నాయి. అలాగే కరపత్రాల ద్వారా, సినీ స్లయిడ్స్‌ద్వారా వస్తునాయి. ఇక సభలు, సమావేశాలు ఏర్పాటుచేసి కూడా ప్రచారంచేస్తున్నాము మేము చేయగలిగిందంతా చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– సంతోషమైన విషయం ఏమిటంటే అందరినీ చూసి సంతోషమైనా నాగిరెడ్డిగారిని, సురేష్‌రెడ్డిగారిని చూసి ఎక్కువ సంతోషపడుతున్నాను ఎందుకండే వారు క్వశ్చన్‌వేసినా కూడా లేవమన్నప్పుడే లేచారు. ఇక రెండవది ఏమిటంటే కంటిదానం చేసే ప్రసక్తి వచ్చినప్పుడు యువకుడు కంటిదానం చేసినందుకు వారిని అభినందిస్తున్నాను.

## కరీంనగర్ జిల్లాలో నకిలీ డాక్టరు చేసిన శస్త్రచికిత్సలు

40–

*5645–సర్వశ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్), సిహెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి), ఎ. జయపాల్ (పర్కాల్), టి. బాల్‌రెడ్డి (కార్వాన్), జి యాదగిరిరెడ్డి (రామన్నపేట), పి. నాగేశ్వరరావు (ఖమ్మం), సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), డి. చినమల్లయ్య (బూర్గంపహాడ్), కె. టిక్కం (ఇందుర్తి), యం.టి. చౌహాన్, వి. నారాయణరావు.– వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రామచంద్రగౌడ్ అను పేరుగల ఒక నకిలీ డాక్టరు, ఎం.ఎస్.లో బంగారు పతకం పొందినట్లు తనకుతాను చెప్పుకుంటూ మెట్‌పల్లి, జగిత్యాల, కరీంనగర్‌లలో అనేక నర్సింగు హోంలను ప్రారంభించి, ప్రాక్టీసుపెట్టిన విషయం, ఆయన అసమర్థతతో చేసిన శస్త్ర చికిత్సలు మున్నగువాటివలన అనేక మంది రోగులు తమ ప్రాణాలను కోల్పోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ విషయాన్ని కరీంనగర్ జిల్లా ఎస్.పి. దృష్టికి తీసుకురావడం జరిగిందా;

(ఇ) అయినచో, అతనిపై తీసికొన్న చర్య ఏమి?

శ్రీ కె. రోశయ్య:– (అ) అవునండీ.

(ఆ) అవునండి· జగిత్యాల పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు నెలరోజులపాటు తీవ్రంగా వెదకిన తరువాత 28–2–92న మెట్‌పల్లిలో శ్రీ రామచంద్రగౌడ్ అనే నకిలీ డాక్టరును అరెస్టు చేశారు·

(ఇ) ఆయనను ఐ·పి·సి· 420, 304 సెక్షన్ల క్రింద నేరం నెం· 106/91లో మెట్‌పల్లిలో అరెస్టు చేశారు· 29–2–92న ఆయనను జుడీషియలు కస్టడీకి పంపారు· 31–7–1992న ఆయనపై చార్జిషీటు దాఖలు చేశారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో – ఖర్మకాలి నా నియోజకవర్గమైన మెట్‌పల్లిలో ఈ నకిలీ డాక్టర్ ఆపరేషన్లవల్ల 25 మంది పేషెంట్ల ప్రాణాలు కోల్పోయిన మాట వాస్తవమేనా? అంతేకాకుండా ఈ డాక్టరు యథేచ్ఛగా మానభంగాలకు పాల్పడుతున్న మాట వాస్తవమా? ఈ డాక్టర్ తాను గోల్డ్ మెడలిస్టునని చెప్పుకోవడంవల్ల మెట్‌పల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రివారు, వివిధ నర్సింగ్‌హోంలవారు, జగిత్యాలలో ఉన్న నర్సింగ్‌హోంకు చెందిన పోస్టుగ్రాడ్యుయేట్ డాక్టర్లు కూడా ఈ డాక్టర్ మహాశయుణ్ణి తీసుకువెళ్లి ఆపరేషన్స్ చేయించిన మాట వాస్తవమేనా? అంతేకాకుండా ఈ డాక్టర్‌గారి పేరును వారి లెటర్‌హెడ్స్‌పై అచ్చుకొట్టించిన మాట వాస్తవమేనా? గత శాసన సభలో ఈ సమస్య వచ్చినప్పుడు అతను ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్‌కు కూడా పాల్పడ్డారనే అభియోగంవస్తే మంత్రిగారు సి·బి·సి·ఐ·డి·చేత విచారణ జరిపిస్తామని చెప్పినా ఆ హామీ
9·10 కనీసం పోలీసువారివరకు కూడా పోని మాట వాస్తవమేనా? ఈ డాక్టర్‌గారు మరల విడుదల
ఉ· అయి యథేచ్ఛగా ఆపరేషన్స్, మానభంగాలు కొనసాగిస్తున్నమాట వాస్తవమేనా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, గౌరవనీయ విద్యాసాగరరావుగారు నాతో పర్సనల్‌గా మాట్లాడిన సందర్భాలు వున్నాయి· గవర్నమెంట్‌వైపు నుంచి నకిలీ డాక్టర్లను మేము సర్టిఫై చేయడంకానీ, లేకపోతే నకిలీ డాక్టర్లు ఎవరు, ఏమిటని విచారణచేసే అధికారం కానీ ఈ డిపార్టుమెంట్‌కు ప్రత్యేకంగా చట్టపరంగా లేకపోయినప్పటికి కూడా గౌరవ సభ్యులు చెప్పిన సమాచారాన్ని పురస్కరించుకుని నేను మా డిపార్టుమెంట్‌లో వున్న డైరెక్టర్‌గారికి, వారి ద్వారా డి·ఎం·హెచ్·ఒ·కు కూడా చెబుతాను· వారు పోలీసువారితో మాట్లాడి దీనిలోవున్న నిజా, నిజాలు తెలుసుకొని అతనిపైన చట్టపరంగా చర్యతీసుకోడానికి కావలసిన ప్రయత్నాలు చేశాము· కోర్టులో ఛార్జిషీట్ పెట్టిన తరువాత కోర్టు బెయిల్ యిచ్చినప్పుడు మేము చేయగలిగింది ఏమీ లేదు· ఇంకా వారు ఆపరేషన్లు చేస్తున్నారంటే నేనే సభద్వారా వారికి హామీ యివ్వగలను· ప్రభుత్వంవైపు నుంచి ప్రత్యేకంగా కరీంనగర్ జిల్లాలో ఇతనిపైన ఇలా కేసులు వున్నాయి, బెయిల్‌మీద వున్నప్పటికి కూడా కేసులు కొనసాగుతున్నవి, ఇతను మా దగ్గర నకిలీ డాక్టర్ అని తేలింది, ఇతని బారికి ఎవరు గురిగాకుండా వుండండని కరపత్రాలద్వారా కానీ, లేకపోతే ఏ రకమైన ప్రచారంచేస్తే ఉపయోగం అనేది చెబితే ఆ రకమైన ప్రచారం చేయడానికి సిద్ధంగా వున్నాం· మా ఇంటెన్షన్ అలాంటి వారిని బలపరచడం కానీ, వెనకకు వేసుకురావడంకానీ, కానేకాదు· ఏమి చేయమంటారో చెబితే అది చేయడానికి తయారుగా వున్నాము·

శ్రీ సిహెచ్·విద్యాసాగర్‌రావు:– మంత్రిగారిని ఏమి చేయవద్దు సర్· మా సప్లిమెంటరీస్‌కు దయచేసి జవాబు ఇప్పించే చర్య తీసుకోండి· 25 మంది చనిపోయారని చెబుతున్నాము· అది రుజువు అయింది·

మిస్టర్ స్పీకర్:– చర్య తీసుకుంటారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఈ చీటింగ్‌మీద, లేకపోతే 304 నిబంధన క్రింద కేసు బుక్ చేస్తే సరిపోదు. 25 మందిని ఎవరన్నా టెస్ట్ అవుట్ చేయడానికి ప్రయత్నం చేశారా? వారి అధికారులు కానీ, మెడికల్ డిపార్ట్‌మెంట్ వారు కానీ They have not gone into the matter. They have not verified. 25 మంది చనిపోయిన మాట వాస్తవమా, కాదా? మానభంగాలకు గురిఅయిన మాట వాస్తవమా, కాదా? పోలీసు రికార్డులో ఏమి వున్నదో చెప్పాలి. ఇతను గవర్నమెంట్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేస్తే అక్కడ డాక్టరు ఇంతవరకు ఎందుకు వున్నట్లు? సస్పెండ్ చేయవచ్చు గదా?

శ్రీ కె. రోశయ్య:– వారు ప్రముఖ లాయర్. వారికి అన్నీ తెలుసు. పోలీసు విధులు, మెడికల్ డిపార్ట్‌మెంట్ విధులేమిటో తెలుసు. ఇందులో కొంచెము వ్యత్యాసం వున్నది. అందువలన ఎంతమంది చనిపోయారు, ఎంతమంది రేప్‌కు గురిఅయ్యారు అనో, లేకపోతే అత్యాచారానికి గురి అయ్యారనే విషయం నా దగ్గర వుండదు. కానీ ఒక సంగతి మెడికల్ డిపార్ట్‌మెంట్ తరఫు నుంచి పీపుల్స్‌ను అలర్ట్ చేయడానికి నాకు తోచిన పద్ధతిలో నేను చేస్తాను. వారు ఇంకా ఏదయినా సమాచారం ఇస్తే ఆ రకంగా చేస్తాను. వారు వివరాలన్నీ నాకు ఇస్తే నేను హోమ్ మినిష్టర్‌గారికి ఇస్తాను. హోమ్ మినిష్టర్‌గారు సభలోనే వున్నారు. వారికి కూడా చెప్పి పోలీసువైపు నుంచి కూడా పర్స్యూ చేయిస్తాను.

శ్రీ టి. రాజేశ్వరరావు:– ఈ నకిలీ డాక్టర్స్ ఆర్.ఎం.పి లు, పి.ఎం.పి.లు వీళ్లకు కొంతమందికి డిగ్రీలు ఇస్తున్నారు ఆ డిగ్రీలు ఇచ్చే విషయంలో ప్రభుత్వ ఆలోచన ఏమిటి? ఇవాళవున్న పరిస్థితులలో గ్రామీణ ప్రాంతాలవారికి కొంతమందికి ఇలాంటి డాక్టర్ల అవసరం కూడా వున్నది. అయితే వాళ్లు ఏ మేరకు వాళ్ల విధులను నిర్వహించాలి, ఏ మేరకు వాళ్ల అవసరం వున్నది, ఏ, ఏ రోగాలకు చికిత్స యివ్వడానికి అర్హత వున్నది అనే విషయాలు ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటుందా?

మిస్టర్ స్పీకర్:– అడిగిన క్వశ్చన్ డ్యూప్లికేట్ అయింది.

శ్రీ టి. రాజేశ్వరరావు:– డ్యూప్లికేట్ కాదు సర్.

మిస్టర్ స్పీకర్:– ఆల్‌రైట్.

శ్రీ కె. రోశయ్య:– ఈ నకిలీ డాక్టర్స్‌కు సర్టిఫికేట్ ఇచ్చే దానికి వేరే మెడికల్ కాలేజీ వుంటుంది. మన మెడికల్ కాలేజీ యివ్వదు. కనుక మనం ఇచ్చే డిగ్రీ విషయంలో నకిలీ డాక్టర్‌కారు. కానీ వారు అన్న మాట ఒకటి నిజం. ఈ నకిలీ డాక్టర్ల బెడద అక్కడక్కడ వున్నది. దురాలోచన కలిగినవారు ఏదో రకంగా జనాన్ని ట్రీట్ చేద్దాం అనే భావన కలిగిన వారు అక్కడక్కడ వున్నారు. వాళ్లమీద చట్టపరంగా ఈ డిపార్ట్‌మెంట్ చర్య తీసుకోడానికి ప్రత్యేకంగా ఏమీలేదు. మరి ఏదయినా వుంటే హోమ్ డిపార్ట్‌మెంట్ వారికి సమాచారం వున్నప్పుడు పోలీసువారు తప్పనిసరిగా చర్య తీసుకుంటున్నారు. మనకు ఏమయినా సమాచారం వుంటే మా నోటీసుకు వస్తే తప్పకుండా చర్య తీసుకుంటాం.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– గ్రామీణ ప్రాంతాలలో అత్యధికంగా అర్హతలు లేని నకిలీ డాక్టర్లపేరుతో లైసెన్స్‌లు లేకుండా క్లినిక్స్ ఏర్పాటు చేస్తున్నారు. చట్టం వున్నప్పటికి

కూడా వాళ్లను నిర్మూలించడంలేదు. దాని పర్యవసానం వేల ప్రాణాలు పోతున్నాయి. కాబట్టి చట్టాన్ని అమలుచేసేటందుకు కట్టుదిట్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకొంటుందా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఇందాకే నేను చెప్పాను. నకిలీ నర్సింగ్ హోమ్స్ వీటిమీద ప్రస్తుతానికి చట్టపరంగా రాష్ట్ర ప్రభుత్వానికి కంట్రోల్ చేసే అధికారంలేదు. దానిలోనే ఆ చట్టాన్ని తీసుకువచ్చేప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుని ఒక ప్రత్యేకమైన ప్రొవిజన్ పెట్టి ఎవ్వరయినా సరే ఇలా నకిలీ డాక్టర్‌గా ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు వాళ్లమీద చర్య తీసుకోడానికి కావలసిన ప్రొవిజన్ కూడా పెట్టుకుందామనే మాట మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, చట్టం వున్నది. లైసెన్స్‌లులేని డాక్టర్స్‌ను ప్రాసిక్యూట్ చేయవచ్చు. పోలీసు డిపార్ట్‌మెంట్ కానీ, లేక మెడికల్ డిపార్ట్‌మెంట్ కానీ చర్య తీసుకుంటుందా?

మిష్టర్ స్పీకర్:– క్వశ్చన్‌కు జవాబు ఇచ్చే అవసరంలేకుండా డ్రైవర్ట్ అయింది.

శ్రీ ఎం. ఓంకార్:– ఇప్పుడు మంత్రిగారు తమ సమాధానంలో నకిలీ డాక్టర్స్ వున్నట్లు స్పష్టం చేశారు. ఏ ఆధారంమీద వారు నకిలీ డాక్టర్స్ అని తేల్చారు? రెండవది అతను నకిలీ డాక్టర్ అని ప్రకటించిన తరువాత కూడా ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రభుత్వ డాక్టర్లు ఆపరేషన్‌లు చేయిస్తూ వుంటే అలాంటి వారి మీద ప్రభుత్వం ఏమిచర్య తీసుకున్నది? గతసారి ఇదే సమస్య చర్చకు వచ్చినప్పుడు సి.బి.సి.ఐ.డి.తో కానీ, లేకపోతే ఎ.సి బి.తో కానీ ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. మొత్తం అప్పుడున్న ప్రయివేటు నర్సింగ్ హోమ్స్ వాళ్లంతా నిజానికి ఏదో జరుగుతుందని భయపడ్డారు. కానీ ఈ రోజువరకు కూడా అది విచారణ జరిపించలేదు. దానికి కారణాలు ఏమిటి? దానికి బాధ్యులైన అధికారులమీద ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఇతను నకిలీ డాక్టర్ అనే ఆరోపణ వచ్చిన తరువాత పోలీసువారు కేసు పెట్టిన తరువాత ఛార్జిషీట్ పెట్టిన తరువాత గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఇతని సర్వీసును పొరపాటున కూడా ఉపయోగించుకోవడం కానీ, అతని ద్వారా ఆపరేషన్స్ కానీ, ట్రీట్‌మెంట్ కానీ చేయించడం జరగలేదు. కానీ అంతకుముందు మామూలు ప్రజానీకంలాగానే కొన్ని సందర్భాలలో జరిగివుంటే జరిగి వుండవచ్చు. దానిపైన కూడా విచారణ చేస్తున్నాము. ఎలా చేశారు, ఇతను క్వాలిఫైడ్ డాక్టర్ కాకపోయినా ఇతని పని ఎలా వున్నదనే మాట కూడా విచారణ చేస్తున్నాము.

శ్రీ డి. చినమల్లయ్య:– మంత్రిగారు వున్నది వున్నట్లుగా సమాధానం చెప్పారు. ఈ నకిలీ సర్టిఫికేట్స్ ఇచ్చే కాలేజీ పేర్లు అన్నారు. ఈ నకిలీ సర్టిఫికేట్స్ ఇక ముందు యివ్వకుండా ఆ కాలేజీల మీద తీసుకున్న చర్య ఏమిటి? ఈ శస్త్ర చికిత్స అసమర్థతవలన కొంతమంది చనిపోవడం జరిగింది. ఆ చనిపోయిన కుటుంబాలకు ఇచ్చే నష్టపరిహారం ప్రకటిస్తారా? ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకపోతే ఆ నకిలీ డాక్టర్ ఆస్తిని జప్తుచేసి అయినా ఆ కుటుంబాలకు నష్టపరిహారం ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

మిష్టర్ స్పీకర్:– మీరు సపరేట్ క్వశ్చన్ అడుగుతే సమాధానం ఏమి చెబుతారు?

శ్రీ కె. రోశయ్య:– దీనిని ఇంకోక విధంగా చర్చించి మాకు ఏమీ అధికారంలేదని చెప్పడం అంత సర్సైన మాటకాదు. నేను క్లియర్‌గా చెప్పాను. మెడికల్ డిపార్ట్‌మెంట్‌కువున్న పరిధి ఏమిటో, వారు చేయగలిగింది ఏమిటో చెప్పాను. ఒక నకిలీ డాక్టర్ కానీ, నకిలీగా ఏ పేరుతో ఎవరు మోసం చేసినా చట్టపరంగా తీసుకునే అధికారం పోలీసు డిపార్ట్‌మెంట్‌కు వున్నది. వారు చేస్తున్నారు. ఆ సమాచారం వారిని అడగాలి. వారి దగ్గర నుంచి సమాధానం వస్తుంది. మా డిపార్ట్‌మెంట్ దగ్గరో ఇలాంటి సమాచారంలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇదివరకు రోశయ్యగారికి ఈ ప్రశ్నవేస్తే దానిమీద సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయిస్తామని చెప్పారు. ఇంతవరకూ ఆ విచారణ ఎందుకు చేయించలేదు? 25 మంది చనిపోయిన తరువాత కూడా అతడిప్పై ఏం చర్య తీసుకున్నారో కూడా తెలియకుండా ఉంటే ఇక ప్రశ్నవేసిన ఉపయోగమేమిటి? 25 మంది చచ్చారు. కొందరు రేప్ చేయబడ్డారు. అసలు ఈ నకిలీ డాక్టరును గవర్నమెంట్ హాస్పటల్‌లో ఆపరేషన్స్ చెయ్యడానికి ఎట్లా ఎలవ్ చేశారు? ఎం.బి.బి.ఎస్. డాక్టరే ఆపరేషన్‌చేస్తే, సర్టిఫికెట్ చదవకుండా ఎట్లా చేస్తారని పట్టుకుంటున్నారే? ప్రయివేట్ డాక్టర్‌ను ఎట్లా ఒప్పుకున్నారు? ఇదివరకే ఈ ప్రశ్న వేశాము. అప్పుడే విచారిస్తామన్నారు. విచారణ జరిగిందా? జరిగితే ఫలితం ఏమిటి? ఈ 25 మందిని చంపినట్లు తేలిందా? ఇప్పటికయినా ఆ సమాచారం ఇస్తారా? 9.20 ఉ.

శ్రీ కె. రోశయ్య:– గౌరవసభ్యులు కొంత అర్థం చేసుకోవాలి. విచారణ జరిగిన తరువాతనే పోలీసు చార్జిషీటు పెట్టారు. అరెస్టు చేశారు. విద్యాసాగరరావుగారికి స్వయంగా చెప్పాను. ఛార్జిషీటు ఫైలుచేసి, అరెస్టు చేసినా కోర్టు బెయిల్‌మీద విడుదల అయితే మీరు కానీ నేను కానీ ఏమీ చెయ్యలేని పరిస్థితిలే ఉంటే ఎట్లా? ఇంకా ఏమయినా సమాచారం కావాలంటే సెపరేట్ ప్రశ్న వేయండి. హోం మినిష్టర్‌గారు ఆన్సర్ చేస్తారు.

శ్రీమతి పి. శమంతకమణి (సింగనమల):– మంత్రిగారు పోలీసు శాఖ అంటున్నారు. పోలీసులే సుఖరోగాల స్పెషలిస్టులను ఎంకరేజ్‌చేసి, వారివద్దకు పెడుతున్నారు. వారిమీద ఏం చర్య తీసుకుంటారు?

(సమాధానం లేదు)

శ్రీ బి బాల్‌రెడ్డి:– ఒక విషయం స్పష్టమయింది. 25 హత్యలు చేశాడు.

మిష్టర్ స్పీకర్:– హత్యలా? అసలు సంగతి పోయింది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– ఆపరేషన్‌చేసి చంపాడు. హత్యా నేరం క్రింద బుక్ చేశారు. మానభంగాలు జరుగుతున్నాయని స్త్రీలు కంప్లెయింట్ చేశారు. దానిమీద కేసులు పెట్టారు. ఆ డాక్టరు నకిలీ డాక్టరు. ఆ గ్రామంలో కానీ జిల్లాలో కానీ తిరిగి ఆపరేషన్స్ చెయ్యకుండా ఏం చెయ్యాలని మమ్మల్ని అడిగారు. ఆ డాక్టరు ఫొటోను ప్రతి సినిమా హాలులోనూ చూపాలి. పత్రికలలో వెయ్యాలి. ఈ నకిలీ డాక్టరుప్పై హత్యానేరం క్రింద బుక్ చేసిన విషయం గురించి, మానభంగాల క్రింద బుక్‌చేసిన విషయం గురించి చెప్పలేక పోతున్నారు. సమగ్ర విచారణ జరగలేదని మా అభిప్రాయం. ఇప్పటికయినా సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయిస్తారా? అతడు ఈ విధంగా మానభంగాలు, హత్యలు చేస్తుంటే ఎట్లా? ఏమిటిది? చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- ఇంక కూర్చోండి. ఒక్క ప్రశ్నకు ఇంత టైం తీసుకుంటే ఎట్లా?

శ్రీ కె. రోశయ్య:- దొంగలు కానీ పిక్‌పాకెటర్స్ కానీ చట్టాన్ని తప్పించుకుని తిరుగుతున్నట్లయితే వారి ఫొటోలు పోలీసు డిపార్ట్‌మెంట్‌వారు ఎగ్జిబిట్ చేస్తారు. నకిలీ డాక్టర్ల విషయంలో కూడా ఆ కార్యక్రమం హోం డిపార్ట్‌మెంట్ తీసుకుంటుంది. వారి సూచన పరిగణనలోకి తీసుకుంటాము. నా కేబినెట్ కొలీగ్‌ను రిక్వెస్ట్‌చేసి, పబ్లిసిటీ ఇవ్వమని చెబుతాను. అయితే మేజిస్ట్రేట్ కోర్టులో ఉండగా, ఫైనల్‌గా తీర్పు రాకుండా చేయ్యడం సబబుకాదు అనేది ఉంది. ఎలిగేషన్ వచ్చినంత మాత్రాన ఏ వ్యక్తి కానీ దోషికాడు. కోర్టులో లేకపోతే వేరే విషయం. కోర్టులో ఉండగా చర్య.....

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కోర్టుకీ, పోలీసు కేసుకూ సంబంధంలేదు. శాసన సభలో గతంలో హామీ ఇచ్చిన తరువాత ఏ చర్యా సరిగ్గా తీసుకోలేదు. మంత్రిగారి సమాధానం అసంపూర్ణంగా ఉంది. కోర్టు కేసు ఉంది, సబ్‌జ్యుడిస్ అవుతుంది కనుక నకిలీ డాక్టరు గురించి చర్చించడానికి లేదు అనే ఉద్దేశం వారికి ఉన్నట్లుగా లేదు. మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అక్కడి డాక్టర్లు కొల్యూడ్ అయి, అతడితో ఆపరేషన్స్ చేయించారు. జగిత్యాలలో చేయించారు. ఏ విధంగా చేశారన్నది హెల్త్ డిపార్ట్‌మెంట్‌పరంగా చూడాలి. ఎందుకు కొల్యూడ్ అయిన డాక్టర్లను సస్పెండ్ చెయ్యలేదు? మైసూరారెడ్డిగారిని అడగడం కాదు. గతంలో ఈ శాఖపరంగా సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ అని పెద్ద పుకారు వచ్చింది. దానిపై మెడికల్ కౌన్సిల్‌వారు కూడా చర్చించారు. అప్పుడే ఎందుకు విచారించలేదు? భయపడుతున్నారా? ఇంత మందిని చంపాడు, ఈ రకంగా ఆపరేషన్స్‌చేసిన నకిలీ డాక్టరుపై చర్య తీసుకుంటే ఏదో రూపంగా మంత్రిగారికి కూడా నకిలీ ట్రీట్‌మెంట్ ఇస్తాడేమోనని వారు భయ పడుతున్నారా? జనగామలో హెచ్ ఎస్.సి ఫెయిల్ అయి, నెల్లూరులో ప్రయివేటు నర్సింగ్ హోంలో ఇంజెక్షన్ ఇవ్వడం నేర్చుకున్న వాడిని ఎట్లా ప్రభుత్వ హాస్పటల్‌లో చేర్చు కున్నారు? ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? క్లియర్‌గా నేరం ఎస్టాబ్లిష్ అయింది. అయినా చర్య తీసుకోవడానికి ఇష్టపడడంలేదు. ఉన్నతస్థాయి ఎంక్వయిరీ చెయ్యాలి. ఎంత మంది ప్రాణాలు పోయాయో వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి. చర్య తీసుకుంటే ఇటువంటివి పునరావృతం కాకుండా ఉంటాయి.

శ్రీ కె. రోశయ్య:- చార్జిషీటు పెట్టిన తరువాత గవర్నమెంట్ హాస్పిటల్‌లో అతడి సర్వీసెస్ ఉపయోగించిన సందర్భంలేదని చెప్పాను. అంతకుముందు తీసుకున్న సందర్భంలో ఎట్లా తీసుకున్నారు అనేది విచారించి, వారిపైన చర్య తీసుకుంటాము. ఈ డాక్టరును వెనకేసుకు వచ్చే దౌర్భాగ్య స్థితిలో లేము. మోసగాడయితే మీకూ, నాకు అందరికీ మోసగాడే. చట్టపరంగా చర్య తీసుకోవటమే తప్ప నాకు లేని అధికారాలను ఉపయోగించి తీసుకోవడానికి లేదు మేము పోలీసు డిపార్ట్‌మెంట్‌ను అడుగుతాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- డిపార్ట్‌మెంట్‌పరంగా ఎంక్వయిరీ చేస్తున్నారా? ఎట్లా చర్య తీసుకుంటున్నారు? కాంపెన్‌సేషన్ ఇస్తారా, లేదా? 25 మంది చనిపోయారు. ప్రభుత్వం కానీ పోలీసు వ్యవస్థ కానీ ఫెయిల్ అయిపోయింది. గతంలో సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ అన్నారు కాలేదు. 25 మంది చనిపోయారు, కొందరు మానభంగాలకు గురయినారు. చనిపోయిన వారి కుటుంబాలవద్దకు తీసుకువెడతాము.

శ్రీ కె· రోశయ్య:– వారివద్ద వివరాలుంటే ఇవ్వమనండి· పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు ఇప్పుడే కవరింగ్ లెటర్‌పెట్టి వారి సమాచారంమీద ప్రాపర్ ఎంక్వయిరీచేసి, తప్పనిసరిగా చర్య తీసుకోమని వ్రాసి పంపుతాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ప్రభుత్వ డాక్టర్లు ఆయనతో ఆపరేషన్స్ చేయించారు· ఇది ఎస్టాబ్లిష్ అయింది· వారిపై ఏం చర్య తీసుకున్నారు?

శ్రీ కె· రోశయ్య:– శాసనసభలోనే వారి నుంచి ఒకమాట రావడం, దానిపై వెంటనే ఆర్డర్ చెయ్యడం అంటే కాదు· చాలా విషయాలుంటాయి· ఛార్జిషీటు పెట్టిన తరువాత మా డిపార్ట్‌మెంట్‌కు సంబంధంలేదు· అంతకు ముందు హాస్పిటల్‌లో అతడి సర్వీసెస్ ఉపయోగించిన దాని విషయంలో, ఎందుకు ఆ పని ఎలవ్ చేశారు, చట్టపరంగా ఎట్లా అది సమ్మతం అవుతుందనేది విచారించి, వారిపై డిసిప్లినరీ యాక్షన్ తీసుకుంటామని చెప్పాను·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నో· ఇంక అవకాశం లేదు· ఒక ప్రశ్నకే ఇంత టైం తీసుకుంటే ఎట్లా? నెక్స్ట్ క్వశ్చన్·

## 5, 6 జోనులలో 2వ శ్రేణి ఎ·పి·పి·ల ఖాళీలు

33–

*6399–సర్వశ్రీ సిహెచ్· విద్యాసాగరరావు, ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి, టి రాజేశ్వర రావు, టి· బాల్‌రెడ్డి, వి· జయపాల్:– న్యాయ, న్యాయస్థానముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తెలంగాణా ప్రాంతములోని 5, 6 జోనులలో 2వ శ్రేణి అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పదవులు ఏవైనా దీర్ఘకాలంగా ఖాళీగా వున్నవా;

(ఆ) ఆ ఖాళీలను భర్తీచేయుటకు ఏదైనా చర్య తీసికొన్నారా;

(ఇ) వాటికి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారా; లేనిచో, అందుకుగల కారణా లేవి?

న్యాయశాఖామంత్రి (శ్రీ డి·కె· సమరసింహారెడ్డి):– (అ), (ఆ), (ఇ) 5, 6 జోన్లలో గ్రేడ్ –II అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పదవుల ఖాళీలు కొద్దిగా ఉన్నాయి· వాటిని భర్తీ చేయడంకోసం ఇప్పటికే చర్యను ఆరభించడమయింది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– సర్ ఈ సమాధానం నిన్న కూడా అబ్జెక్షన్ పెట్టాము· ఎన్ని వేకెన్సీస్ ఉన్నాయి అంటే కొద్దిగా వేకెన్సీస్ ఉన్నాయని చెప్పారు· అసంపూర్ణమయిన సమాధానం ఉంది·

Mr. Speaker:- After 9.30 there cannot be supplementary. There is no supplementary. I con't help. Again I am saying there cannot be second supplementary after 9.30.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:– జోన్ 5, 6లో అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేకెన్సీస్ ఉన్నాయన్నది మొత్తం డిటెయిల్స్ కోర్టులవారీగా చెప్పండి. గతంలో అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సెలక్షన్ అయినప్పటికీ వాళ్లను అపాయింట్ చేయకుండా వారిని ఆ విధంగానే పెట్టారు మంత్రిగారికి అప్పుడప్పుడు వీల్లందరూ పచ్చచొక్కావాళ్లన్న అభిప్రాయం ఉంది. పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను అపాయింట్ చేయకుండా తొక్కిపట్టి మళ్లీ కొత్తగా చేయడానికి డిలే చేస్తున్నారు మంత్రి సమరసింహారెడ్డిగారు. జిల్లాలవారీగా, కోర్టువారీగా ఎన్ని ఖాళీలున్నాయి? గతంలో భర్తీ చేసినప్పటికీ వాళ్లను ఎనౌన్స్ చేయకుండా మళ్లీ ఫ్రెష్ అపాయింట్‌మెంట్స్ వాళ్లకు సంబంధించిన వాళ్లను వారికి ఇష్టం అయిన వాళ్లను వేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నమాట వాస్తవమేనా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– వారి ప్రశ్నలో ఎన్ని వేకెన్సీలున్నాయని అడగలేదు. ఏమయినా వేకెన్సీస్ ఉన్నాయా అన్నారు. కాస్త జాగ్రత్తగా చదువుకోమనండి. వారు ప్రశ్న అడిగినట్లుగా ఉన్నాయని చెప్పాను. ఎన్ని ఉన్నాయి అంటే చెబుతాను; ఇప్పుడు అడుగుతున్నారు కాబట్టి. జోన్ 5, 6లో 8, 8 చొప్పున ఉన్నాయి. పచ్చచొక్కావాళ్లా, కాషాయం వాళ్లా, టోపి వేసిన వాళ్లా, టోపీ పెట్టుకున్న మనుషులా అన్న సమస్య ఉత్పన్నం కాదు. ఇది ఒక ప్రాతిపదిక ప్రకారం రూల్సు ప్రకారం జరిగాయి. ఎవరెవరయితే సెలక్టయ్యారో వాళ్లందరికీ అపాయింట్‌మెంట్ ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. ఇకపోతే 16 వేకెన్సీలు జోన్ 5,6లో ఫిలప్ కావలసి ఉంది వాటిని ఫిలప్ చేయడానికి కూడా స్టేట్ లెవల్ ప్రాసిక్యూషన్ రూల్స్‌ని రూల్సాఫ్ 92 ఫైనలైజ్ చేసాము. ఆ రూల్సు క్రింద ఆల్‌రెడీ యాక్షన్ హాజ్ బీన్ ఇనీషియేటెడ్ అని కూడా గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను.

## లైట్ రైల్ రవాణా వ్యవస్థ

34–

*5676–సర్వశ్రీ పి. అశోకగజపతి రాజు (విజయనగరం), ఎన్. అంజనేయులు (ఎల్లారెడ్డి), టి. పెంచలయ్య (కోడూరు), వై. రామకృష్ణుడు (తుని), సిహెచ్. రామచంద్రరావు (తాళ్లరేవు), డి. శివరామరాజు (అత్తిలి):– రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర రాజధానియైన హైదరాబాదు జనాభా సేవ నిమిత్తం ఎ.పి.ఎస్.ఆర్.టి.సి మరియు ప్రైవేటు పార్టీల మధ్య జాయింటు వెంచరుగా లైట్ రైల్ రవాణా వ్యవస్థను నిర్మించనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ ప్రాజెక్టు యొక్క అంచనావ్యయం ఎంత; 1988లో మెసర్స్ రైల్ ఇండియా టెక్నికల్ మరియు ఎకనమిక్ సర్వేసులచే నిర్వహించబడిన సర్వేలోని వివరములేవి; ఎ.పి.యస్.ఆర్.టి.సి. మరియు ప్రైవేటు పార్టీల మధ్య ఆర్థిక మరియు మేనేజీరియల్ ఒప్పందములేవి;

(ఇ) ప్రస్తుతం సదరు ప్రాజెక్టు ఏ దశలోనున్నది?

శ్రీ పి. సాంబశివరాజు:– (అ) అవునండీ. చార్మినార్, కూకట్‌పల్లి మధ్య 16 కిలోమీటర్లు హౌడమున, దిల్‌సుఖ్‌నగర్, మోజంజాహీ మార్కెటు మధ్య 6 కిలోమీటర్లు

పొడవున లైట్ రైల్ రవాణా వ్యవస్థను నెలకొల్పాలనే ప్రతిపాదనవుంది. ఈ ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది. కేంద్ర ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, బి.హెచ్.ఇ.ఎల్., ఆర్.ఐ.టి.ఇ.ఎస్., ఐ.ఆర్.సి.ఒ.ఎన్. మరియు ఐ.ఎల్.ఎఫ్.ఎస్.లకు ప్రమేయాన్ని కలుగజేస్తూ కలసికట్టుగా పనిచేసే ప్రాతిపదికన ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయవలసివుంది.

(ఆ) ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ. 300 కోట్లు. ఈ ప్రతిపాదన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో మాత్రమే వున్నందున ప్రభుత్వం లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలమధ్య ఇంతవరకు ఎటువంటి ఆర్థికపరమైన ఒప్పందాలు లేవు. అన్ని పబ్లిక్‌రంగ సంస్థలు, ప్రభుత్వ ప్రతిపాదిత సంప్రదింపు సంఘాలు/సర్వీసులు జాయింటు స్టాక్ కంపెనీకి ప్రతిపాదిత పార్టీలుగా వుంటాయి.

(ఇ) ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం సవివరంగా పరిశీలిస్తున్నది.

Sri P. Ashoka Gajapathi Raju:- While answering for (a) the Minister said the distance would be 16 K.Ms. and the cost was estimated at Rs. 300 crores. The light rail transit system we anticipated something like that prevailing in Bombay or other big cities where distance will be about 60 K.Ms. This question arose because of the statement of the Minister. In answer to (C) he said the proposal is under detailed consideration of the Government of India. Will the State Government recommend 60 K.Ms. in all directions to Hyderabad, the fifth population city in India, otherwise there is no use of light rail transit system. Will the Minister do that? 9 30 ఉ.

శ్రీ పి. సాంబశివరాజు:- అధ్యక్షా, ఇది దేశంలో మొట్టమొదటిసారిగా అనుకుంటున్న సిస్టం అని మాత్రమే మనవిచేస్తున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Light rail transit system is there in many metropolitan cities.

Sri P. Sambasiva Raju:- That is different from this.

Sri P. Ashoka Gajapathi Raju:- Let the Minister give a definition of light rail transit system.

శ్రీ పి. సాంబశివరాజు:- బొంబాయిలో ఉన్న దానికీ దీనికీ చాలా డిఫరెన్సు ఉంది. దీనిక్ లైట్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్. అందుచేత రెండు ఫేజెస్‌లో చేద్దామని 16 కి.మీ., 6 కి.మీ. చేద్దామని నిర్ణయించడం జరిగింది. రైట్స్ కంపెనీవారు దీనికి ఎస్టిమేట్ వేయడం జరిగింది. అది కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ముఖ్యమంత్రిగారు ఏ విధంగానయినా ఈ సంవత్సరమే శంకుస్థాపనచేసి ప్రారంభించాలనే ఆతృతతో ఉన్నారు. కొద్ది రోజులలో గవర్నమెంటాఫ్ ఇండియా నుంచి క్లియరెన్సు వస్తుందనే ఆశతో ఉన్నాము. తప్పకుండా ఈ సంవత్సరం ప్రారంభించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని మాత్రమే మనవిచేస్తున్నాను.

---

Mr. Speaker:- Question No. 35-(*5442) is postponed.

Sri P. Ashoka Gajapathi Raju:- By changing, the order of the question you have put us in a difficult position.

(Interruptions)

Mr. Speaker:- I cannot help. Procedure is Procedure.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- ప్రశ్న 37కి సంబంధించి మూడు రకాల, క్వశ్చన్స్ ఉన్నాయి. ఆన్సర్ సపరేట్ సపరేట్‌గా చేయమంటే చేస్తాను. క్వశ్చన్స్ మూడూ నా డిపార్టుమెంటుకు సంబంధించినవే ఇంటిగ్రేటెడ్ పోలీసు యాక్టు, అర్బన్ డిస్ట్రిక్టు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ మూడూ కలిపి ఉన్నాయి. చెప్పమంటే సమాధానం చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- చెప్పవలసిందే కదా.

## COMPREHENSIVE POLICE ACT

37-

*6622-(H)-Q.- Sri Nallapareddi Sreenivasul Reddi (Kovur):- Will the Minister for Home be pleased to state:

(a) whether there is any proposal to bring out a comprehensive and integrated police act replacing the three different Acts now in vogue for each of the three regions in the State;

(b) whether the State Government has decided to confer magisterial powers on the Police Officers, which are at present in the hands of the revenue officials;

(c) whether an Urban Police District will be created at Tirupathi; and

(d) whether there is any proposal to recruit police personneal for the special protection force etc.?

Minister for Home (Dr. M.V. Mysoora Reddy):- (a) Yes, Sir.

(b) No, Sir. However, a proposal is under consideration to confer on the Superintendents of Police such of the magisterial powers, which have a bearing on Law and Order and are already being exercised by Commissioner of Police.

(c) The matter will be examined at the appropriate time.

(d) The recruitment rules for various ranks in the special protection force are under consideration of Government.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి:- నేను ఎంత దురదృష్టవంతుడిని అంటే స్పీకర్‌గారు అసమాన శక్తి సంపన్నులు. అనుపమాన శక్తి సంపన్నులు. అనన్య సామాన్య శక్తి సంపన్నులు. నా క్వశ్చన్ మధ్యలో ఉంటే ఆఖరి క్వశ్చన్ అరగంటకు టైం ఇచ్చి నాయనా, బిడ్డా నీకు ఇచ్చేది ఒక్కటే సప్లమెంటరీ అంటే మధ్యలో నా క్వశ్చన్ ఉన్నా కూడా నా కర్మ కదా సర్? రాక రాక నా క్వశ్చన్ వచ్చింది. ఒక్కటే సప్లమెంటరీనా? అందులో మూడు భాగాలుగా విభజించి చేర్చి వెండాడి సమాధానం చెప్పారు మైసూరారెడ్డిగారు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- ఆయన ప్రశ్న ఆ విధంగా వేసారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- ఎట్లా అయితేనేమీ అంతా పోలీసు డిపార్టుమెంటే కదా. కాంప్రెహెన్సివ్ ఇంటిగ్రేటెడ్ పోలీసు యాక్టు ప్రతిపాదన ఉందీ అన్నారు. ఆ ప్రతిపాదనలోని వివరాలు ఏవి? తిరుపతి పట్టణానికి ఒక ఎస్.పి. ఉంటే బాగుంటుంది. ఒక డిస్ట్రిక్టు యూనిట్‌గా ఉంటే బాగుంటుందని ప్రతిపాదనలు ఉన్నట్లుగా ఆ ప్రతిపాదనలు కూడా కన్సిడరేషన్‌లో ఉంది. ప్రతిపాదన లేదంటే అర్థం ఏమిటి? ఎప్పుడు పెడతారు? ఎప్పుడు పెట్టరు? తరువాత రిక్రూట్‌మెంట్ రూల్సు తయారు చేస్తున్నామన్నారు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్సుకు అన్నారు. ప్రతిపాదన అనేది అసలు వుందా అని అడిగినదానికి 9.40 స్ట్రెయిట్‌గా 'యస్' అని చెప్పి, మరలా 'నో' అని చెప్పి మరలా యింకోరకంగా, ఉ- ప్రతిపాదన వుందా, లేదా అని అడిగితే, రిక్రూట్‌మెంట్ రూల్స్ తయారు చేయడం ఏమిటి? రిక్రూట్‌మెంట్స్ రూల్స్ ఎప్పటిలోపల పూర్తి అవుతాయి? మెజిస్ట్రీరియల్ పవర్స్ ఐ.పి.యస్. ఆఫీసర్స్‌కు యివ్వకుండా, కలెక్టర్స్‌కు, యం.ఆర్.వో.లకు యివ్వడంవల్ల మర్డర్ కేసుల విషయంలో కూడా పోలీసులు ఏమీ చేయలేకపోతున్నారు. మెజిస్ట్రీరియల్ పవర్స్ ఐ.పి.యస్. ఆఫీసర్స్‌కు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, ఆన్సర్ ముందు చెప్పాను. మీరు పోస్ట్‌ఫోన్‌చేసి మరలా పోస్ట్‌చేసినా, లేదా యిప్పుడు ఆన్సర్ చేయమన్నా చేస్తాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- పోస్ట్‌ఫోన్ చేసినంతమాత్రాన ప్రశ్నను మూడు భాగాలుగా చేర్చి చెండాడవలసిన అవసరంలేదు. ఇది పోలీస్ డిపార్టుమెంట్‌కు, లా అండ్ ఆర్డర్‌కు సంబంధించిన ప్రశ్న. లా అండ్ ఆర్డర్ మినిష్టర్ చీఫ్ మినిష్టర్ గారే. చీఫ్ మినిష్టర్‌కు కాకుండా హోమ్ మినిష్టర్‌కు పోస్టు చేశారు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- సమాధానం చెప్పడానికి నాకేమీ అభ్యంతరం లేదు. మూడు భాగాలను ఒకే భాగంగా వుంచినా అభ్యంతరంలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- మేము పోస్ట్‌ఫోన్ చేయవద్దంటే చేస్తారు. చేయండి అంటే చేయరు.

డాక్టర్ ఎం.వి.మైసూరారెడ్డి:- వారి కన్వీనియెన్స్ కోసం, పోస్ట్‌ఫోన్ చేసినా సరే, లేదా యిప్పుడే సమాధానం కావాలన్నా చెబుతాను. (1) తిరుపతి పట్టణానికి సంబంధించి అర్బన్ పోలీస్ డిస్ట్రిక్టు గురించి ప్రశ్న వేశారు. అందుకు సంబంధించిన ప్రపోజల్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, మిగతా కొన్ని చోట్ల పోలీసు అర్బన్ డిస్ట్రిక్ట్సు కావాలని కోరుతున్నందున, ఆర్థికపరిస్థితులను దృష్టిలో వుంచుకొని ఆలోచన చేస్తామని చెప్పాను. (2) స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ గురించి అడిగారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ విషయంలో కొన్ని ప్రాంతాలకు మాత్రమే తీసుకున్నారు. ఎ.పి.యస్.పి. నుండి డెప్యుటేషన్ మీద తీసుకుంటారు. డెప్యుటేషన్ మీద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ పని చేస్తున్నది. రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ విషయంలో రిక్రూట్‌మెంట్ రూల్స్ ప్రభుత్వానికి వచ్చాయి. త్వరలోనే ఫైనలైజ్ చేసిన తరువాత, స్పెషల్

ప్రొటెక్షన్ ఫోర్సును వారే ప్రత్యేకంగా రిక్రూట్ చేసుకోవచ్చు. కొన్ని బ్యాంకుల్లోను, థర్మల్ పవర్ స్టేషన్స్‌లోను, కొన్ని సంస్థలలోను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ పని చేస్తోంది. వారిని డెప్యుటేషన్‌మీద తీసుకోవడం జరుగుతోంది. వివిధ డిపార్ట్‌మెంట్స్‌కు కావలసిన వారిని రిక్రూట్‌మెంట్ స్పెషల్‌గా చేసుకోవడానికి, ఏ విధంగా రిక్రూట్ చేసుకోవాలనే విషయంలో రిక్రూట్‌మెంట్ రూల్స్ ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. త్వరలో పూర్తి అవుతే, రిక్రూట్‌మెంట్ చేసుకోవచ్చు. (3) ఇంటిగ్రేటెడ్ పోలీస్ యాక్టు గురించి అడిగారు. మన రాష్ట్రంలో మూడు రకాల పోలీసు యాక్టు వుంది. ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ట్ పోలీసు యాక్టు - 1959, ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ఏరియా డిస్ట్రిక్ట్ పోలీసు యాక్టు - 1329 ఫసలీ, హైదరాబాదు సిటీ పోలీసు యాక్టు 1348 ఫసలీ, ఈయొక్క మూడు పోలీసు యాక్టులు వున్నాయి. "In addition to certain provisions of Police Act 1861 as applicable, the A.P. Towns Nuisance Act 1889 and provisions of Madras City Police Act, 1988 - enforcing in the State powers and duties of Police Officers, have been mentioned in all these three Acts. About Magisterial Powers - అందువల్ల వీటన్నింటి విషయంలో సమగ్రంగా చట్టం తెచ్చి యింటిగ్రేటెడ్ పోలీసు యాక్టు చేయాలనే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. (4) మెజిస్టీరియల్ పవర్స్ గురించి అడిగారు.

The National Police Commission of 1977 has made certain suggestions with regard to the duties and responsibilities of the Police. The Commission observed that the nation's founding faith is primary of the rule of the Law and the Police must be organised to promote any dynamic rule of Law and render impartial service to the people and that it is expedient to redifine the police rules duties and responsibilities and it is necessary to provide the police with appropriate powers to ensure its functioning as an efficient and effective agency for the above purpose. It is also necessary to consult and amend the Law relating to the regulations of police and exercising powers in performing the functions of the Police for the investigation and prevention of crimes, maintanance of public order and security of the State. Keeping these suggestions in view and also the necessity to have single act for the whole State containing all the relevant points, now scattered in various acts and functions, a Draft Comprehensive Police Bill has been prepared. This is under examination of the Government.మజిస్టీరియల్ పవర్స్‌కు సంబంధించి, మెజిస్టీరియల్ పవర్స్ కలెక్టర్‌కు వుంటాయి. అయినప్పటికీ, కొన్ని సెక్షన్స్‌కు సంబంధించి డెలిగేషన్ యిచ్చే విషయం ప్రభుత్వ పరిశీలనలోవుంది. పూర్తిగా చట్టం చేయలేదు. అవికూడా చెప్పమంటే శ్రీనివాసుల్‌రెడ్డిగారికి చెబుతాను. "Such of the provisions under which the Executive Magistrate have powers excepting Sections 107

to 110 CRPC, having a bearing for maintenance of public order and public tranquility and peace under the Chapter 10, may be delegated. National Police Commission, అనేది పరిశీలనలో వుంది నేషనల్ పోలీస్ కమిషన్ ప్రకారం.

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పిన పర్టిక్యులర్స్ ప్రకారం యిప్పటికే సమాధానం అయిపోయింది కదా.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- ఆయన అడిగారు కాబట్టి ఆ సెక్షన్స్ ఏవో చెబుతాను.

## SCARCITY OF EDIBLE OIL

38-

*5492-Q.- Sarvasri N. Ramakrishna Rao (Choppadandi), T. Purushothama Rao (Warangal), P. Shankar Rao (Shadnagar), G. Nagi Reddy, Buragadda Vedavyas (Malleswaram), B. Bal Reddy and Ch. Vidyasagar Rao:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that there is scarcity in Edible Oil in the Country at present; and

(b) if so, whether there is any proposal to provide incentives to the cultivators of Edible Oil Crops in the State; if so, what are they?

Minister for Co-operation (Sri V.Ram Bhupal Chowdhary):- Sir,

(a) The State Government has no authentic information about the position in the Country. However, as far as Andhra Pradesh is concerned there is shortage of Edible Oil.

(b) Incentives to the Oil Seed Growers are provided under Oil Seed Production Programme and is being implemented in the State on 75:25 sharing basis between Government of India and State Government.

Incentives are also given to the farmers in the shape of subsidy towards supply of Seeds, Minikits, Critical Inputs for Organising the Large Scale Demonstration, PP Chemicals, PP Equipment, Improved Agril. Implements, Sprinklers and Gypsum etc.

శ్రీ టి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం యిస్తూ దేశంలో వున్న పరిస్థితి పూర్తిగా తెలియదని అన్నారు. కనీసం మన రాష్ట్రం విషయంలో అయినా ఎంత నూనెను దిగుమతి చేస్తున్నారు? దాని విలువ ఎంత? ఈ నూనె గింజలను మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేయడానికి సరి అయిన ప్రత్యామ్నాయ పథకం ఏమిటి? నూనెగింజల ఉత్పత్తి విషయంలో ఎన్ని ఎకరాల భూమిలో నూనె గింజలను పండించడానికి పథకం

వేశారు? ఈ సంవత్సరం ఎన్ని ఎకరాల భూమిలో అదనంగా ఎంత పంట పండించారు? 1990–91, 1991–92, 1992–93 సంవత్సరాలకు సంబంధించిన వివరాలు చెబుతారా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, మన రాష్ట్రానికి సంబంధించి 3 లక్షల 67 వేల 360 మెట్రిక్ టన్స్ వంటనూనె కావలసిన అవసరం వుంది. కానీ మన రాష్ట్రంలో 1 లక్షా 36 వేల 364 మెట్రిక్ టన్స్ మాత్రమే. అంటే డెఫిసిట్ 2 లక్షల 30 వేల 996 మెట్రిక్ టన్స్ పర్ యియర్. ఈ డెఫిసిట్‌ను క్రమేణా తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం నూనెగింజల ఉత్పత్తి కోసం పోయిన సంవత్సరం రూ. 8 కోట్లతో ఒక ప్రణాళికను రూపొందించి, ఈ రాష్ట్రంలో నూనెగింజల ఉత్పత్తి కొరతను నివారించడానికి ప్రయత్నం చేస్తోంది. 1989–90 సంవత్సరంలో 25.57 లక్షల హెక్టార్లలో, 1990–91 సంవత్సరంలో 27.54 లక్షల హెక్టార్లలో, 1991–92 సంవత్సరంలో 30.53 లక్షల హెక్టార్లలో నూనెగింజలను ఉత్పత్తి చేయడం, ఉత్పత్తిని ప్రోత్సహించడం జరిగింది. అంతే కాకుండా యిన్‌సెంటివ్స్ కూడా యివ్వడం జరిగింది. నేను గౌరవసభ్యునికి పాస్‌ఆన్ చేస్తాను. సీడ్స్ డిస్ట్రిబ్యూషన్ విషయంలో, సబ్సిడైజ్డ్ సీడ్స్ డిస్ట్రిబ్యూషన్ కోసం, అంతే కాకుండా ఆయిల్ సీడ్స్ ప్రొడక్షన్ ప్రోగ్రామ్ క్రింద. ఎక్విప్‌మెంట్ కొరకు, సప్లయ్ ఆఫ్ స్ప్రింక్లర్స్, వీటన్నింటి కొరకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సబ్సిడీ యివ్వడం జరుగుతోంది. అంతేకాకుండా ప్రతి మండలంలో వ్యవసాయదారులకు నూనెగింజల ఉత్పత్తి విషయంలో రెండు రోజుల ట్రైనింగ్ యివ్వడం జరుగుతోంది. అంతేకాకుండా ప్రతి సంవత్సరం నూనె గింజల ఉత్పత్తి కోసం అధనంగా భూమిని సాగులోనికి తేవడం కోసం, కేంద్ర ప్రభుత్వ నిధులతోపాటు, రాష్ట్రప్రభుత్వం కూడా షేర్ చేసుకొని గ్రాంట్స్ యిస్తూ, ప్రోత్సహిస్తోందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– సార్ ఇప్పుడు లోక్‌సభలో దాని మీద చర్చ వచ్చింది. మన్‌మోహన్‌సింగ్‌గారు వివిధ వ్యాపారస్తులతో మీటింగ్ పెట్టి అయిదు రూపాయలకు తగ్గిస్తామని చెప్పారు. ఆ మేరకు మన రాష్ట్రంలో స్పందనే లేదు. This was discussed thoroughly in the Parliament and also an assurance was given and it was agreed to reduce to Rs. 5/.

## తీవ్రవాదులు ముమ్మరంగావున్న ప్రాంతాలకు కార్యచరణ ప్రణాళిక

39–

*5446(సి)– సర్వశ్రీ డి. నరసయ్య (ఆసిఫాబాద్), టి. జనార్ధన్ (చెన్నూర్), ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్), జి. యష్టి. గడ్డెన్న (ముధోల్), పి. పురుషోత్తమరావు (సిరిపూర్), జి. చిన్నారెడ్డి (వనపర్తి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తీవ్రవాదుల కార్యకలాపాలవల్ల అభివృద్ధి కార్యక్రమాలు నిరోధింపబడిన ప్రాంతాల అభివృద్ధికై కేంద్రప్రభుత్వం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిన విషయం వాస్తవమేనా;

(అ) అయినచో, సదరు కార్యాచరణ ప్రణాళికను అమలు చేయటం కోసం 1990–91, 1991–92 సంవత్సరములకు కేటాయించిన మొత్తం బడ్జెటు ఎంత;

(ఇ) పై ప్రణాళిక నిమిత్తం ఇంతవరకు విడుదల చేసిన మొత్తం సొమ్ము ఎంత;

(ఈ) ఆదిలాబాద్ జిల్లాలోని సబ్–ప్లాన్ ప్రాంతాలలో మాత్రమే అట్టి వ్యయాన్ని చేస్తున్న విషయం వాస్తవమేనా; అయినచో, అందుకుగల కారణాలెవ్వి?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్· జనార్ధన్‌రెడ్డి):–

(అ) కాదండీ· అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రూ· 65 కోట్ల వ్యయంతో గిరిజనుల అభ్యున్నతి కోసం ఒక కాంటిజెన్సీ ప్రణాళికను తయారుచేసి మంజూరు కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి పంపడమయింది· 1990లో ప్రణాళికా సంఘం ఆ ప్రణాళికను ఆమోదించింది·

(అ), (ఇ) 1990–91లో రూ·23–00 కోట్లు, 1991–92లో రూ·42–00 కోట్లు మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది·

(ఈ) కాదండీ· ఆదిలాబాదు జిల్లా ఉప ప్రణాళిక అమలు జరుగుతున్న ప్రాంతాలలో మాత్రమే కాకుండా రాష్ట్రంలో తీవ్రవాదుల బెడదగావున్నట్లుగా గుర్తించిన గిరిజన ప్రాంతాలలో కూడ ఖర్చు చేయటం జరుగుతున్నది·

శ్రీ డి· నరసయ్య:– అధ్యక్షా, ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఎన్ని జిల్లాలలో 9·50
అమలుపరుస్తున్నారు? ఏ జిల్లాకు ఎంత డబ్బు కేటాయించారు? భవిష్యత్తులో ఈ కార్య ఉ·
క్రమాన్ని తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదా?

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, మొదటగా ఆదిలాబాదు, ఖమ్మం, వరంగల్, ఈస్టు గోదావరి, మహబూబ్‌నగర్, విశాఖపట్నం, వెస్టు గోదావరిలో ప్రారంభించడం జరిగింది· తరువాత నిజామాబాద్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్‌లో కొంత భాగం చేయడం జరిగింది· ఆ తరువాత హైదరాబాదు, కర్నూలు, చిత్తూరు, కడప, అనంతపురం, రంగారెడ్డి, నల్గొండ, శ్రీకాకుళం, విజయనగరంలో కొన్ని, కొన్ని ప్రాంతాలలో మాత్రమే చేయడం జరిగింది· అధ్యక్షా, ఇది జిల్లాల వారీగా వారు అడిగినంతా కేటాయించడం జరిగింది· ఆదిలాబాదుకు 13 కోట్ల 27 లక్షలు ఇవ్వడం జరిగింది· వరంగల్‌కు 6 కోట్లు, 85 లక్షలు, ఖమ్మంకు 14 కోట్లు, 57 లక్షలు, వెస్టు గోదావరికి 2 కోట్లు 33 లక్షలు, ఈస్టు గోదావరికి 8 కోట్లు 97 లక్షలు, విశాఖపట్నంకు 12 కోట్లు 43 లక్షలు, మహబూబ్‌నగర్‌కు ఒక కోటి 14 లక్షలు, గిరిజన కార్పొరేషన్‌కు 5 కోట్లు 62 లక్షలు, నిజామాబాద్‌కు 5 కోట్లు 40 లక్షలు, కరీంనగర్‌కు 5 కోట్లు, 25 లక్షలు, మెదక్‌కు ఒక కోటి 50 లక్షలు, మహబూబ్‌నగర్‌కు ఒక కోటి 51 లక్షలు; అధ్యక్షా, ఈ విధంగా మొత్తం 78 కోట్లు 66 లక్షలు మంజూరుచేస్తే, అందులో 48 కోట్లు 53 లక్షలు మాత్రమే గత మార్చి వరకు ఖర్చు పెట్టడం జరిగింది· అందువల్ల సుమారు 30 కోట్లు

రూపాయలు ఇంకా ఖర్చు చేయవలసి ఉంది. ఇది ఖర్చు కాగానే ఈ ప్లాన్ మరల పై సంవత్సరం నుండి కొనసాగించడం జరుగుతుంది.

## స్వల్పవ్యవధి ప్రశ్న

## బూటకపు సహకార సంఘాలు

40-A

S.N.Q. No.7458-(T)-Sarvasri M.Maheedhar Reddy (Kandukur), Gade Venkata Reddy (Duggirala), K.P. Konda Reddy (Markapur) and G.V. Seshu (Santhanuthalapadu):- Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that the District Co-operative Officer, Prakasam District has enquired recently about the functioning of some bogus Co-operative Societies in the District; and

(b) if so, the persons involved therein together with the names of the bogus Co-operative Societies and the action taken against them?

Sri V. Rambhupal Chowdhary:- Sir,

(a) There are no bogus Co-operative Societies in Prakasam District. However the District Co-operative Officer, Ongole inspected some Co-operative Societies at Ulavapadu Village on the representation of the M.L.A., Kandukur and noticed certain irregularities in three societies and the Divisional Co-operative Officer, Kandukur is instructed to take appropriate action.

(b) Does not arise.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి:- బోగస్ సొసైటీలు లేవని మంత్రిగారు సమాధానం చెబుతున్నారు అధ్యక్షా. మరికొన్ని సొసైటీలలో ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని మంత్రిగారే చెప్పారు. మేము అడిగింది సొసైటీ పేర్లు ఏమిటో స్పష్టంగా అడిగాము అధ్యక్షా మా ప్రశ్నలో. దానికి సంబంధించిన వ్యక్తులు ఎవరు, వారిమీద తీసుకొన్న చర్యలు ఏమిటి, ఆ ఇర్రెగ్యులారిటీస్ మీద. కాని అధ్యక్షా, ఈ సమయంలో మీ ద్వారా మంత్రివర్యానికి తెలియచేస్తున్నాను అధ్యక్షా. ఈ బోగస్ సొసైటీలకు సంబంధించి జిల్లా సహకార శాఖ అధికారే పబ్లిక్ మీటింగ్‌లో చెప్పారు అధ్యక్షా. దాదాపు ఏడు సొసైటీల మీద ఎంక్వయిరీ జరిగింది. ఈ ఏడు సొసైటీలు కూడ బోగస్ సొసైటీలే అని వారు చెప్పడం జరిగింది. దాదాపు రెండు, మూడు సొసైటీలు పుట్టగొడుగుల వలె ప్రకాశం జిల్లాలో ఉన్నాయి. అధ్యక్షా వాటి మీద తీసుకొన్న చర్యలు ఏమిటో మేము స్పష్టంగా అడుగుతుంటే అసలు బోగస్ సొసైటీస్ లేవని చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉంది. మంత్రిగారు స్పష్టమైన వివరణ తీసుకొని చెప్పవలసిందిగా కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- స్పీకర్ సార్... గౌరవ శాసనసభ్యులు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు అధ్యక్షా. ఉలవపాడు పరిధిలో బోగస్ సొసైటీస్ ఉన్నాయని రిప్రజెంటేషన్

ఇచ్చారు. తరువాత డి.సి.ఓ. హెడ్ ఇన్‌స్ట్రక్టడ్ ది డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ టు గో అండ్ ఎంక్వయిర్. ఆ ఉలవపాడులో 10 సొసైటీస్ ఉన్నాయి అధ్యక్షా.

Ulavapadu Women Welfare Co-operative Society;
Ulavapadu Pig Rearing Co-operative Society;
Ulavapadu Co-operative Housing Building Society;
Ulavapadu Veg. Venders Co-operative Society;
Ulavapadu Bullock-cart Co-operative Society;
Ulavapadu Labour Contract Co-operative Society;
Ulavapadu Weavers Co-operative Society;
Ulavapadu Washermen Co-operative Society;
Ulavapadu Co-operative Primary Society;
Ulavapadu Co-operative Consumers Stores Society.

డి.సి.వో. తనిఖీ చేసిన తరువాత ఈ 10 సొసైటీస్‌లో ఒక 5 సొసైటీస్ అసలు ఏ యాక్టివిటీ లేకుండా, పనిచేయడం లేదన్నది గుర్తించి, ఆ 5 సొసైటీస్ లిక్విడేట్ చేయవలసిందిగా డి.సి.వో. గారు తెలపడం జరిగింది. లిక్విడేట్ చేసే కార్యక్రమం 5 సొసైటీస్‌లో జరుగుతూ ఉంది అధ్యక్షా. ఆ లిక్విడేట్ చేసే సొసైటీస్ వచ్చి-

Ulavapadu Co-operative House Building Society;
Ulavapadu Pig Rearing Co-operative Society;
Ulavapadu Fruit and Veg. Venders Co-operative Society;
Ulavapadu Co-operative Clothes Society;
Ulavapadu Bullock-cart Co-operative Society.

అక్కడ ఏ ట్రాన్సాక్షన్ లేదు. కాబట్టి అసలు ఆ అయిదు సొసైటీలు ఫంక్షన్ చేయడం లేదు. కాబట్టి, వాటిని లిక్విడేట్ చేసే దానికి అక్కడ ఉన్నటువంటి డి.యల్.సి.వో.లు అండర్ సెక్షన్ 64 ఆఫ్ ది ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్టు (7) ఆఫ్ 1964 ప్రకారం రిపోర్టు పంపడం జరిగింది. ఆ లిక్విడేట్ చేసే ప్రాసెస్ ఉంది అధ్యక్షా. మిగతా మూడు సొసైటీల్లో డి.యల్.సి.వో. గారు ఇచ్చినటువంటి రిపోర్టు ప్రకారం ఈ ఉలవపాడు లేబర్ కాంట్రాక్టర్స్ కోఆపరేటివ్ సొసైటీ, ఉలవపాడు వుమెన్ వెల్ఫేర్ కో-ఆపరేటివ్ సొసైటీ, ఉలవపాడు ప్రైమరీ కన్సూమర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలో అక్కడ మైనర్ ఇర్రెగ్యులారిటీస్ నోటీస్ చేయడం జరిగింది ఈ సొసైటీస్ ప్రభుత్వపరంగా కొంత గ్రాంట్‌ను తీసుకొన్న తరువాత తిరిగి చెల్లించడంలో కొంత జాప్యం జరిగింది. అక్కడ మెంబర్స్‌కి ఇచ్చిన తరువాత ఆ రికవరీలో ప్రాపర్ రికవరీ చేయలేదన్న ఉద్దేశ్యంతో ఆ మైనర్ ఇర్రెగ్యులారిటీస్‌ని రెక్టిఫై చేస్తూ, ఆ ఇర్రెగ్యులారిటీస్ ఎందుకు జరిగాయన్న దానికి కూడ డి.సి.వో. యాక్షన్ తీసుకోవడం జరిగింది. మిగతా రెండు సొసైటీలు చాల సక్రమంగా పనిచేస్తున్నాయి. ఇది గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

Sri M. Maheedhar Reddy:- Sir, a reply has been given by the Hon'ble Minister for Co-operation, clearly stating that certain amounts were misappropriated in certain Co-operative Societies. For that, what is the action taken by the Government in this regard?

Mr. Speaker:- He said - they are under liquidation.....

10·00 ఉ Sri V. Rambhupal Chowdhary:- Three societies have taken grant's from the Government. The labour contract society has taken to the tune of Rs. 24,500. Out of this, they remitted back to the Government a sum of Rs. 1,600 as share capital and Rs. 4,800 towards working capital. The society has given loans to 50 members each Rs. 200 and Rs. 150. Accordingly, from the Members the society has to get Rs. 8,950. To collect that amount the DCORs are taking all steps. పేమెంట్సులో కొంత ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి· రికవరీస్‌లో కొన్ని, మేనేజిమెంట్‌లో కొన్ని లాప్సెస్ ఉన్నాయి·

శ్రీ ఎం· మహీధర్‌రెడ్డి:- ఈ సొసైటీలలో ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయంటూ; డబ్బుకి సంబంధించి ఏమీ జరగలేదనే మంత్రిగారు చెబుతున్నారు ఈ 10 సొసైటీలలో ఒకే వ్యక్తి, అతని కుటుంబ సభ్యులు యిందులో సంఘ సభ్యులుగా వున్నారు· దాదాపు 5 సొసైటీలను లిక్విడేట్ చేశామనీ, అవి ఫంక్షన్ చేయడం లేదనీ అన్నారు· ఈ 5 సొసైటీలలో యిటీవల ఎన్నికలు కూడ జరిపారు· ఈ పనిచేయని సొసైటీలలో ఎన్నికలు జరపవలసిన అవసరం ఎందుకు వచ్చింది? డి·సి·వో·లు శాఖాపరంగా ఎందుకు గమ్మనున్నారు? ఈ సబ్సిడీ పోర్షను ఎంత్తైతే ఉందో ఆ ఎమౌంటు రికవరీ చేస్తామని పేపర్ స్టేట్‌మెంట్ కూడ యిచ్చారు· దానిని రికవరీ చేయడానికి ప్రభుత్వపరంగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? నేను కేవలం ఒక్క ఉలవపాడు సొసైటీకి సంబంధించి మాత్రమే రాయలేదు· కందుకూరుకు సంబంధించి, జిల్లాలో మిగతా ప్రాంతాలలో ఈ బూటకపు సొసైటీలను నివారించేందుకు, వాటిని ఏరివేయడం గురించి, డిపార్టుమెంటు చర్యల గురించి రాయడం జరిగింది· అధ్యక్షా, వాటి మీద ఎంక్వయిరీ జరుపుతారా?

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:- గౌరవ సభ్యులు ప్రైమరీ కోఆపరేటివ్, అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీలు అలాంటివి అడిగినట్లున్నారు· వాటిలో ఏమీ జరగలేదు· గౌరవ శాసన సభ్యులు అక్టోబరు 21, 1991లో ఒక రిప్రజెంటేషను యిచ్చారు· అందులో ప్రత్యేకంగా ఉలవపాడు విలేజీకి సంబంధించి ప్రశ్న ఉన్నది· అందులో ఒకే కుటుంబం అన్న ప్రశ్నే లేదు· వుమెన్ కోఆపరేటివ్ సొసైటీ, హౌస్ బిల్డింగ్ సొసైటీ, వెజిటేబుల్ వెండర్స్ కోఆపరేటివ్ సొసైటీ, బుల్లక్ కార్ట్స్ కోఆపరేటివ్ సొసైటీ, లేబర్ కాంట్రాక్టర్సు, యిలా డిఫరెంట్ కేటగిరీల సొసైటీలున్నాయి· కొన్ని ఎస్·సి·లకు సంబంధించిన సొసైటీలున్నాయి·

శ్రీ ఎం· మహీధర్‌రెడ్డి:- అధ్యక్షా, ఆ సొసైటీల అధ్యక్షులెవరు, మెంబర్లు ఎవరు, పేర్లు చెప్పమనండి·

Sri V. Rambhupal Chowdhary:- Definitely, I will pass on those particulars. కానీ ఒక్క కుటుంబానికి సంబంధించినవి కావు· ఎందుకంటే అల్ సెక్షన్స్ ఆఫ్ పీపుల్‌కి సంబంధించిన సొసైటీస్ అవి అధ్యక్షా·

శ్రీ ఎం· మహీధర్‌రెడ్డి:- ఒకే కుటుంబానికి సంబంధించినవి వున్నాయి అన్నీ· సభ్యులందరూ కూడ ఒకే కుటుంబానికి సంబంధించి, వారి బంధువులూ – ఒకే వ్యక్తి కింద నడుస్తున్నాయి అధ్యక్షా· మంత్రిగారిని వారి పేర్లు యివ్వమని చెప్పండి అధ్యక్షా·

Mr. Speaker:- List will be provided for you now. కొండా రెడ్డిగారూ·

శ్రీ కె·పి· కొండారెడ్డి:- మంత్రిగారి సమాధానం చాలా సంతృప్తికరంగా లేదు· వారి సమాధానంలో ఒక్క ఉలవపాడు మండలానికే యిచ్చారు· ప్రకాశం జిల్లాలో యిట్లాంటి సొసైటీలు వ్యక్తుల పేర్ల మీద బోగస్ సొసైటీలు చాలా వున్నాయి· మరి వాటిని సహకార సంఘ అధికారి చేత విచారణ చేసి ఎన్ని బోగస్ సొసైటీలు, వ్యక్తుల కుటుంబాల పేర్ల మీద ఉన్నాయో, వాటి మీద విచారణ జరిపిస్తారా, లేదా?

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:- గౌరవ శాసనసభ్యులు స్పెసిఫిక్‌గా కొన్ని ఏరియాలను గురించి అడిగారు కాబట్టి సమాధానం యివ్వడం జరిగింది· మరి గౌరవ సభ్యులు కొండా రెడ్డిగారు అటువంటి ఇన్ఫర్మేషన్ పాస్ ఆన్ చేస్తే నేను విచారణ చేయిస్తాను·

శ్రీ ఎస్· పిచ్చిరెడ్డి (దర్శి):- ఈ బోగస్ సొసైటీలన్నీ కూడ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అటంకాలుగా తయారైనాయి· ప్రతి విషయంలో వీరు ఇంటర్‌ఫియర్ అవుతున్నారు· మేము సొసైటీస్, మాకు ప్రాధాన్యత యివ్వాలంటున్నారు· అలానే మా కాన్‌స్టిట్యూషన్‌లో జగత్‌నగర్ కోఆపరేటివ్ సొసైటీ అనేది వుంది· కాని ఆ సొసైటీ ఎగ్జిస్టెన్స్ లేదు· కనీసం మెంబర్లు కూడ లేరు· అయినప్పటికీ మాకు అక్కడ భూమి కావాలి అని గతంలో మంత్రిగారిని కోరడం జరిగింది· మంత్రిగారు కూడ వారికి దాదాపు 250 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది· రెవెన్యూ మంత్రిగారు వీటిమీద వెంటనే చర్య తీసుకోకపోతే ప్రభుత్వాన్ని కూడ తప్పుదారి పట్టించి అన్ని ఆర్థిక అవకతవకలకు పాల్పడే అవకాశం ఉంటుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను·

Sri G. Venkata Reddy:- Sir, there are a large number of Co-operative Societies which are registered during 1988, 1989 and 1990. There is a society for vegetable vendors. Bye-laws have been framed. There is a mis-appropriation in these societies. Let there be an impartial enquiry by the DCRO in so far as the Prakasam District is concerned. I request the Minister to take action in this regard.

Mr. Speaker:- If misappropriation is there action would be taken. He has already said it.

Sri G. Venkata Reddy:- There is misappropriation, but they did not find out. I request the Hon'ble Minister to get it enquired and take necessary action thereafter. I want a reply from the Minister. Some enquiry may be instituted.

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:- స్పెసిఫిక్ కంప్లెయింట్ యిస్తే తప్పకుండా ఎంక్వయిరీ చేస్తాము·

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్. ఎస్.

## సభా కార్యక్రమము

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

౧.౦౦ శ్రీ పి. శివారెడ్డి (జమ్మలమడుగు):- అధ్యక్షా, కడప జిల్లాలో కె.సి. కెనాల్ ఆయకట్టు పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని మనవి చేస్తున్నాను. ఇంతవరకు నాట్లు వేసుకునే పరిస్థితి తటస్థించలేదు. అంతేకాక ఆయకట్టులో కొంతభాగం రైతులు వేరుశనగ, మిర్చి వేసుకున్నారు. సకాలంలో వర్షాలు రాని కారణంగా కె.సి. కెనాల్‌లో నీరు అందని కారణంగా పైర్లు ఎండిపోయే పరిస్థితి ఉంది. తుంగభద్ర డ్యామ్‌లో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ కె.సి. కెనాల్‌లో నీరు వదలని కారణం ఏమిటో తెలియలేదు గానీ రైతుల పరిస్థితి చాలా ఆందోళనకరంగా తయారయింది. రైతులు సంబంధిత అధికారులను కలిసి అనేక దఫాలుగా విజ్ఞప్తి చేయడం జరిగింది. నీటి శాఖకు సంబంధించిన అధికారులు శ్రీశైలం నుండి కనీసం మూడు మాసాలకు సరిపోయే నీటిని కె.సి. కెనాల్‌కు పంపవలసిందిగా ప్రతిపాదన పంపినట్లు తెలుస్తోంది. ఈనాడు శ్రీశైలం వద్ద దాదాపు 883 అడుగుల నీరు ఉంది. అంటే నీరు సమృద్ధిగా ఉందని భావించవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాజంగారూ, మేడియం ఇరిగేషన్ మినిస్టరుగారూ, సభ్యులు చెబుతున్నారు. నోట్ చేసుకొని కన్సర్న్ మినిస్టరుకి పాసాన్ చేయండి.

శ్రీ పి. శివారెడ్డి:- అధికారుల ప్రతిపాదనను దృష్టిలో పెట్టుకొని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం నుండి నీటిని ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నీరు విడుదల చేసినప్పుడు కనీసం 1000 క్యూసెక్కులు సుంతవిగురు వద్ద కుందా నదిలో వదిలితే కానీ కె.సి. కెనాల్‌లో కడపలోని ఆయకట్టు చివరి భాగంలో నీరు అందని విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే నీరు విడుదల చేయడానికి ఏర్పాటు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇంతవరకు గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. నేను కడపజిల్లా ఆయకట్టుదారులు అదృష్టవంతులు అనుకున్నాను. ఇది మంత్రిగారు నోట్ చేసుకొని వెంటనే ఆదేశాలు జారీచేసే అవకాశం లభించలేదు. కానీ దురదృష్టవశాత్తు, మేము ఇప్పుడు.....

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- నేను నోట్ చేసుకుంటున్నాను. చెప్పండి.

Sri P. Siva Reddy:- I request the Hon'ble Minister or the Minister who has been authorised to note down, to kindly give instructions to the authorities to see that water is released immediately to save the ayacutdars. Keeping in view the welfare of the ayacutdars and keeping in view the proposals submitted by the officials the Government should give necessary instructions to the concerned authorities to save the ayacutdars.....ఎందుకంటే ఈనాడు నీరు వదలని పరిస్థితి వస్తే, సమస్యలు

ఉత్పన్నం అయితే, పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంటుంది కాబట్టి దయచేసి గౌరవ సహకార శాఖామాత్యులు నోట్ చేసుకొని, ఇది చాలా జటిలమయిన సమస్యగా దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి, నీరు విడుదల చేయవలసిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ డి చినమల్లయ్య:— అధ్యక్షా, నాదిరిగ్స్ మంత్రిగారికి తెలపవలసిన సమస్య· వారేమో లేరు· వారిని నోట్ చేసుకొని ఈ సమస్య పరిష్కారానికి తోడ్పడవలసిందిగా కోరుతున్నాను· ఈ రిగ్స్ కార్మికులు వారి అపరిష్కృత సమస్యలపైన రిలే హంగర్ స్ట్రైక్ చేస్తున్నారు· ఆ సమస్యను పట్టించుకునేవారు లేరు· ఇది ప్రధానంగా ప్రజలకు సంబంధించినది· వాళ్ళ యూనియన్‌కు సంబంధించినది· వాళ్ళ హక్కుల సమస్య· తరువాత ప్రభుత్వం కూడా ఈ విధానంలో నష్టపోతున్నది· దీనిని భర్తీచేయడానికి హంగర్ స్ట్రైక్ చేస్తున్నారు· 78లో 7000 రిగ్స్ వస్తే బోర్లు వస్తే అప్పుడు ఎంత మందిని నియమించారో ఇప్పుడు కూడా అంతేమంది వున్నారు· ఈ రిగ్స్ చెడిపోతూ వుంటే ప్రజలకు చాలా యిబ్బంది వస్తున్నది· కార్మికులను పెంచాలని ఒక కోరిక· 24 సంవత్సరాలుగా టెక్నికల్ పోస్టులలో పనిచేస్తున్నవారికి టెక్నికల్ పేక్ యివ్వాలని కోరుతున్నారు 10 సంవత్సరాలు పూర్తి అయిన వాళ్ళకు ప్రమోషన్ యిస్తామని వాగ్దానం చేసినా కూడా ఇవ్వనందుకు ఆ వాగ్దానం నిలబెట్టుకోవాల్సిన పరిస్థితి ఉంది· కండెమ్డ్ అయిన రిగ్గులను బాగుచేయమని పెటితేవారు ఛాలెంజ్‌గా తీసుకొని 2, 3 రిగ్గులు బాగుచేశారు దానివలన ప్రభుత్వానికి ఈనాడు కొంత సేఫ్టీ ఏర్పడింది· మిగిలిన వాటిని బాగుచేయమని, కొత్త రిగ్స్‌ను జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని కోరుతున్నారు· గవర్నమెంట్ సగం ప్రైవేటుకు యిస్తామని వాగ్దానం చేశారు కానీ 75 శాతం ప్రైవేటు వారికి యిస్తున్నారు· గవర్నమెంట్ రిగ్గులకు గుట్టల లోనో, చెట్లలోనో యిచ్చి చెడిపోయే ప్రమాదం కలిగించే ఏర్పాటు చేస్తున్నారు· వీటిని సవరించి, ఈ సమస్యను పరిశీలించి రిలే హంగర్ స్ట్రైక్ నుండి వారిని విరమించవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ డి· రాజగోపాల్ (ఆచంట):— స్పీకర్ సర్, ఇది కార్మిక మంత్రిగారి ప్రస్తావన· మరి మంత్రిగారు ఇక్కడ లేరు· మినిస్టర్ ఫర్ లేబర్ ఇక్కడ లేరండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— రాజంగారు ఉన్నారు· వారు ఫాలో జొతున్నారు· వారు కన్వే చేస్తారు·

శ్రీ డి· రాజగోపాల్:— సర్, పశ్చిమ గోదావరి జిల్లాలో కోస్టల్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకులో ఉంది· లేబర్ యాక్టు ప్రకారం కనీస వేతనాలు గానీ, ఇన్సూరెన్స్ గానీ, పి·ఎఫ్· గానీ డ్యులీవేజస్‌గానీ యివ్వకుండా చాలా యిబ్బందులు పెడుతున్నారు· వాళ్ళు యూనియన్ పెట్టుకొని డిమాండ్స్ అడిగితే, 100 మందిని సర్వీస్ నుండి రిమూవ్ చేశారు మేనేజ్‌మెంట్· 26 రోజులుగా వారు కనీస వేతనాలు యివ్వాలని, బోనస్ యివ్వాలనీ, రిమూవ్ చేసిన వర్కర్స్‌ను పనిలోకి పెట్టుకోవాలనీ హంగర్ స్ట్రైక్ చేస్తున్నారు ఇంతవరకు మేనేజ్‌మెంట్ పిటీషన్ పెడితే అక్కడ వున్న ఎ·పి·ఎల్· గారు కలుగచేసుకున్నా చర్చలు వాయిదా వేస్తూ, ఎటువంటి యాక్షన్ తీసుకోకుండా, ఉద్యోగాలు యివ్వకుండా, బోనస్‌లు యివ్వకుండా చేస్తున్నారు· ఈ విషయం మీద నిన్ననే మంత్రిగారికి ఒక పిటీషన్ యిచ్చాము· కాబట్టి 100 మంది కార్మికులను పనిలోకి తీసుకొని, బోనస్, పి·ఎఫ్,

ఇన్సూరెన్స్, కనీస వేతనాలు యివ్వాలని ఖచ్చితంగా మినిస్టరుగారు యాక్షన్ తీసుకొని హంగర్ స్ట్రైక్‌ను ఆపి వేయించి వర్కర్లకు అన్యాయం జరగకుండా, వారిని తీసుకునే దానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర:- అధ్యక్షా, హోం మంత్రిగారు సభలో వున్నారు. హైదరాబాదు మహానగరంలో అతివైభవంగా గణేశ్ ఉత్సవాలు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం దాదాపు 12 సంవత్సరాలుగా ఏకధాటిగా, ఏ అభ్యంతరం లేకుండా జరుగుతూ వస్తున్నాయి. 1984లో రాజకీయ ఎత్తుగడల వలన ఇందులో కొంత డిస్ట్రబెన్స్ కావడం వలన ఏదో ఒక కారణం చెప్పి దానిని ఈరోజు పోలీస్ అనేకవిధాలుగా ఆంక్షలు విధించి, ఉత్సవాలు జరగ కుండా చేయాలని తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఎక్కడయితే మండపాలు పెడతారో వాటన్నింటినీ తొలగిస్తున్నారు. అరెస్టులు చేస్తున్నారు. రేపు 31కి విగ్రహాలన్నీ ఇన్‌స్టాల్ కావలసి ఉంది. ఇది జరగకుండా అనేకమయిన యిబ్బందులు పెడు తున్నారు. ఊరేగింపులో వెళ్ళేవారి పేర్లు, లారీ నంబర్లు అడుగుతున్నారు. వారి పేర్లు నంబర్లు ఇప్పుడే ఎక్కడి నుండి వస్తాయి? అన్ని పర్మిషన్లు తెస్తే తప్ప మేము ఇన్‌స్టాల్ చేయనీయము అంటున్నారు. మునిసిపల్ పర్మిషన్ కావాలంటున్నారు. 12 సంవత్సరాల నుండీ లేని మునిసిపల్ పర్మిషన్ ఇప్పుడు ఎందుకు? ఎప్పుడు ఎక్కడ పెడతారో ఇప్పుడు కూడా అక్కడే పెడతారు. దీనికి వీళ్ళ అభ్యంతరం ఎందుకు? మత సంబంధమయిన విషయా లలోగానే, ధార్మిక విషయాలలోగానే జోక్యం చేసుకుంటే అది ప్రజాందోళనకు దారితీస్తుంది. ఈ విషయంలో ప్రజలు చాలా ఆందోళన పడుతున్నారు. దీనిమీద స్పష్టమయిన స్టేట్‌మెంట్ యివ్వకపోతే హైదరాబాదు మహానగరంలో చాలా పెద్ద గగ్గోలు పుట్టే ప్రమాదం ఉంది. అందుకు హోం మినిస్టరుగారిని నేను కోరేది ఏమిటంటే, పోలీసు జోక్యం లేకుండా చూడాలని. ఈ ఉత్సవాలు శాంతియుతంగా జరగాలనే మేము ప్రయత్నం చేస్తున్నాము. శాంతియుతంగానే జరగాలి గానీ పోలీసు జోక్యం మాత్రం విరమింపజేయాలని మనవి చేస్తు న్నాను. పోలీసులకు పబ్లిక్‌కు మధ్య అనేక వివాదాలు చెలరేగి, ప్రమాదకరమయిన వాతావరణం ఏర్పడే పరిస్థితి ఉంది. అందువలన హైదరాబాద్ మహానగరాన్ని దాని నుండి కాపాడాలని కోరుతున్నాను. దానికి తగినవిధంగా హోం మినిస్టరుగారు స్టేట్‌మెంట్ యివ్వాలని కోరుతున్నాను.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోట్ చేసుకున్నారా హోం మినిస్టరు గారూ.....

శ్రీ ఎ. నరేంద్ర:- నోట్ చేసుకుంటే కాదు. సభలో చెప్పవలసిన విషయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభలో ఎంత ఎక్కువగా చెబితే అంత ప్రమాదం, అంత నష్టం సమాజానికి. అంచేత చెప్పకుండా న్యాయంగా, కామ్‌గా యాక్టు చేయడమే.

శ్రీ ఎ. నరేంద్ర:- రాజకీయ నాయకుల సమావేశం ముఖ్యమంత్రిగారు పెట్టారు. అందులో ఈ అంశం మీద కూడా చర్చ జరిగింది. దానికి అనుగుణంగా పోలీసు ప్రవర్తించడం లేదు. దానిని దాటి పోలీసు వారి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుంది. మాకు స్పష్టంగా ఎస్యూరెన్స్ కావాలి; ఎస్యూరెన్స్ లేకపోతే, చాలా ఆందోళన జరుగుతుంది. రాత్రి రెండు గంటల వరకు మేము అనేకవిధాలుగా ఇబ్బంది పడ్డాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీకు తెలుసు ఈ విషయం కోగో అవర్‌లో ఎస్యూరెన్స్ ఎట్లా వస్తుంది నరేంద్రగారు····· 10·20 ఉ·

శ్రీ ఎ· నరేంద్ర:- అధ్యక్షా! ఈ విషయం ప్రాధాన్యతవంటిది· ఈ నిర్ణయం వెంటనే తీసుకోవలసిన అవసరం ఉన్నది· ఎందుకంటే ఈ నెల 31వ తారీఖున ఇన్‌స్టాల్ చేయవలసి ఉంది·

Mr. Deputy Speaker:- He will act according to justice.

శ్రీ ఎ· నరేంద్ర:- అధ్యక్షా! హోం మినిస్టరుగారిని ఒక్కమాట చెప్పమనండి· దానిమీద పోలీసుల ప్రమేయం ఉండదని ఆ ఒక్కమాట చెప్పమనండి·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- పోలీసులు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టైన్ చేయడానికే కదా!

శ్రీ ఎ· నరేంద్ర:- అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయాలి· ఏ విషయమ్మైనా తగాదా వచ్చినప్పుడు, వివాదం వచ్చినప్పుడు, లా అండ్ ఆర్డర్ ఎందుకు సృష్టిస్తున్నారు· దానిమీద సమాధానము కావాలి· ఏదైనా లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్‌లో పోలీసుల ప్రమేయం అవసరం· పోలీసులు ప్రమేయం కలుగచేసుకుంటే మాకు అభ్యంతరం లేదు· కాని లా అండ్ ఆర్డర్ సమస్య ఉత్పన్నం కాలేదు· మరి అందుచేత ప్రమేయం కలుగ చేసుకొంటున్నారు· హెరాస్‌మెంటు జరుగుతున్నది· తమకు స్పష్టంగా సమాధానం యిచ్చి నట్లయితే అందరికి ఆందోళన తగ్గుతుందని మనవిచేస్తున్నాను·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- దీనిని మరల చర్చలో దింపకండి· Already you have stressed the urgency and also the importance of the matter. The Home Minister will follow it.

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- అధ్యక్షా, నేను రేపు చెబుతాను·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- శ్రీ నరేంద్రగారు మళ్ళీ చెబుతున్నాను· దానిమీద వారు వెరిఫై చేసుకోవాలి· Tomorrow the Home Minister will tell the position to the House after verification of the information given by you.

శ్రీ ఎ· నరేంద్ర:- అధ్యక్షా, జరుగుతున్నటువంటి విషయాన్ని, వాస్తవాన్ని ప్రస్తావనకు తీసుకొని వచ్చినాము· అది జరగకుండా చూస్తామని హామీని యివ్వండి చాలు·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రేపు ఈ విషయాన్ని గురించి చెబుతాను అంటున్నారు·

శ్రీ ఎ· నరేంద్ర:- అధ్యక్షా, ఈ లోపల అనేక యిబ్బందులను కలుగచేసే ఈ ప్రమాద పరిస్థితి నుంచి ప్రజలను రక్షించమని కోరుతున్నాను·

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, యిప్పుడు శ్రీకృష్ణారావు రిపోర్టు ప్రకారం ప్రభుత్వం ప్రతిపాదించినప్పుడు రెగ్యులేటు విగ్రహాలను ప్రతిమలను ఈ ఉత్సవ సమితి రెగ్యులేటు చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు ఎటియన్పు పెడుతున్నారు. ఎటియన్పు పెట్టినా ఎటియన్పు మొదట స్టాటిస్కోయానిటీ వేయాలి కదా, దానికి భిన్నంగా కమీషనర్‌గారు ఉత్తర్వులు యిస్తున్నారు. This is illegal. ప్రతి ఒక్కరికి నోటీసు యిస్తున్నారు. అంటే విగ్రహాలు తయారు చేసినవారికి, లారీ నెంబరుతో It is quite illegal. కమీషనర్‌గారు యివ్వడం లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ కొత్తగా మీరు తీసుకు రాలేదు. దానిని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. లేకపోతే జరిగేది కాదు. It is because of the mischief committed by the Commissioner of Police. Is he authorised to do it?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మీరు డిస్కషన్ ఎలా చేస్తున్నారా, నేను రేపు చెబుతాన్నాను. వాళ్ళు నా దృష్టికి తీసుకొని వచ్చినారు. నేను రేపు చెబుతాను అన్నాను. There is no need to allow any discussion any more, Sir.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కమీషనర్ మిస్‌చీఫ్ చేయడం వల్ల ఆయనకు ఏమీ రాలేదు. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడానికి ఆయన ప్రయత్నం చేస్తున్నారు. ఆయన తప్పు చేస్తున్నాడు అంటే హోమ్ మినిస్టరుగారు చూస్తారు. అందులో మీరు అనవసరంగా సిటీలో మీరు నష్టం చేసినవారు అవుతారు. దయచేసి The less we talk about it the better it would be. Kindly cooperate.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, మీకు ఏమీ అబ్జక్షన్ లేదండీ. పోలీసువాళ్ళు దౌర్జన్యం చేశారా లేదా అనే దాని మీద రేపు హోమ్ మినిస్టరుగారు రేప్లై చెబుతున్నారు. కాని యిప్పటివరకు ఐడల్స్ ఇన్‌స్టాలు చేయలేదు. కాని చందాలు విషయం ఎన్ని కంప్లైంట్సు వచ్చినవి. ఎన్ని కంప్లైంట్సు లాడ్జి అయినవి. చందాలు గురించి గొడవైన కంప్లైంట్సు ఎన్ని? అజంతాగేటు అది కూడా కలిపి యివ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమానుల్లాఖాన్‌గారు జీరో అవర్‌లో ఎవరు మెన్షన్ చేస్తారు. మీ పార్టీలో లేదా Both points of view are being seriously considered by the Home Minister. I do not allow any further discussion on this subject. Tomorrow the Home Minister will make a statement keeping both the points in view after making verification of the facts.

Sri Mohd. Virasat Rasool Khan (Charminar):- Speaker, Sir.

(అంతరాయం)

Mr. Deputy Speaker:- I do not allow any debate now. Your leader Mr. Amanullah Khan has usurped your chance.

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- అధ్యక్షా, నియమ నిబంధనలు గురించి నేను మరల పదే పదే ప్రస్తావించవలసిన అవసరంలేదు· వారి అందరికి తెలుసును విషయం ప్రస్తావించారు· వారికి కావాలంటే నేను రేపు స్టేటుమెంటు యిస్తున్నాను· ఇంతటితో ముగించవచ్చు·

శ్రీ సి· నర్సిరెడ్డి (మక్తల్):- అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఒక తీవ్రమైన సమస్యను రైతులు ఎదుర్కొంటున్నారు అది ఏమిటంటే నా నియోజకవర్గంలో రిజర్వు ఫారెస్టు కొన్ని వేల ఎకరాలు ఉన్నది· అయితే ఈ ఫారెస్టు ఏరియాలో అడవి కాని అడవి సంపద కాని ఏమీలేదు· కాని ఏళ్ళ తరబడి అడవి పందులు మాత్రం ఈ ప్రాంతంలో నివసిస్తూ ఉన్నాయి· బాగా అభివృద్ధి చెందినాయి అడవి పందులు· అయితే అడవి పందులు అన్నీ కూడా అన్నిటిని నాశనంచేసి రాత్రిళ్ళు రైతులకు నిద్ర, ఆహారం లేకుండా చేసి పెడుతున్నాయి· రైతులు కొన్ని కోట్ల రూపాయలు పోగొట్టుకొంటున్నారు· మరి ఈ పందులను చంపాలంటే వన్య మృగ సంరక్షణ చట్టం అడ్డు వస్తున్నది· మరి వాళ్ళు కాపాడలేకుండా ఉన్నారు· పందులను చంపాలంటే చంపలేకుండా ఉన్నారు· మరి అంతకంటే కూడా ఈ చట్టాన్ని కూడా ప్రక్కన పెట్టి చంపుదామని అనుకొంటే యివి ప్రమాదకరంగా తయారు అయినాయి· మనుష్యులను కూడా తిరగబడి కరుస్తున్నాయి· మనుష్యులు భయపడుతున్నారు· ఒక తీవ్రమైన సమస్యగా ఏర్పడింది· నేను నియోజకవర్గంలో తిరగడం యిబ్బంది అయినది· ఏమిటి మా పందుల సమస్య పరిష్కారం చేస్తారా లేదా ఏవిధంగా చేస్తారని ప్రజలు అడుగుతున్నారు· చాలా యిబ్బంది పడుతున్నారు· నేను అనుకొంటున్నాను కాంగ్రెస్ వాళ్ళు కావాలని ఎటూ వాళ్ళు గెలవడానికి లేదు యిబ్బంది నాకు పెడుతున్నారు· మరి ఈ సమస్య గురించి ఏమైనా పరిష్కార మార్గాన్ని కనుగొంటారా ఈ ప్రభుత్వం లేదా రైతాంగం యిదే విధంగా నాశనమై వాళ్ళ ఆర్థిక పరిస్థితి దినదినం దిగజారి పోవాలని అనుకొంటున్నారా, దీని గురించి నాకు ఖచ్చితమైన సమాధానం చెప్పాలి· లేకపోతే నేను నియోజకవర్గం వెళ్ళడానికి చాలా కష్టంగా ఉంది· మరి ప్రభుత్వం ఏమైనా పరిష్కారం చేస్తుందా లేదా దయచేసి తమరు చెప్పిస్తే··· ఇది చాలా తీవ్రమైన సమస్య···

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- అవి ఏ పార్టీ సభ్యత్వం తీసుకున్నాయి·

(నవ్వులు)

చెబితే బాగుంటుంది·

శ్రీ సి· నర్సిరెడ్డి:- అధ్యక్షా, నేను యిప్పుడు కాంగ్రెసు పార్టీ వాడిని కాదు· నేను యిప్పుడు కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఉన్నాను· వారు ఓడిపోతున్నారు· నేను గెలుస్తున్నాను·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- అధ్యక్షా, మిత్రపక్షానికి సంబంధించినవి ఎందుకు కాకూడదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:- అధ్యక్షా, కాంగ్రెసుపార్టీలాగా ఉన్నాయి·

(నవ్వులు)

దయచేసి ఏమైనా పరిష్కారం తమ ద్వారా కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- They have taken note of it.

భారీ పరిశ్రమలశాఖా మంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):- చెకప్‌చేసి ఈ అడవి పందులు ఎవరి శాఖ క్రిందకు వస్తాయో గమనించిన తరువాత వారికి మెసేజి పంపిస్తాము. ప్రస్తుతం కన్‌ఫ్యూజనే.

(నవ్వులు)

శ్రీ సి. నర్సిరెడ్డి:- మాకు అభ్యంతరం లేదు. మీరు క్యాబినెట్‌లో పెట్టి చర్చించి ఏమైనా చేయండి. జాయింటు రెస్పాన్సిబిలిటీ ఉంది కదా. ఎట్లాగ ఈ సమస్యను పరిష్కారం చేయాలో ఆలోచించాలని కోరుతున్నాను. ఎవరైనా కానీ పరిష్కార మార్గం ఏమైనా చెప్పండని కోరుతున్నాను.

Sri Md. Virasat Rasool Khan:- Mr. Speaker Sir, I want to bring to your kind notice a crucial problem faced by the people of the twin cities and I request the Minister for Home to note down and also answer on the floor of the Assembly. Almost all the police stations in the twin cities have direct telephones. Law and Order situation in the State, especially in twin cities will be bad now and then. We need to talk to the police station. All the police stations have direct telephones. Due to non payment of telephone bills, the telephones have been disconnected. Even the Charminar Police Station which is considered to be one of the most important stations is not having the telephone. The A.C.P. Charminar need telephone. Whenever we dial to the number of police control room, we are getting the reply after ten minutes. When we ask the control police station to give connection to Charminar P.S. he will give to Amberpet Police Station. Now the Government has created a number of posts like I.Gs and D.I.Gs. They don't have much work. They have 3 or 4 telephones. Atleast remove two telephones and send to the police stations. Make payment to telephone department. You order reconnection to the phones. It is very important.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, ఆయన చెప్పినవన్నీ నోటు చేసుకున్నాను. నేను ఎంక్వయిరీ చేస్తాను.

Sri Md. Virasat Rasool Khan:- Ask him to make payment to the telephone bills. They have not made the payment. that is why they have been disconnected.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, వరంగల్‌లో అజంజాహి బట్టల మిల్ చాలా ప్రాముఖ్యమైనది. ఇది జౌళి మిల్లు మినిస్టరుగారికి సంబంధించిన సమస్య. ఇది అతి పురాతనమైనది. బహుశా వరంగల్‌లో ఏకైక భారీ పరిశ్రమ అని చెప్పతగినది; ఇది ఒక్కటి మాత్రమే. అటువంటి పరిశ్రమలో వాలంటరీ రిటైర్‌మెంటు, ఆ రిటైర్‌మెంటు, ఈ రిటైర్ మెంటు అన్నింటి క్రింద పోను ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈనాడు సుమారు 20 వేలమంది బ్రతుకుతున్నారు. అటువంటి పరిశ్రమను ఇప్పుడు మూత వేయడానికి పూనుకొంటున్నారు. దీనిని మూత వేయకుండా ఉండాలని, వర్కింగ్ కాపిటల్ శాంక్షను చేయాలని, మోడరన్ జేషనుకు అవసరమైన ఫండ్సు ఇవ్వాలని, అట్లాగే లిస్టు ఆఫ్ క్లోజింగు మిల్సులో దీనిని ఉంచకుండా చేయండని అక్కడున్నటువంటి ఉద్యోగస్తులు ప్రధానమంత్రిగారికి ఒక మెమొరాండం పంపించారు. ఆ మెమొరాండం కాపీని మీకు ఇస్తున్నాను అధ్యక్షా. దానిని దయ చేసి తత్సంబంధమైన మంత్రిగారికి పంపించి దీనిని ఆపించండి. అయితే ఈ అజంజాహి మిల్లు క్రింద ఉన్నటువంటి 120 ఎకరాల భూమిని అమ్మి ఆ డబ్బుతో మిల్లు నడపడం అనే ప్రతిపాదన ఉంది. దానిని నేను అంగీకరించడం లేదు. దానికి ఉన్నటువంటి భూమిలో సెంటు భూమిని కూడా అమ్మవలసిన పని లేకుండా చేయాలి.

అధ్యక్షా, ఇంకొక విషయం. మునిసిపల్ శాఖామాత్యులు చాలా ఇబ్బందులలో ఉన్నారు. వారిని గురించి అంటున్నానని కాదు కాని నిన్న మీరు హౌసులో పెట్టినటువంటి అన్‌స్టార్డు క్వశ్చన్ 5250కు మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు జవాబు ఇచ్చారు. ఎర్రగడ్డ నుంచి ఫతేనగర్ పోయే రైల్వే గేటు విషయంలో ఆ రోడ్డు అంతా చెడిపోయిందని అంటే దానిమీద మాకు ఆన్సరు ఇచ్చారు. అదేమిటంటే – (a) No, Sir, (b) & (c) Asphalt patch work has been done during October, 1991. Pot holes are being filled regularly on this road. The condition of the road has improved. Further estimates have been prepared for putting C.C. Road at water logging area. The work will be completed by April, 1992. ఆ ఆన్సరు ఆగస్టు 25వ తేదీన హౌసులో పెడితే అసలు అది పూర్తి అయిందా, లేదా, ఏ స్టేజిలో ఉందో అప్‌టుడేట్‌గా ఉండాలి కదా. దయచేసి తమరు తత్సంబంధమైన అధికారులకు చెప్పి లేటెస్టు పొజిషను మాకు తెలియజేసేట్లు చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మునిసిపల్ మినిస్టరుగారికి పాస్‌ఆన్ చేస్తాను.

శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు):- అధ్యక్షా, మొన్న మన ఆరోగ్య శాఖామాత్యులు ప్రయివేటు మెడికల్ కాలేజీలలోని మేనేజిమెంటు కోటాలో కూడా రిజర్వేషను అమలు పరుస్తారా అని అడిగితే సుప్రీం కోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత తప్పకుండా పరిశీలన చేస్తామని చెప్పారు. ఏదైనా పరిశీలన చేస్తూ ఉండవచ్చు. హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు సంబంధించినది కదా అనే అభిప్రాయం ఉండేది. కానీ ఈ రోజు ప్రభుత్వ ప్రతినిధి ప్రభుత్వం యొక్క పాలసీని ప్రకటించడం జరిగింది. మేనేజిమెంటు కోటాలో రిజర్వేషను లేదని ప్రకటన చేయడం జరిగింది. దీనినిబట్టి ప్రభుత్వం ఉద్దేశం ఏమిటో అర్థం అవుతున్నది. ఇది ఎంతవరకు న్యాయం? రాజ్యాంగ బద్ధంగా అంబేద్కర్, మహాత్మాగాంధీ మహానేయులు సంపాదించి ఇచ్చినటువంటి ఈ హక్కును ఈ ప్రభుత్వం హరిస్తున్నదా అని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇది ఎంతవరకు న్యాయసం? దీనిని దయచేసి

గమనించవలసిన అవసరం ఉంది ఈనాడు అనేక హత్యలు జరుగుతున్నాయి. అనేక మాన భంగాలు జరుగుతున్నాయి. యాక్షన్సు లేవు. కనీసం పిల్లలు చదువుకొనడానికి కూడా వీలులేనటువంటి పరిస్థితులు కల్పించే పద్ధతిలో ఈ ప్రభుత్వం ప్రయాణం చేస్తున్నదంటే ఏ దిక్కుకు ప్రయాణం చేస్తున్నదో అర్థం కానటువంటి పరిస్థితి ఉంది. దయచేసి ఇప్పటికైనా మానవతా దృక్పథంతో చదువుకునేటటువంటి హరిజన, గిరిజన, బలహీన వర్గాల పిల్లలకు న్యాయం చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ పాలసీని ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారంటే ప్రభుత్వం యొక్క ఉద్దేశం ఏమిటో తెలుస్తున్నది. ఈ ప్రభుత్వం రిజర్వేషన్సుకు వ్యతిరేకంగా ముందుకు సాగుతున్నదని అర్థం అవుతున్నది. ప్రభుత్వం ఈ విషయంలో ఒక ప్రకటన చేయవలసిన అవసరం ఉంది. ఒక ప్రకటన చేయాలని ఒక హరిజన శాసనసభ్యుడిగా నేను కోరుతున్నాను. లక్షలాదిమంది హరిజన యువకులు చదువుకునేటటువంటి అవకాశాన్ని ఈ ప్రభుత్వం ఈవిధంగా దెబ్బతీసే పరిస్థితులలో ముందుకు సాగితే మీ ప్రభుత్వం తాత్కాలికంగా ముందుకు సాగుతుందేమో కాని భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోబోతుందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. హరిజనులవల్ల ఈ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. హరిజనులు ఈ ప్రక్కన నిలబడి గెలిపించినటువంటి విషయాన్ని మరచిపోకుండా ఉండాలి. మీరు దీనిని గమనించవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం దాని ఫలితం అనుభవించి తీరుతుందనే విషయాన్ని మనవిచేస్తున్నాను. పేద ప్రజానీకానికి వ్యతిరేకంగా పోరునటువంటి ఏ ప్రభుత్వం అయినా కుప్ప కూలుతుందని చెప్పడానికి కూడా నేను వెనుకాడడం లేదని మనవిచేస్తున్నాను. ఎందుకు ఈ ప్రకటన వచ్చిందో దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):— అధ్యక్షా, నేను చెప్పబోయేది భారీ పరిశ్రమల శాఖకు సంబంధించినది. సికింద్రాబాదులో రిపబ్లిక్ ఫోర్జ్ అనే కంపెనీ ఉంది. అది ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి కంపెనీ. అది చాలా పురాతనమైనది. అక్కడ వర్కర్సు చాలా బాగా పని చేస్తున్నారనే వినికిడి కూడా ఉంది. అయితే ఒక సంవత్సరం నుంచి భారతదేశంలో — కేంద్ర ప్రభుత్వంలో కాని రాష్ట్ర ప్రభుత్వంలో కాని వచ్చినటువంటి ఆర్థిక సంక్షోభాల ఫలితంగా ఈ కంపెనీకి వర్కింగు కాపిటల్ ఇవ్వడం లేదు. అందువల్ల ఆ ఫ్యాక్టరీలో సంవత్సరం నుంచి ఎల్.టి.సి. రద్దు చేసారు, డియర్‌నెస్ ఎలవెన్సు రద్దు చేస్తున్నారు. మెడికల్ కంపెన్‌సేషన్‌ను, పండుగలకు ఇచ్చే అడ్వాన్సులను రద్దు చేసారు. వారి పిల్లలు చదువుకు ఇచ్చే అడ్వాన్సును రద్దు చేసారు. బోనస్‌ను రద్దు చేస్తున్నారు. క్యాంటీన్‌ను రద్దు చేసారు. ఇంకా ఎక్కువ ఖరీదుతో క్యాంటీన్ నడపాలని నిన్న భోజనం 5 రూపాయలు అని ఎనౌన్సు చేసారు. అక్కడినుంచి దాదాపు 150 మందిని డెప్యుటేషను పేరుతో ఎక్కడికో పంపిస్తున్నారు. వారికి సరైనటువంటి ఉద్యోగాలు లేవు. సంవత్సరం
0.40 నుంచి ఆ ఫ్యాక్టరీలో అనేక రకాల ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ ఫ్యాక్టరీకి లేబరు మినిస్టరు ఒకప్పుడు నాయకుడుగా ఉన్నారు. దీని అదృష్టం ఏమిటంటే విమల్ అనే భారత యాన్ సవర్సు లిమిటెడ్ అనే కంపెనీకి దీనిని యిస్తున్నారని తెలిసింది. చాలా సంతోషం. నేను ఈ ఫ్యాక్టరీలోని సమస్యలు అనేక పర్యాయాలు భారీ పరిశ్రమల శాఖామాత్యుల దృష్టికి తీసుకునివచ్చాను. గోయల్ గారు అనే ఆయన దీనికి యం.డి.గా ఉన్నారు. ఆయన కార్మికులకు ఉన్నటువంటి హక్కులను ఒక్కటి కూడా మిగలకుండా రద్దు చేసి కార్మికుల గొంతుకల మీద కత్తి పెట్టి కార్మికుల గొంతుకలు కోస్తున్నారు. త్వరలో ఈ ఫ్యాక్టరీని విమల్‌కు యివ్వబోతున్నారు. అందుకు మాకు ఏమీ అభ్యంతరం లేదు. అనేక

పర్యాయమ్ములు నేను మంత్రిగారిని కలిసాను· ఏమీ లేకపోయినా – శరీరంలోని మొత్తం అన్ని భాగాలను కట్ చేస్తున్నారు ఆయన· గోయల్ గారిని మార్చమని విజ్ఞప్తి చేశాము· గోయల్ గారిని మార్చడమో, ఈ ఫ్యాక్టరీని విమల్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడమో జరగాలని మంత్రిగారిని కోరుతున్నాను·

Mr. Deputy Speaker:- I will go to 304 notices.

శ్రీ వి· రామచంద్రారెడ్డి:– రిపబ్లిక్ ఫోర్జ కంపెనీ లాసెస్‌లో నడుస్తున్నది· యిది పబ్లిక్ సెక్టారు· నేను ఒక సంవత్సరము క్రిందట ఇండస్ట్రీ మినిస్టరు అయిన తరువాత తక్షణమే మేనేజిమెంటును, వర్కర్సును జాయింటుగాను, సపరేట్‌గాను పిలిచి క్లోజ్ కాకుండా ప్రయత్నాలు చేసినాను· ఈ ఫ్యాక్టరీ చాలా ఆర్థిక యిబ్బందులలో ఉన్నా, ఏక్సిడెంట్సు, ఫైరింగ్సు జరిగినా గాని ఆ ఫ్యాక్టరీని మూయకుండా యింతవరకు నడిపించుకుంటూ వచ్చినాము· ఈ విషయంలో కార్మికులు కూడా ఎంతో సహకరించారు· ప్రథమములో శ్రీ జి· సంజీవరెడ్డి నాయకత్వంలో ఒక డెలిగేషను నా దగ్గరకు వచ్చినది· మొన్న రెండు మూడు నెలల క్రిందట నుంచి రెండు మూడు సార్లు గౌరవ సభ్యులు శ్రీ ఎన్·వి· కృష్ణయ్యగారు నా దగ్గరకు వచ్చినారు· వీరికి ఎం·డి· గారికి తగాదాలు ఉంటే చర్చించినాము· వాటిని సార్ట్ అవుట్ చేసినాము· గోయల్‌గారు అండర్ ట్రాన్స్‌ఫరు ఉండె· కొద్ది రోజులు ఎందుకు ఆపినామంటే – ఆర్డినెన్సు ఫ్యాక్టరీ, గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు అడిగారు – తీసుకుంటే బాగుంటుందని సూచన చేస్తే, చర్యలు తీసుకుంటు న్నారు· యిది తుది రూపములో ఉంది· ఆర్డినెన్సు ఫ్యాక్టరీ, గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు తీసుకుంటే వారికి ఉపయోగము, మనకు ఉపయోగం· వారు నడిపినా, మేము నడిపినా ఏ కార్మికుడిని తీసి వేయమని వాగ్దానం చేస్తున్నాను· వారి సమస్యలు చదివినాను· ఆఫీసర్సుతో చర్చలు జరిపినాము· ఎం·డి· గారిని పిలిచి సూచించవలసిన సూచనలు చేసినాను· వారికి కార్మికులతో ఎడ్జస్ట్ కండి అని చెప్పినాను· ఈ సమస్య లన్నింటి మీద కొద్ది రోజులలోనే ఒక నిర్ణయం తీసుకుని వారిని పిలిచి చెబుతాను, లేకపోతే కృష్ణయ్యగారికి కమ్యూనికేట్ చేస్తాను· వారి సహకారం ఉంటే ఈ ఫ్యాక్టరీ డిఫెన్సు ఫ్యాక్టరీకి పోయినట్లయితే రీమోడలింగు జరగడం, కొత్త మెషినరీ పెట్టే అవకాశం కలుగుతుంది, ఆర్థిక స్తోమత పెరుగుతుందని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్·టి· రామారావు:– ఎరువులు గురించి···· అమాయకులైన రైతులు ఏవిధంగా జాతీయ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన చట్టాల మధ్య నలిగి పోతున్నారో తమరికి తెలుసు· యింతవరకు ఆచరణలో ఉన్నటువంటి సంక్షేమ కార్య క్రమాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసినది· 50 రూపాయలు సంవత్సరానికి ఎరువుల విషయంలో యిచ్చేది నిలిపి వేశారు· సకాలంలో అప్పు విషయంలో డబ్బు చెల్లించే రైతులకు యిచ్చే అయిదున్నర పర్సెంటు వడ్డీ మినహా కాదన్నారు· ఎన్నో రకాలు వారి యొక్క శాసనములలో రైతులను అనేక రకాలైన యిబ్బందులకు లోను చేస్తున్నారనే విషయం తమరికి తెలుసు· జాతీయ ప్రభుత్వము ఎరువుల విషయంలో ధరలు, సేల్సుటాక్సు పెంచడం జరిగింది· ఈ విధముగా ధరలు పెంచడంవలన రైతులలో ఏవిధమైన ఆందోళన రైతులలో వచ్చిందో మన అందరం గమనించవలసినటువంటి విషయం· తుపాకీ కాల్పులు దాకా

వచ్చింది. ఎంతోమంది అమాయకులైన రైతులు చనిపోవడం జరిగింది. ఆ సంఘటనలు కళ్ళారా చూసినాము. అంతకంటే దురదృష్టమేమిటంటే పేపరంలో Regarding the fertilisers informed sources in the Government said the de-control would mean 60 per cent increase in the prices of diammonium phosphate (DAP) fertilisers, over hundred per cent in the case of muriate of potash (MOP) fertiliser, which is imported and a similar hefty rise in single super phosphate (SSP) fertilisers. Therefore I appeal to the Leader of the House to move a Resolution to be sent to the Government of India regarding hike in prices of the fertilisers. రైతులు వారి యిష్టము వచ్చిన పంటలు పండించుతూ ఉంటారు. రబీ పంటకు నీళ్ళు వదలలేదు. గత సంవత్సరము తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఖమ్మం జిల్లాలలో రబీ పంట పూర్తిగా నాశనము అయినది వరల్డ్ బ్యాంకు వారు డబ్బులు యిచ్చినారు. కాని దానితో ఏవిధమైన డ్రైనేజ్ పనులు జరగక ప్రభుత్వ అసంగత విధానం వలన పంటలు దెబ్బ తిన్నవి. ఆహార ఉత్పత్తులు ఎన్నో విధాలుగా పడిపోయినవి. యిప్పటి వరకు ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాల వలన రైతాంగం దెబ్బ తినిపోయింది. ఎవరైతే అన్నము పెడుతున్నారో వారి చేయి కొరికినట్లు అవుతుందని నేను మీతో సవివరంగా మనవి చేస్తున్నాను. యిది ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకమైన విషయం. దీని మీద ఈ హౌస్‌లో ప్రభుత్వము - ముఖ్యమంత్రిగారు ఒక తీర్మానము ప్రవేశపెట్టినట్లయితే ఎంతో ఘనంగా, గౌరవంగా ఉంటుందని నేను యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. రిజల్యూషను పాసు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని నేను మనవి చేస్తున్నాను. ఈనాడు 70 నుంచి 72 పర్సెంటు వరకు వ్యవసాయోత్పత్తుల మీద దేశం ఆధారపడి ఉందనే విషయం నేను గుర్తు చేయవలసిన బాధ్యత నాపై ఉందని నేను సవివరంగా మనవి చేస్తున్నాను. ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామారావుగారూ, రెగ్యులర్ నోటీసు తీసుకుని వచ్చి దాని మీద చర్చించినట్లయితే గవర్నమెంటు ఏదైనా చేయగలిగేది ఉందా, వీరి పరిధి ఎంతవరకు ఉన్నదనే విషయం ఆలోచించితే బాగుంటుంది.....

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, దయచేసి దీనికి నోటీసు అక్కర లేదు. The Leader of the Opposition has appealed to the Leader of the House, to the Chief MInister to move a resolution and sent to the Government of India to reduce the prices. సూపర్ ఫాస్ఫేట్ 100 కిలోలు 100 రూపాయలుండేది 270 రూపాయలకు పెరిగే ప్రమాదం ఉంది. డయామినియం ఫాస్ఫేట్ 50 కిలోలు 235 రూపాయలు ఉండేది 400 రూపాయలు వరకు పెరిగే ప్రమాదం ఉంది. ఈ విధానాలతో రైతు మీద ఎంత భారము పడుతున్నదో దయచేసి ఒకసారి ఆలోచించండి. దయచేసి లీడరు ఆఫ్ ది అపోజిషను రిక్వెస్ట్ చేస్తున్నారు కన్సిడరు చేయండి. ఏదో అపోజిషను నాయకులు ప్రతిపాదించారు కదా మేము ఎందుకు స్పందించాలనే ఆలోచన చేయకండి. మనది వ్యవసాయక రాష్ట్రము అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని లీడరు ఆఫ్ ది హౌస్‌ను పిలిపించి - వారు ఎక్కడో కూర్చుని వింటూ ఉంటారు - వారిని పిలిపించి రిజల్యూషను మూవ్ చేయించండి. రాష్ట్రం యొక్క సంపత్తి గురించి

కన్సిడరు చేయమని ఈ రెజల్యూషను మూవ్ చేయమనండి. నోటీసు అక్కరలేదు. We are asking the Government to move a resolution. The Government can take the permission of the Chair and move it.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అపీల్ చేశారు. గవర్నమెంటు పరిధిలో ఎంత వరకు సాధ్యమో అనే విషయం ఆలోచించుకుని చేయాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పోయిన సంవత్సరం 100కి 40 వంతులు ధరలు ఎరువుల మీద పెంచారు. రైతులు ఆందోళన చేస్తే 30 వంతులకు తగ్గించారు. 10 పర్సంటు తగ్గించారు. అది పేద రైతులకు, సన్నకారు రైతులకు, యిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. 69 కోట్ల రూపాయలు యిస్తే అర్ధ రూపాయి కూడా యివ్వ కుండా మన దాంట్లో కలుపుకున్నారు. పెరిగిన ధరల వలన దాదాపు 6 లక్షల టన్నుల ధాన్యాన్ని కోల్పోయాము. రైతాంగం నష్టపడింది. అదేవిధంగా ప్రభుత్వం కూడా నష్ట పడింది; ఆదాయం రూపములో. యిక నూటికి నూరు పాళ్ళు పెంచితే రైతులు పరిస్థితి ఏమిటి? తమరే గమనించాలి. ప్రభుత్వం యొక్క ఆర్థిక విధానం అస్తవ్యస్తమవుతున్నది. యిప్పటికే మూడు లక్షల టన్నుల ఆయిల్ సీడ్సు కావలసి ఉంటే లక్షల చిల్లర ఉత్పత్తి అవుతున్నది. సుమారు రెండు లక్షల టన్నులు ఆయిల్ సీడ్సు దిక్కు లేకుండా పోతున్నది. 100 పర్సంటు ఎరువుల ధరలు పెరుగుదల వలన రైతాంగం ఎరువుల జోలికి పోకుండా అయినకాడికి పండించే స్థితికి రైతాంగం దిగజారిపోతున్నది. రైతాంగం రసాయనిక ఎరువులు కొనలేక మామూలు ఎరువుల వైపుకు మళ్లడం వలన పంటలు దెబ్బ తినే ప్రమాదం ఉంది, దాని వలన ఆర్థిక విధానం దెబ్బ తింది. రైతులతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నష్టపోతున్నది. అందువలన ఈ తీర్మానం చాలా అత్యవసరం చీఫ్ మినిస్టరుగాని, ప్రభుత్వంగాని దీని విషయంలో ఏమనుకుంటున్నది? రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి యిది అశనిపాతంగా ఉంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- యిది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయం. ఏది ఏమైనా గౌరవసభ్యులు ఆందోళన దృష్టిలో పెట్టుకుని చేస్తే - కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి సమంజసంగా ఉంటుంది. టైము కావాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- హౌస్ ఎడ్జర్న్ అయ్యే లోపల లీడరు ఆఫ్ ది హౌసును పిలిపించి తీర్మానం మూవ్ చేయించి కేంద్ర ప్రభుత్వానికి పంపించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఫాక్ట్సు ఏమిటో తెలుసు కోవాలి. గవర్నమెంటు దీనిని సీరియస్‌గా తీసుకొనకపోతే రేపు చర్చలు గురించి ఎందుకు ఆలోచిస్తుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దీనిలో ఏమీ కాంట్రడిక్షను లేదు. రిజల్యూషను మూవ్ చేయించండి. హుందాతనంగా ఉంటుంది. ఆందోళన చెందుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 రూలు ఫారములో యివ్వండి. నోటీసు లేకుండా ౦ 5c మూవ్ చేయాలంటే సంప్రదాయాలు ఒప్పుకోవండి. మన అజెండాలో వున్న [illegible] ప్ర[illegible]సనే [illegible] నోటీసు ఇవ్వండి. Let us observe the rules please.

శ్రీ కె. విద్యాధరరావు:- నోటీసు అక్కర లేదండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. రాఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇస్యూ. రాష్ట్ర పరిస్థితి చూస్తే, గత 2 సంవత్సరాలు మనము చూస్తే, రాష్ట్రానికి 129 లక్షల టన్నుల ఆహారధాన్యము కావలసివస్తే, 90-91లో 127కు వచ్చింది. గత సంవత్సరం 123కు వచ్చింది. మీరిచ్చిన అంచనాల ప్రకారం ఎక్స్‌పెక్టెడ్ 123 లక్షల టన్నులని అన్నారు. అది 115కు పడిపోయే ప్రమాదం వుందని విజ్ఞులు అంటున్నారు. కేంద్రము చూస్తే, 190 మెట్రిక్ టన్నుల ఆహారోత్పత్తి అయ్యేది 170కే వచ్చింది. జనాభా 2.5 రేంజిలో పెరుగుతూ వుంటే, ఉత్పత్తి 3 శాతం తగ్గుతూ వుంటే, మనము ఇచ్చిన ప్లాన్, ఎలొకేషన్‌గాని ఆలోచించవలసి వుంది. 2.5 శాతం ప్రతి సంవత్సరం ఆహారోత్పత్తి పెంచాలనేది మన పంచవర్ష ప్రణాళికలో నిర్ణయం తీసుకొన్నాము. ఆ నిర్ణయానికి భిన్నంగా 3 శాతం ఆహారోత్పత్తి ప్రతి సంవత్సరం తగ్గుతూ వుంటే, మనము ఎక్కడకు పోతున్నాము? ఈ రాష్ట్ర పరిస్థితి ఏమి? ఆహారోత్పత్తులు ఎందుకు తగ్గుతూ వున్నాయి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఈ పరిస్థితులన్నిటిని ఆలోచించడానికే బడ్జెటుంది. మనము బడ్జెటులో డిస్కస్ చేయడానికి వీలుంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మన ఆంధ్ర రాష్ట్రానికి అన్నపూర్ణఅనే పేరుంది. అది అనాధ శరణాలయంగా మారకుండా, ఆ పేరును నిలబెట్టాలి. గ్రామీణ ప్రాంతాలలోవున్న సన్నచిన్నకారు రైతులమీద ఇది కుంపటి వంటిది. సూపర్ రూ. 50 లుంటే ఇప్పుడు రూ.100లు అయింది. రేపు రూ. 270లు అయితే అసలు ఈ ప్రభుత్వము ఏమి చేస్తున్నది? అని రైతులు మనలను అడిగే అవకాశం వుంది. ఇది అందరికి సంబంధించిన సమస్య. ఆంధ్రరాష్ట్ర ప్రజలకు సంబంధించిన సమస్య. రైతుల సమస్య ఇది. కాబట్టి ముఖ్యమంత్రిగారు వారికి ఇంతకంటే ముఖ్యమైన సమస్యలేదు. మేము, మా లీడరుగారు ఎపీల్ చేస్తున్నాము. స్వయమోటాగా రెజొల్యూషన్ మూవ్ చేయవచ్చు. మనందరమూ, కలిసికట్టుగా, ఫుడ్ ప్రొడక్షన్‌ను దృష్టిలో పెట్టుకొని, రెజొల్యూషన్ మూవ్ చేయాలి; అని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, సమస్య చాలా తీవ్రమైనది. ఇందులో రాజకీయంగా కానీ, మరొక విధంగా కానీ, ఎవరికీ భేదాభిప్రాయాలు లేవు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎరువుల ధరలు తగ్గించండని ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని పాస్‌చేసి, పంపించండి. ఇదివరలో అత్యవసర విషయం వచ్చినప్పుడు, నోటీసు లేకుండానే ప్రభుత్వము పక్షముపెడితే ప్రతిపక్షాలు బలపరచడంగాని, ప్రతిపక్షాలు పెడితే ప్రభుత్వ పక్షము కానీ బలపరచేది. ఇప్పుడు ఒక తీర్మానాన్ని ఆమోదిద్దాము. దీనికి పెద్ద చర్చ కూడా అవసరంలేదు. దయచేసి ప్రభుత్వము చొరవ తీసుకోవలెనని కోరుతున్నాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి:- అధ్యక్షా, మీరు ఏదయినా బిజినెస్ టేకప్ చేస్తే నేను ఈ లోపల ముఖ్యమంత్రిగారితో డిస్కస్‌చేస్తాను. వారికి అనుకూలంగా ఇప్పుడు వీలుంటే ఈ రోజు లేకపోతే రేపు టేకప్ చేద్దాం. In the meantime you can takeup some other subject Sir.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– అధ్యక్షా, నిన్న రాయలసీమ సమస్య గురించి నేను అడ్జర్న్మెంట్ మోషన్ ఇచ్చాను· ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి, క్రిష్ణా వాటర్ డిస్ప్యూట్ గురించి, సిక్స్‌పాయింట్ ఫార్ములా ఇంప్లిమెంటేషన్ గురించి, బడ్జెటు ఎలొకేషన్ గురించి ఇవ్వడం జరిగింది· ఇవి ఎప్పటినుండో పెండింగులో వున్నాయి· చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒక వినతి పత్రాన్ని ఇచ్చాము· జనార్ధన రెడ్డిగారు ముఖ్యమంత్రికాగానే అటు కాంగ్రెసు పక్షము నుండి గానీ, ఇటు తెలుగుదేశం పక్షము నుండిగానీ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది·

ఇక్కడ పెండింగు ప్రాజెక్టులన్నీ అలాగే స్టాండ్‌స్టిల్‌గా వుండిపోయాయి· బచావత్ అవార్డు ప్రకారం మనము 2000 దాకనే సర్‌ప్లస్ వాటరును వాడుకొనే అధికారం వుంది· దాదాపు 320 టి·ఎం·సి·ల వాటరు క్రిష్ణానదిలో సర్‌ప్లస్ వాటరుంది· ఇక వుండేది ఏడు సంవత్సరములు కూడా లేదు· గాలేటి నగరి గాని, హంద్రీనీవా గానీ, వెలుగోడు ప్రాజెక్టుగానీ, తుంగభద్ర హైలెవెల్ కెనాల్ కానీ, ఇవన్నీ మనము పూర్తి చేసుకోవలసిన అవసరముంది· ఈ రోజు నిధులు ఇవ్వడంలేదు· ఇన్వెస్టిగేషన్ ·డివిజన్ను పెట్టామని అన్నారు· ఇన్వెస్టిగేషన్ ఏమీ లేదు· ఈ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి 2 సంవత్సరముల 9 నెలలయింది· కానీ ఎవరూ పట్టించుకోవడంలేదు· ఎన్·టి·రామారావుగారు ముఖ్య మంత్రిగా వున్నప్పుడు 320 కోట్లు ఖర్చు చేశారు· ఈ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత 75 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు· అందులో 60 కోట్లు తమిళనాడు ఇచ్చింది· 15 కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వము ఖర్చు పెట్టింది· 1990లో 50 కోట్లు ఖర్చు పెట్టారు· 1991లో 50 కోట్లు పెట్టారు· ఇప్పుడు 50 కోట్లు ఖర్చు చేశారు· ఇందులో యింకో 10 కోట్లు కలపమని అన్నారు· తమిళనాడు ఇచ్చిన వాటాపోతే ఈ రెండు సంవత్సరాలలో 15 కోట్లు ఖర్చు పెట్టారు· ఈ సంవత్సరం కూడా 60 కోట్లు అన్నారు· వారిచ్చిన వాటాపోతే కనీసం 20–30 కోట్లయినా ఖర్చుచేసే పరిస్థితిలేదు· ఈ విధంగా తెలుగుగంగ చూస్తే దానికి 11 కోట్లు కావలసి వుంది· కనీసం 2000 నాటికయినా తెలుగు గంగ పూర్తి అయ్యే పరిస్థితిలేదు·

(ఇంటరప్షన్స్)

ఈ రాయలసీమ సమస్యలు ఒకరివికావు· అందిరివి గాలేరు నగరికి 1991 జనవరికి ఇన్వెస్టిగేషన్ పూర్తి అయింది· సెంట్రల్ గవర్నమెంటుకు ఇవ్వడం కోసము ఆ రోజు ఎన్·టి· రామారావుగారు దానికి రూపకల్పనచేసి, అసెంబ్లీలో పెట్టి, పాస్‌చేసి, దాని ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి, ఫౌండేషన్‌చేసి, డబ్బులు కూడా ఇవ్వడం జరిగింది· ఆ రోజు ఉద్దిమడుగు రిజర్వాయర్, కానీ కనకంపాడు రిజర్వాయర్ కానీ ఫౌండేషన్‌వేసి, 2 కోట్లు డబ్బులు కూడా ఇవ్వడం జరిగింది· అదే విధంగా కోటిరెడ్డిపాడు ప్రక్కనే యింకొక డీప్‌కట్ కట్టి, యింకో 27 వేల క్యూసెక్కుల నీరు తీసుకోవలెనని ఆ రోజు ఎన్·టి· రామారావుగారు 30 కోట్ల రూపాయలు మంజూరు చేశారు· ఆ నిర్ణయాలన్నిటిని ఆపివేయడం జరిగింది· జి·ఓ·లు కూడా ఇస్యూ అయినవి ఇంప్లిమెంట్ చేయకూడదని నిలిపివేశారు· ఈ రోజు గాలేరు నగరికి ముఖ్యమంత్రిగారు కడపలో 40 కోట్లు ఇస్తామని గత సంవత్సరములో అన్నారు· బడ్జెటులో 10 కోట్లు పెట్టారు· ఒక పైసా కూడా ఖర్చు చేయలేదు· 91–92 బడ్జెటులో గాలేరు నగిరికి 10 కోట్లు కేటాయించి ఒక పైసా కూడా ఖర్చు చేయలేదు· ఈ సంవత్సరం కూడా 10 కోట్లు పెట్టారు· అయితే ఖర్చు పెడతారనే నమ్మకం నాకు లేదని మనవిచేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

ఎన్ టి. రామారావుగారు వున్నప్పుడు 75 శాతం పని పూర్తి అయింది. కానీ ఇంతవరకు హంద్రీనీవా పూర్తి కాలేదు ఆరు లక్షల ఎకరాలకు రాయలసీమ అనంతపురం కరువు ప్రాంతాలకు ఇరిగేషన్ ఫెసిలిటీ కల్పిస్తున్నది ఈ రిజర్వాయర్.

Mr. Deputy Speaker:- There is no urgency. It is not a fit matter for considering the Adjournment Motion Notice.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణయనాయుడు.- ఇది అతి ముఖ్యమైన సమస్య. మీరు డిసలౌ చేశారు. ముఖ్యమంత్రిగారిని పిలవండి సార్. తెలంగాణా ఎం ఎల్.ఎస్.తో సమావేశము ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ రోజు రాయలసీమ గురించి ఎవరూ పట్టించుకోవడంలేదు. రాయలసీమలో ఆ రోజు నిరహారదీక్ష చేశారు. మైకులు తుంచారు. తొడలు తట్టారు. మీరు కూడా ఆ రోజు శాసన సభ్యులుగా వున్నారు. ఇదే మంత్రులు ఆ రోజు ఏవిధంగా బిహేవ్ చేశారో అందరికి తెలియనిది కాదు. వారిప్పుడు ఏమి చేస్తున్నారు? 380 టి.ఎం.సి. అస్యూర్డ్ వాటరు కావాలని అన్నారు. ఈ రోజు సర్‌ప్లస్ వాటరుకు దిక్కులేకుండా పోతున్నది. 2000 సంవత్సరం దగ్గరకు వస్తున్నది ఈ ముఖ్య మంత్రిగారు ఏమి చేస్తున్నారు? కనీసం చెన్నారెడ్డిగారు ఒక మీటింగు అయినా పెట్టారు. ఆ రోజు వీరేంద్రపాటిల్‌తో సర్‌ప్లస్ వాటరు గురించి మాట్లాడుతామని అన్నారు. ఈ రోజు తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌కు బంగారప్ప ససేమిరా ఒప్పుకోనని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ రోజు రేణిగుంట యూనిట్ ఏమైంది? కుప్పం సంగతి ఏమైంది?

11 00 ఉ. అదే విధంగా ఎంప్లాయీస్‌కు సంబంధించి డిస్పారిటీస్ ఉన్నాయి. ఈ రోజు రాయలసీమ ప్రాంతంలో మిగతా ప్రాంతాలకు చెందిన ఉద్యోగుల్ని పోస్టు చేస్తున్నారు. ఎంప్లాయీస్‌కు సంబంధించివున్న డిస్పారిటీస్‌ను పరిశీలించేందుకు శ్రీ ఎన్ టి. రామా రావుగారు వుండగా సుందరేశన్ కమిటీని నియమించారు. ఇదివరలో కొన్ని ఎనామలీస్‌ను సెటిల్మెంట్ చేయడం జరిగింది ఇంకా కొన్ని ఎనామలీస్‌గురించి ఆయన రిపోర్టు ఇచ్చారు. కాని ఈ ప్రభుత్వం వచ్చాక వాటి విషయంలో ఏమి చేస్తున్నారో చెప్పడంలేదు. ఈ రోజు ఇది బర్నింగ్ ప్రాబ్లంగా ఉంది. అదే విధంగా ఎస్ ఆర్.బి.సి.కి ఇచ్చిన డబ్బులు దుర్వి నియోగం అవుతున్నాయి. దానిగురించి పట్టించుకొనే నాథుడులేడు

Mr. Deputy Speaker:- Your speech is not according to the context. You can speak in the Budget Demands please.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు:- రాయలసీమను గురించి చెప్పనివ్వండి. ఈ సభలో గత ఐదేళ్ళగా రాయలసీమ సమస్యలగురించి ఎన్నో గంటలు చర్చించాం. ఎన్ టి. రామారావుగారి హయాంలో రాయలసీమ దత్తపుత్రుడు అని అక్కడ ఎన్నో స్కీమ్స్ ప్రవేశపెట్టారు. కాని కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక అక్కడ ఒక్క స్కీముకూడా అములుచేయడంలేదు. ఈ రోజున కాంగ్రెస్‌లోవున్న మంత్రులుగానీ, ఎం.ఎల్.ఏ.లు గానీ ఏం చేస్తున్నారు? వారు ఎందుకు పట్టించుకోవడంలేదు? రాయలసీమ గురించి వారు ఎందుకు పట్టించుకోవడంలేదు? నేను డిమాండ్ చేస్తున్నాను, ముఖ్యమంత్రిగారు వచ్చి మాకు ఎస్యూరెన్స్ ఇవ్వాలి. వారు ఎస్యూరెన్స్ ఇస్తేనే మేము ఒప్పుకొంటాం, వారిని రమ్మనమనండి. ఇది చాలా ఇంపార్టెంట్ మేటర్. నేటి ప్రధానమంత్రి నంద్యాలనుంచి

ఎన్నికయ్యారు. రాయలసీమవారికి ఈ రోజు పదవులకేమీ తక్కువలేదు. ప్రధానమంత్రి ఉన్నారు. అదే విధంగా కేంద్రమంత్రి ఉన్నారు. ఆరుమంది రాష్ట్ర మంత్రులు ఉన్నారు. కాని ఈ రోజు రాయలసీమగురించి మాట్లాడే నాథుడు ఒక్కడు కూడా లేడు. ఆ రోజు తొడలు చరచి, మైకు విరిచి, నిరాహారదీక్ష కూడా చేశారే! ఈ రోజు వారు ఏమయ్యారని ప్రశ్నిస్తున్నాను. రాయలసీమ పేరు చెప్పి పదవులు సంపాదించుకొన్నవారు ఈ రోజు రాయలసీమకు ద్రోహంచేస్తున్నారు. వారు రాయలసీమను గురించి పట్టించుకోవడంలేదు. ఇది చాలా దురదృష్టకరం. కనీసం వారు సభలో లేరు...

Mr. Deputy Speaker:- I am not allowing this and the Government will also take note of it.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- తెలంగాణా ఇష్యూవస్తే అన్ని పార్టీలవారు సపోర్ట్‌చేశారు. ఈ రోజు రాయలసీమ ఇష్యూవస్తే ఎందుకు పట్టించుకోవడంలేదు? ఎందుకు వారు ప్రభుత్వాన్ని నిలదీయడంలేదని అడుగుతున్నాను. తెలంగాణా ప్రజలలో, తెలంగాణా ఎం.ఎల్.ఏ.లలో వున్న చేవ రాయలసీమ ఎం.ఎల్.ఏ.లకు లేదా అని అడుగుతున్నాను.

Mr. Deputy Speaker:- I am discarding the mike given to Mr. Naidu.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ కె. విద్యాధరరావు, శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు, శ్రీ జి. నాగిరెడ్డి, శ్రీ కె. శివారెడ్డి, శ్రీ ఎన్.కె. రామకృష్ణారెడ్డి ప్రభృతులు ఒక్కుమ్మడిగా లేచి శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడుకు మైక్ ఇవ్వవలసిందిగా నినాదాలు చేశారు.)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మైక్ ఇవ్వండి.

(మైక్, మైక్ అని తెలుగుదేశం పక్షంనుంచి కేకలు)

Mr. Deputy Speaker:- I will allow, to Mr. Vidhyadhara Rao.

శ్రీ కె విద్యాధరరావు:- అధ్యక్షా, Unfortunate trends have been set in. బేక్‌వర్డ్ ఏరియా గురించి నెగ్లిజెన్స్ జరుగుతోంది కాబట్టి వారు ఒక ప్రత్యేకమైన బేక్‌వర్డ్ ఏరియాగురించి స్ట్రెస్‌చేసి చెపుతున్నారు. For that, the Government's attention has to be drawn. బడ్జెట్ ప్రజెంటేషన్ జరిగింది. రాయలసీమగురించి వేదికలమీద ప్రకటనలు ఇవ్వడం జరుగుతోంది కాని ఆచరణలో చూస్తే అందుకు భిన్నంగా ఉంది. బడ్జెట్‌చూస్తే రాయలసీమ టోటల్‌గా నెగ్లెక్ట్ చేయడం జరిగింది. As per the Bachawat Award we have to complete all our projects before 2000 A.D., But, టోటల్‌గా నెగ్లెక్ట్ చేయడం జరుగుతోంది కాబట్టి వారు ఆందోళనతో చెపుతున్నారు. Let him draw the attention of the Government.

మిస్టర్ స్పీకర్:- గంటలతరబడా అండీ?

శ్రీ కె. విద్యాధరరావు:- గత శాసనసభలో ఎంతో ఆందోళన చేశారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు అంత ఆందోళన కూడా ఇప్పుడు చేయాలంటారా?

శ్రీ కె. విద్యాధరరావు:- ఈవేళ రాయలసీమ ప్రస్తావన వస్తే హౌస్‌లోవున్న రాయలసీమకు చెందిన మంత్రులు బయటకు వెళ్ళిపోయారు. నాయుడుగారు ఆందోళనతో చెపుతున్నారు కాబట్టి విషయాలను ప్రభుత్వ దృష్టికి తేనివ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌కు నోటీసు ఇచ్చారు, సంవత్సరాలతరబడి పేరుకొన్న విషయాలకు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ప్రాపర్ ప్రొసీజర్ కాదు. It does not come under any rule. I have given him more than 10 to 15 minutes. So, it is not proper according to the rules. It is permissible when matters of more importance are discussed.

(తీవ్ర అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- ఈపాటికి అయిపొయ్యేది, మెన్షన్ చేయనివ్వండి.

Mr. Deputy Speaker:- He must complete within two minutes.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆయనకు కొద్ది వ్యవధి ఇవ్వండి, పూర్తిచేస్తారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రెండు నిమిషాల్లో కంక్లూడ్ చేయండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- తెలంగాణా ఇష్యూ వచ్చినప్పుడు ముఖ్య మంత్రిగారు వచ్చారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీకు టైం ఇచ్చినా తెలంగాణా, రాయలసీమ, సర్కార్ ఏమిటండీ? ఈ సభలో రీజినల్‌గా మాట్లాడడానికి సమయం కేటాయిస్తామా? సమస్యలనుబట్టి సమయం ఇస్తాం.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఇంతకుముందు సి.ఎం.గారు వచ్చి ఎస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది కాబట్టి ఇప్పుడు కూడా వారిని రప్పించి ఎస్యూరెన్స్ ఇవ్వమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- బడ్జెట్ డిస్కషన్‌లో డిస్కస్ చేయడానికి ఇది ప్రాపర్ సబ్జక్ట్‌లేదు. వేరే డిస్కస్ చేస్తామంటారా రూల్ 304 క్రింద నోటీసు ఇవ్వండి. ప్రభుత్వం కూడా వినాలి రిప్లయి ఇవ్వాలి అని అంటే, You have to come through a specific notice - It is only according to the rules and procedures.

("సి.ఎం. రావాలి, సి.ఎం. రావాలి" అని నినాదాలు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రూల్స్‌కు విరుద్ధంగా జబర్దస్తీ చేసినప్పుడల్లా సి.ఎం. వస్తాడా? It is only according to the rules pleased.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు.– ఇది ఇంపార్టెంట్ మేటర్· రాయలసీమ సమస్య ఇది· రెండు వేల సంవత్సరం నాటికి మనకు సర్ప్లస్ వాటర్‌ను వాడుకొనే హక్కులు పోతాయి· రాయలసీమ గురించి మాట్లాడుతుంటే ఈ రోజు మంత్రులు కామ్‌గా వున్నారు· ఆరోజున రాయలసీమ సమస్యగురించి మాట్లాడి వీరు మంత్రులు అయ్యారు, కాని ఈరోజు వారు నోరు మెదపడంలేదు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు (కుప్పం) – సి ఎం·ను రమ్మనండి, ఎడ్జర్న్ మెంట్ మోషన్ ఇస్తే రాడా ఏమిటండీ?

శ్రీ కె· విద్యాధరరావు:– నిన్న ఫార్చ్యూనేట్స్ ఆర్ అన్‌ఫార్చునేట్స్ – తెలంగాణాలోని బేక్‌వర్డ్ ఏరియాస్‌గురించి చర్చవచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు వచ్చి హుందాగా సమాధానం చెప్పారు· అదేవిధంగా ఈనాడు రాయలసీమ సమస్య వచ్చింది· ఎంతో గందర గోళం జరుగుతోంది; ఈనాడు ఎన్నో ప్రాజెక్టులకు చేయవలసిన ఎలాట్‌మెంట్‌ను కూడా నిలిపివేశారు: దానిగురించి ఆందోళనచెందుతూ గౌరవ సభ్యుడు ఈనాడు ఆ అంశాన్ని లేవదీయడం జరిగింది· ముఖ్యమంత్రిగారిని వచ్చి చెప్పమనండి· 8వ సభలో ఎంత గందరగోళం జరిగిందో మీకు తెలుసు, కాని ఈనాడు పదవులు వచ్చాక ఎవరూ ప్రస్తావించ కుండా ఉన్నారు· సభలో వున్నవారు కూడా బయటకు వెళ్ళిపోయారు, మేము అన్న తరువాత సభలోకి ఉరికివచ్చారు·

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– సమస్యను గురించి చర్చించాలి, న్యాయం జరగాలంటే నోటీసు ఇవ్వండి·

శ్రీ కె· విద్యాధరరావు:– ముఖ్యమంత్రిగారిని వచ్చి చెప్పమనండి, నిన్న వచ్చి చెప్పారు, ఒక కొత్త ప్రిసిడెంట్ క్రియేట్‌చేశారు·

మిష్టర్ స్పీకర్:– మీరు కేకలు వేసినప్పుడల్లా రారు, పద్ధతి ప్రకారం వస్తారు; ఇప్పుడు కేకలు వేస్తామని మీరు నోటీసు ఇచ్చారా? ఇది పద్ధతి కాదు·

**Mr. Deputy Speaker:- If you don't want the House to run, you please tell me rightly - we will vote it....**

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– వీరికి సమస్యలు అవసరంలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సమస్యలను చర్చించే పద్ధతి ఇదికాదు·

శ్రీ కె· విద్యాధరరావు:– గవర్నమెంట్ బెంచెస్ నుంచి రెయిజ్ చేస్తే సభను నడపడమా? ప్రతిపక్షాలనుంచి రెయిజ్‌చేస్తే సభను నడపకపోవడమా? ఏమిటి సర్ మేరు మాట్లాడేది? తెలంగాణాలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి మాట్లాడేందుకు ఈ సభలో అవకాశం కల్పించడం జరిగింది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరుకూడా రూల్ 304 క్రింద నోటీసు ఇవ్వండి, అవకాశం ఇస్తాను·

శ్రీ కె. విద్యాధరరావు:– ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌కు నోటీసు ఇచ్చాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడానికి ఈ సబ్జెక్టు ఫిట్‌కాదు. ఇటీజ్ ఫిట్ ఫర్ 304.

(అంతరాయము)

1.10 డా. వి. శివరామకృష్ణరావు (బద్వేల్).– ఇదిపద్ధతి కాదు. మేము కూడా రాయలసీమ నుంచి ఎన్నికైన శాసనసభ్యులము. మాకు కూడా అవకాశం యివ్వాలని కోరుకుంటున్నాం. అక్కడి వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చూస్తే అక్కడ వున్న పరిస్థితులు బాగాలేవు. అక్కడ ఏ ప్రాజెక్టు అయినా బాగున్నదని చెప్పడానికి నేను సిద్ధంగా లేను. అదే తరుణంలో ఒక విషయం గమనించాలి. ఈ శాసనసభ యొక్క కాలం – మనం దాన్ని సరైన పద్ధతిలో ఉపయోగించుకోవాలి. ఏదో పద్ధతిలో యీ కార్యక్రమాలను స్థంభింపచేసే కార్యక్రమం కాకుండా .....

(ఇంటరప్షన్)

దయచేసి రాయలసీమకు సంబంధించిన సమస్యలపైన ఆస్థానంలో కూర్చుని ఒక ప్రాతి పదిక మీద పూర్తిచర్చజరగడానికి టైమ్ కేటాయించాలని కోరుతున్నాను. తప్పకుండా యీ కార్యక్రమానికి, ఏ రూపంలోనైనా తీసుకోవాలి. ఆ ప్రాంతంలో పరిస్థితి బాగాలేదు. ఎస్యూరెన్సు యివ్వండి సరిపోతుంది.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, గౌరవనీయసభ్యులు యిప్పుడే చెప్పారు. కాలంచాలా విలువైందని – వారికి గుర్తుచేస్తున్నాను తమద్వారా కాలం చాలా విలువైందని– బచావత్ ఎవార్డు 2000 ఎ.డి. లోపల కృష్ణా వాటర్‌ను ఆంధ్రప్రదేశ్ వినియోగించుకోవాలని 2000 ఎ.డి. దాటితే ఒక్క ముక్క నీరు కూడా ముట్టకూడదనివున్నది. కాలాన్నిబట్టి అడుగుతున్నాను. ఆప్రాజెక్టు గురించి ఏమిచెప్పుతారు? ఎప్పుడుపూర్తిచేస్తారు? ప్రజలకు హామీ యివ్వవలసిన బాధ్యత వున్నదని సవినయంగా మనవి చేస్తున్నాను. అటువంటి ముఖ్యమైన సమస్యలను ప్రక్కన పెట్టి బిజినెస్ నడుపుకొంటామంటె అది సమంజసం కాదు. పూర్తిగా, రాయలసీమ ప్రజానీకానికి ద్రోహం చేసినవారం అవుతాము. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ద్రోహం చేసినట్లు అవుతుంది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంయొక్క సమస్య, రైతుల సమస్య, సామాన్య మానవుని సమస్య, గాలేరు, నగరిద్వారా 27 పట్టణాలకు త్రాగునీరు యిచ్చే అవకాశంవున్నది. ఈనాడు కాదంటారా చెప్పండి? అక్కడ ప్రజలుచస్తున్నారు. 'కాలం విలువైంది' అంటున్నారు. ఆ కాలం సంగతే అడుగుతున్నాను. 2000 ఎ.డి. తరువాత ఒక్క నిముషము, ఒక్క క్షణం నీరు తేగలరా అని అడుగుతున్నాను. కనీసం ముఖ్యమంత్రిగారు దీని ప్రాముఖ్యతను గుర్తించి వారు సభలో వుండాలి. ఈనాడు సభ ద్వారా ప్రజలకు హామీ యివ్వాలనికోరుచున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాయలసీమ సమస్యల ప్రాధాన్యతను ఎవరూ కాదనడం లేదు కానీ, చర్చించడానికి ఒక పద్ధతి అంటూ వుండాలి. ఎప్పుడు పడితేఅప్పుడు యిష్టం వచ్చినట్లు నిర్ణయం చేయడానికి లేదు. చర్చించి నిర్ణయం తీసుకోవాలి.

(తెలుగుదేశం గౌరవ సభ్యులు లేచి ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు)

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎడర్జన్‌మెంటు మోషన్ డిస్‌ఎలౌ అయింది. ఇతర పద్ధతులలోరావాలి. 304 ఇవ్వండి, ఏ పద్ధతిలో రావాలో తెలుసుకోండి. సభాసమయం ఎందుకు వృధా చేస్తారు?.....

డా. వి. శివరామకృష్ణారావు:- అధ్యక్షా.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సర్సైన పద్ధతిలో చర్చించాలి అప్పుడే ప్రభుత్వం నుంచి సరైన సమాధానం వస్తుంది. కేకలు వేస్తే కాదు. చర్చకు నోటీసు ఇవ్వండి? దానికి 304 గాని, షార్టు నోటీసుగానియివ్వండి, చర్చకు ఎలా చేస్తాము. ప్రభుత్వం రిప్లయి యిస్తుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్, మీరు చెప్పినదానికి ఒప్పుకుంటున్నాం సెపరేట్ డిస్కషన్ తీసుకోండి. మేము యిక్కడ రాజకీయాలు చేయాలని కాదు. రాయలసీమ సమస్యలు చాలా వున్నాయి. యీరోజు రాయలసీమలో త్రాగడానికి నీరు లేదు; పనులు స్థంభించిపోయాయి. అనంతపూర్ జిల్లా ఎంత వెనుకబడి వుందో - ఇది ఎడారి అయ్యే పరిస్థితి వున్నది. యీ సమస్యలు పెట్టుకుని, బడ్జెట్ ఎలొకెషన్స్ చాలా ఆందోళనకరంగా వున్నాయి. చాలా తక్కువగా వున్నది. గాలేరు, నగరికి డబ్బులు పెట్టామని, యీ బడ్జెట్‌లో పెట్టకుండా చేశారు. రేణిగుంట క్రూడ్‌ఆయిల్ పవర్ జనరేషన్‌కు రూ. 150 యిస్తామని, యీబడ్జెట్‌లో తీసేశారు. ద్రావిడ లాంగ్వేజ్ యూనివర్సిటీకి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిపీట్ చేస్తున్నారు - రామారావుగారు కూడా చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈనాడు తెలంగాణా సమస్యల గురించి ముఖ్య మంత్రిగారు హామీ యిచ్చారు. అవసరమైతే అక్కడి ఎం.ఎల్.ఏలతో మాట్లాడి న్యాయం చేస్తామని అన్నారు. అదేవిధంగా, గవర్నమెంటుతోకోరేది ఏమిటంటె, రాయలసీమ గురించి మాట్లాడాలి. యీ హౌసులో ప్రత్యేక సమయాన్ని కేటాయించి, మొత్తం సమస్యలను పరిష్కారం చేయాలి. ప్రజల్లో అపోహలు వస్తాయి. రాష్ట్రసమగ్రతకు మంచిది కాదు. దయచేసి రాయలసీమ సమస్యలకు చర్చకు అనుమతి యివ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తగిననోటీసు యివ్వండి? తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నోటీసు యిస్తాము. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము. కాబట్టి యీ సమస్య వచ్చింది.

డా.ఎం.వి. మైసూరారెడ్డి:- రాయలసీమ సమస్యలగురించి, రాయలసీమ ప్రాంతం గురించి వారికంటె కూడా మాకు ఆవేదన వున్నది. పరిష్కారం చేయాలనే తపన కూడా వున్నది.

(ఇంటరప్షన్స్)

7 సంవత్సరాలు చూశామండి, మిమ్మల్ని కూడా చూశాం. మీరు ఏమీ చేసింది కూడా చెపుతాము. మీలాగా ఆవేశంగా మాట్లాడాలని కాదు. మీకంటే కూడా మాకు ఎక్కువ తపన వున్నది.

(ఇంటరప్షన్స్)

యీ సమస్యపట్ల నోటీసు యివ్వమనండి? చర్చించడానికి సిద్ధంగా వున్నాం. సమయం కేటాయించి, తప్పకుండా చర్చిస్తాము.

శ్రీ ఇ. తిరుపతి నాయుడు (కనిగిరి):- రాయలసీమకు బడ్జెట్ ఎలొకేషన్ కంటె ముందు కొన్ని పరిస్థితులు, సమస్యల గురించి మాట్లాడాలి. యీ బడ్జెట్ డిస్కషన్‌లో కూడా దానికంటె ముందు కొంత సమయం కేటాయించి వారికి అవకాశం కలుగచేయాలని కోరుతున్నాను. ప్రతి వ్యక్తికి, అక్కడినుంచి వచ్చిన వారికి ఎంతో ఆందోళన వుంటుంది. యీ సభాముఖంగా తెలియచేయడానికి అవకాశం కలుగచేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- తెలంగాణా అంటున్నారు; రాయలసీమ అంటున్నారు. ఆంధ్ర పరిస్థితికూడా అట్లాగే వుంది. ఆంధ్రలో కూడా ఆకలి చావులున్నాయి. ఆంధ్రలో కూడా మంచినీరు లేదు.

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం గౌరవ సభ్యులు మాట్లాడసాగారు)

శ్రీ పి. శివారెడ్డి:- యిట్ యీజ్ షేమ్‌ఫుల్ ఆన్ ది పార్ట్ ఆఫ్ ది మినిష్టర్. ఆయన రాజీనామా సమర్పించి చర్చించాలి..

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:- ఇప్పుడే మీరు చూశారు - గౌరవమంత్రివర్యులు చెప్పారు. ఆంధ్రప్రాంతానికి అన్యాయం జరుగుతుందని. రాయలసీమవారు అన్నారు; తెలంగాణా అన్నారు; ఆంధ్రకు ఏమీ జరగడంలేదన్నారు. దీన్నిబట్టి స్పష్టంగా అర్థమవుతోంది - మొన్న మీరు ఆమోదంచేసి బడ్జెట్ మంత్రులకు తెలియకుండా మనిషూసినట్లు బడ్జెట్ ఎలొకేషన్ చేశారు. అందుకు మంత్రిగారు అంగీకరించారు. The Hon'ble Minister himself, has stated that injustice has been done to Andhra Area. I want a firm ruling from the Chair whether he is fit to continue in the Cabinet for even a second. I want a ruling from you ఆంధ్రప్రాంతానికి అన్యాయం జరిగిందని మంత్రిగారు చెప్పారు. ఆయన కేబినెట్‌లో వున్నారు. అది కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ. బడ్జెట్ క్యాబినెట్‌లో అప్రూవ్ అయింది. ఆయనకు అన్నీ తెలిసివుండే ఆ మాట మాట్లాడారంటే అర్థం ఏమిటి? మీరు రూలింగ్ యివ్వండి.

(ఇంటరప్షన్స్)

క్రీడలు, యువజనుల శాఖమంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):- అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అనుమతి యివ్వండి. Let me clarify...

(ఇంటరప్షన్స్)

Sri T. Seetharam:- Dismiss him from the Cabinet..

(ఇంటరప్షన్స్)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అధ్యక్షా, ఒక్క నిముషం అనుమతి యివ్వండి. తెలంగాణా, రాయలసీమల మధ్యలో ఆంధ్రకు అన్యాయం జరుగుకుండా చూడండి అని మాత్రమే అన్నాను. ఆంధ్రకు కూడా అన్యాయం జరిగింది అని అనలేదు. నన్ను క్లారిఫై చేయనీయండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– న్యాయం కోసం మంత్రులు అయినప్పటికీ రిప్రజెంట్ చేయవచ్చు. అనుకున్నంతమేరకు న్యాయం చేయలేకపోతున్నాము. అంతమాత్రాన గలభా చేనికి? ఆంధ్రకు కూడా చేయలేకపోతున్నాము.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:– అధ్యక్షా, మేము మా కష్టాలు రాయలసీమ ప్రాంతం కష్టాలు చెప్పుకుంటున్నాము. సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తేవాలనే వుద్దేశంతో చెబుతున్నామే తప్ప వేరే వుద్దేశంతో కాదు. అటునుండి, ఇటునుండి కూడా ఎదుర్కొంటున్న కష్టాలను గురించి మాట్లాడవలసివుంది. ఆయన మంత్రిగా వుండి.... He has no collective responsibilities.

(ప్రతిపక్షాల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు)

Will it not lead to complications? అది పద్ధతికాదు అధ్యక్షా, ఏ ప్రాంతం సమస్య వచ్చినప్పుడు ఆ ప్రాంతం గురించి మాట్లాడవచ్చు. ఒక విషయం గురించి చర్చ జరుగుతున్నప్పుడు మరొక విషయం గురించి మాట్లాడడం ఎందుకు? తెలంగాణా విషయం మేము మాట్లాడలేదు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి, సమస్యల పరిష్కారానికి గాను సభ వుంది. వాళ్ళు మాట్లాడారు కాబట్టి మేము మాట్లాడతాము అనడం సబబుకాదు. అనవసరమైన డిస్కషన్స్ కొరకా హౌస్ వున్నది?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, జీరో అవర్‌లో సభ్యులు సమస్యల ప్రస్తావన చేస్తారు. మేము నోట్ చేసుకుంటాము. దాని గురించి ఎప్పుడు ఏది చెప్పాలో అది చెబుతాము. అలా కాకుండా సభలో చర్చ జరగాలి అనుకుంటే ప్రత్యామ్నాయంగా వేరే రూల్సు వున్నాయి.

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస):– మోషన్ డిఫ్ఎలొ చేశారు సర్.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఒక విషయంలో ఒక్కొక్కరు లేచి మాట్లాడడం పద్ధతి ఇంతమంది లేచి మాట్లాడడం పద్ధతి కాదు. వారి మీద కంట్రోల్ వుందా?

(ఇంటరప్షన్స్)

జీరో అవర్‌లో ప్రతి పార్టీవారు చెప్పవలసింది చెప్పారు. దీన్ని క్లోజ్‌చేసి రెగ్యులర్ బిజినెస్ చేపట్టవలసిందిగా తమరికి మనవి చేస్తున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– రెగ్యులర్ బిజినెస్‌కు వెళ్ళే లోపల లేచారు. I will go to next item.

Sri N.T. Rama Rao:- I am going to talk about private medical colleges.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ విషయం వొదిలిపెట్టరా? ఇప్పటికే సఫిషియెంట్ డిస్కషన్ జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, లేటెస్టు డెవలప్‌మెంట్స్ వొచ్చాయి. శ్రీ నర్సింహులుగారు కూడా చెప్పారు. మంత్రిగారు ఒకటి చెప్పారు. హైకోర్టు ఎడ్వకేట్ జనరల్‌గారు వేరేగా చెప్పారు

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ టాపిక్ ఇంతటితో వొదిలివేయండి ఇప్పటికే ఈ టాపిక్‌మీద చాలా టైమ్ స్పెండ్ చేయడం జరిగింది. I do not allow. Lot of time was wasted on that subject.

శ్రీ యన్ టి. రామారావు:- అధ్యక్షా, మొన్న నాయంత్రం, హౌస్‌ను అధాటుగా ఎడ్జర్న్ చేశారు, పరిష్కారం చేయకుండా. నిన్న అదే విధంగా ఎడ్జర్న్‌చేసి వెళ్ళారు. ఈనాడు చూస్తూ వుంటే, ప్రభుత్వం యొక్క ద్వంద్వ విధానం అర్థం అవుతూ వుంది. మాకు పూర్తిగా అనుమానం వస్తోంది. ఇక్కడ మాట్లాడే పద్ధతివేరు. చేసే పద్ధతి వేరు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- సభలో మరలా ఈ టాపిక్ ఎత్తడం న్యాయం కాదు. ప్రతి సబ్జెక్టుకు యింపార్టెన్స్ వుంటుంది. Every subject in the agenda is of vital importance, more so Budget discussion. We are wasting time every day on Medical Colleges. Kindly co-operate. Let us go to business.

శ్రీ ఎన్ టి. రామారావు:- పవిత్రమైనటువంటి కాన్‌స్టిట్యూషన్‌నే వయొలేట్ చేస్తున్నారు. ఎలా కూర్చోమంటారు? మీరు దయచేసి వినండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- రామారావుగారూ, దయచేసి కూర్చోండి. ఇప్పుడు 304 తీసుకుందాము.

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 11-27 a.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 12-10 గం.లకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

## ప్రకటనలు

Sri Mohd. Rajab Ali:- Speaker, Sir.

Mr. Speaker:- Please wait. I have to announce one thing. I will hear you later.

The notices under 304 and 74 are postponed. All papers and reports are deemed to have been laid on the Table of the House.

## సభాసమక్షములో వుంచిన పత్రములు

PAPERS LAID :-

A copy of:-

(1) Andhra Pradesh (Protection of Trees and Timber in Public Premises) Rules, 1989 issued in G.O.Ms.No. 129, E.F.E.S. & T. (For-III) Department, dated 30-3-1991, as required under sub-section (3) of Section 68 of the Andhra Pradesh Forests Act, 1967.

(2) Andhra Pradesh Advocates' Welfare Fund Rules, 1989 issued in G.O.Ms.No. 27, Law, dated 3-2-1992, as required under Section 26(1) of the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987.

## అర్జీల సమితి నివేదిక సమర్పణ

Report of the Committee on Petitions of Ninth Legislative Assembly.

## వివరణ నిమిత్తం కోరిన అంశం
## రాష్ట్రంలో ప్రైవేటువైద్య, దంతవైద్య కళాశాలలను
## మంజూరుచేయుట గురించి.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:- అధ్యక్షా, ఒక్క విషయం. మీరు రెండు, మూడు గంటలు సభను ఎడ్జర్న్ చెయ్యండి ఫరవాలేదు కానీ సాంప్రదాయాన్ని మాత్రం వదలకుండా ఉంటే మంచిది.

మిష్టర్ స్పీకర్:- బడ్జెట్ డిస్కషన్, .....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, తమ దృష్టికి ఇందాక ఈ అభిప్రాయం తీసుకురావడం జరిగింది. మొన్న అబ్రప్ట్‌గా ఎడ్జర్న్ చేశారు. నిన్న కూడా పరిష్కారం లేకుండా అబ్రప్ట్‌గా ఎడ్జర్న్ చేశారు. ఈనాడు కూడా టీ బ్రేక్ అని వదలి వెళ్ళిపోయారు. అంగీకరించాము. ఈ రోజున మెడికల్ కాలేజీస్ ప్రయివెటైజేషన్ విషయంలో ఏ విధంగా ద్వంద వైఖరి ఈ ప్రభుత్వం అవలంభిస్తున్నదో మీరయినా గమనించాలని కోరుతున్నాను. ఇక్కడ చెప్పేదొకటి, అక్కడ కోర్టులలో వారు అభిప్రాయం చెప్పేదొకటి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. రాంబాబు (రేపల్లె):- అధ్యక్షా, ....

(తెలుగుదేశంపార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ ఎన్.టి. రామారావు:— ఈనాడు ప్రభుత్వ ప్రతినిధిగా హైకోర్టులో వ్యవహరిస్తున్న అడ్వకేటు జనరల్ చాలా క్లియర్‌గా చెప్పారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించము, మెరిట్ పాటించము అని పాటించవలసిన అవసరంలేదని, ప్రయివేట్ కాలేజీలలో లేదు, లేదు, లేదు అని అన్నారు. ఇక్కడేమో ఆలోచిస్తాము అని అంటున్నారు. ఈ రెండూ పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. నేను ప్రెస్‌లో వచ్చింది చదువుతాను. దయచేసి వినండి.

మిస్టర్ స్పీకర్:— దీనిమీద మీరు నోటీసు ఇచ్చారా? ఇవ్వలేదు కదా?

శ్రీ ఎన్.టి. రామారావు:— ప్రెస్‌లో వచ్చిన విషయానికి సంబంధించి మీవద్దకు సమాచారం పంపుతాను.

(సభాపతికి పత్రాలు పంపడం జరిగింది)

మెరిట్ గమనించలేదు. గమనించే అవసరం లేదని ప్రయివేటు యాజమాన్యం తరఫున వకాల్తా పుచ్చుకుని మాట్లాడారు. దీనిని బట్టి తెలుస్తోంది ప్రభుత్వం పూర్తిగా ప్రయివేటు కళాశాలలకు అమ్ముడు పోయిందని.

మిస్టర్ స్పీకర్:— నేను మీకు అవకాశం ఇవ్వడం లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:— బడుగు వర్గాలకు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ సదుపాయం కల్పించారు. పార్లమెంటులోనే మొట్టమొదట 10 సంవత్సరాలకు అని రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానం ప్రవేశ పెట్టారు. అది ప్రస్తుతం అమలులో ఉంది. ఈ రోజు ఆ విధంగా కాదు అని అంటున్నారు.

మిస్టర్ స్పీకర్:— నోటీసు ఇచ్చారా? సిద్ధాంతపరంగా నడవాలని మీరే అంటున్నారు. ఇప్పుడే కదా రజాబ్ అలీగారు కూడా చెప్పింది.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):— వారు చెప్పింది అది కాదు. అడగండి.

మిస్టర్ స్పీకర్:— ఏదయినా కానీ బి.ఎ.సి. ప్రకారం అనుకున్నట్లుగా నడుపుతున్నామా? ఆలోచించండి. వారు చెప్పినా, వీరు చెప్పినా సిద్ధాంతపరంగా మాత్రం నడవడం లేదు. మీకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం కాదు. నోటీసు ఇవ్వండి. ఎన్నో రూపాలున్నాయి. సబ్జెక్ట్ డీవియేట్‌చేసి మాట్లాడవద్దు. మిగతా బిజినెస్ నడవాలి. దానికి ఇబ్బంది రాకూడదు.

శ్రీ ఎన్.టి. రామారావు:— ఏ విధంగా ఇదంతా అనుమానాస్పదంగా జరుగుతోందో మీకు తెలుసు. ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్ట్స్ పెట్టమంటే, పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? అనుమానం ఎందుకు? భయమెందుకు? ఎందుకు పారిపోతున్నారు? ఎందుకు రిపోర్టు పెట్టరు? ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? ప్రస్తావన వచ్చింది కనుక హౌస్ ప్రాపర్టీ అవుతుంది.

మిస్టర్ స్పీకర్:— ఈ సబ్జెక్ట్ నిన్ననే అయిపోయింది. ఎర్రన్నాయుడుగారూ బడ్జెట్‌పై మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు:- అయిపోలేదు. అయితే నిలబడేవాడిని కాను. మొన్న, నిన్నా కూడా ఎడ్జర్న్ చేశారు. గతిలేక వెళ్ళిపోయారు ఈ రోజు కూడా టీ బ్రేక్ అని ఆపేశారు. ప్రజాస్వామ్యానికి ఈ రాష్ట్రంలో గతి లేదా?

శ్రీ కె. ఎర్రన్నాయుడు - అధ్యక్షా, 1992-93 బడ్జెట్... .

(ఇంటరప్షన్స్)

శ్రీ పి అశోకగజపతి రాజు.- ఏమిటండీ ఇది?

శ్రీ బి. వెంకటేశ్వరరావు.- ఆయన మాట్లాడడానికి వీలులేదు, కూర్చోమనండి

(ఇంటరప్షన్స్)

(ప్రతిపక్షాలకు చెందిన పలువురు గౌరవ సభ్యులు తమ స్థానాలలో లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు)

మిస్టర్ స్పీకర్:- అందరూ కూర్చోండి. ఇదేం అలవాటు? ఇట్లా అయితే లాభం లేదు. నేను ముందే చెప్పాను.

శ్రీ పి నాగేశ్వరరావు:- అధ్యక్షా,.....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- వినండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- ఏం వినాలండీ? మీరు సీనియర్‌ని కదా అని అనుకుంటున్నారా? ఏమిటిది?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ప్రతిపక్షాల తరఫున రామారావుగారు అడిగినా, మేము అడిగినా, మా సోదరులు ఎవరు అడిగినా ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు మీ ముందు పెట్టమని అడిగాము. అడగడానికి మాకు హక్కు ఉంది. కాదనడానికి వారికి కూడా హక్కు ఉంది. ఏమి రహస్యం ఉందో? బయటపెడితే ఏమి వస్తుందో? వారికి ఏమి అడ్వాంటేజో, మాకేమి అడ్వాంటేజో అన్నది ప్రజలు చూస్తున్నారు. ఎవ్రీ థింగ్ ఈజ్ ఇన్ బ్లాక్ అండ్ వైట్. ఎగ్జైన్ అండ్ ఎగ్జైన్ రిపీటెడ్‌గా అడుగుతున్నాము. మీ దగ్గర కానీ, మా దగ్గర కానీ పెడితే అది చూస్తామని చెప్పాము.

మిస్టర్ స్పీకర్:- సమాధానం వచ్చింది. అది పెట్టమనీ. మళ్ళీ ఆ సబ్జెక్టు ఎందుకు తీసుకు వస్తున్నారు?

శ్రీ పి. నాగేశ్వరరావు - రోశయ్యగారిని మరొకసారి రిక్వెస్టు చేస్తున్నాము. చెప్పమనండి.

మిష్టర్ స్పీకర్:- మరొకసారి మీరు మాట్లాడితే రోశయ్యగారు చెబుతారు. చెప్పడానికి ఏముంది?

(అంతరాయం)

అది కాదండి రిజర్వేషన్ సబ్జక్టు ఇక్కడ రాలేదు

శ్రీ కె. విద్యాధరరావు:- సర్. ఐ వుడ్ లైక్ టు డ్రా యువర్ అటెన్షన్.

మిష్టర్ స్పీకర్:- వీళ్ళంతా కూడా అపోజిషన్ మెంబర్సే అసెంబ్లీకి. వారిని కూడా మాట్లాడనివ్వండి

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- మరొకసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. మీరు కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటామన్నారు. మాకు అభ్యంతరం లేదు. మేము కోరేది ఒక్కటే. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టుకీ, దీనికీ సంబంధంలేదు. దయచేసి మీ ముందు ఆ రిపోర్టు పెడితే ఏ అనుమానాలు రాకుండా ఉంటాయి. ప్రభుత్వానికి ఉపయోగం. మీకే మంచిది. మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రిపోర్టు మీ ఛాంబర్‌లో పెట్టమనండి. లేదా, టేబిల్‌మీద పెట్టమనండి. మరొకసారి ప్రభుత్వంతో సమాధానం ఇప్పించండి.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- అధ్యక్షా, బడ్జెటు మీద చర్చ ప్రారంభం కావాలి. నా ఒపీనియన్ - హౌట్ ప్రిజుడీస్ టు ఎనీ పార్టీ సర్. మా పార్టీపరంగా మేము చాలా స్పష్టంగా చెప్పాము. ఇవ్వాళ ఈ చట్టంలో లోపాలున్నాయి. ఒకవేళ రిజర్వేషన్స్‌చేసే పక్షంలో ఈ చట్టాన్ని అమలుచేసే పక్షంలో, సుప్రీంకోర్టు, హైకోర్టులో ఉన్నప్పటికీ కూడా ఆ 50 శాతం కోటాలో ఉన్న రూలాఫ్ రిజర్వేషన్ కానివ్వండి, క్యాపిటేషన్ ఫీజు కానివ్వండి అన్ని పార్టీలు మాట్లాడాయి. మేము చెప్పాము. మా లైన్ వేరే ఉంది. సోదరులు చాలామంది స్పష్టంగా చెప్పారు. టి.డి.పి మెయిన్ అపోజిషన్ పార్టీ. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి క్యాపిటేషన్ ఫీ పెట్టవలసిన అవసరంలేదు. ప్రైవేటైజేషన్ లేదని చాలా స్పష్టంగా చెప్పారు. ఇవ్వాళ ఈ చట్టం కోర్టులో ఛాలెంజ్ చేయబడింది. అందులో ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ఒక భాగం మాత్రమే. కోర్టులు చట్టాలు ఉంచుతాయా, తీసి వేస్తాయా అన్నది అది వేరే సమస్య. ఇందులో ఒక భాగం మాత్రమే ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు. చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారు టి.డి.పి. సోదరులంతా. దానితోబాటు ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు అన్నది కేవలం ఎక్స్‌పోజ్ అయితే ఇంకా ఎన్నో కాలేజీలకు ఇచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ వీళ్ళకు ఇవ్వకుండా కొంతమందికే ఇచ్చారని only to fix the responsibility on the Minister or the Ministers or the Chief Minister... ఉపయోగపడుతుంది. This is the reason we are demanding for that Report. అది పెట్టడానికి సిద్ధంగాలేమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. రోశయ్యగారు అన్నారు. ఖచ్చితంగా పెట్టి తీరాలి లేకపోతే భేతాళ కథలో జరిగినట్లు జరుగుతుందని శాసించే పద్ధతిలో లేము.

మిష్టర్ స్పీకర్:- మళ్ళీ చెప్పే అవసరంలేదు.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- మళ్లీ ఇదే ఆన్సర్ చెబితే డిమాండ్ చేస్తున్నాము· ఈ బడ్జెటు మీద ఖచ్చితంగా చర్చ జరగకపోతే ప్రజలలో చాలా దురభిప్రాయం ఒకటి వస్తుంది· మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యంమీద నమ్మకంపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి· ఖచ్చితంగా జవాబు కావాలి·

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- బడ్జెటు ప్రారంభించండి

శ్రీ జె·కె రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, బడ్జెటుమీద చర్చ 3 రోజులుగా నడుపుకోలేక పోతున్నాము· ఈ చర్చను ఇంతటితో ఆపండి· కాలేజీల విషయం మొన్ననే అయిపోయింది· బడ్జెటుమీద చర్చ ప్రారంభించండి·

మిస్టర్ స్పీకర్:- బడ్జెటు మీద చర్చ ప్రారంభమయి డిస్కషన్ జరుగుతోంది·

శ్రీ ఎం· ఓంకార్:- అధ్యక్షా, బాధతో ఒక విషయం చెప్పవలసి వస్తున్నది· ఈ సమస్యమీద ఆల్‌రెడీ మా పార్టీ అభిప్రాయం ఏమిటన్నది ఇదివరకే స్పష్టంగా చెప్పడం జరిగింది· ఇదివరకు కాంగ్రెసు పార్టీవారు ఈ వైపున ఉన్నప్పుడు కూడా చేసిన సందర్భంలో అన్నాము· అయ్యా రేపు మీరు అధికారానికి వస్తే ఇదే అనుభవించవలసి ఉంటుంది అన్నాము ఇప్పటి పరిస్థితి కూడా రేపు వీరు అధికారానికి వస్తే వారు అనుభవించవలసి ఉంటుంది మళ్లీ· ఏదయినా తెగేదాకా లాగడం మంచిది కాదు· తగినంతగా ఎక్స్‌పోజ్ చేయడం జరిగింది· అనేక రకాల ఫారమ్స్ మనకు ఉన్నాయి· ఏదో ఒక ఫారమ్ అడాప్ట్ చేసుకుని ఈ సమస్యను ఇంతటితో అంతంచేస్తే మంచిది· వాకౌటా ఏమిటన్నది వేరే ఉంది· నేను చెప్పలేను· మొత్తంమీద సమస్య మాత్రం ఇంతటితో ఆపేసి చర్చ జరపడం మంచిది·

(అంతరాయం)

శ్రీ పి· నాగేశ్వరరావు:- వారితో సమాధానం చెప్పించండి మేము తరువాత మళ్లీ అడుగుతాము·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య:- అధ్యక్షా, నేను ఒక ప్రశ్న మీకే వేస్తున్నాను· రూలు 297 చూడండి· దానిమీద మీ రూలింగు అడుగుతున్నాను· The Rule 297 reads like this: "If in answer to a question or during debate a Minister discloses the advice or opinion given to him by any office of the Government or by any other person or authority he shall ordinarily lay the relevant document or parts of document containing that opinion or advice or a summary thereof on the Table."

Mr. Speaker:- There is the other Section you must see 'If the Government comes forward...'

(Interruptions)

There is no point of order. I have given my ruling.

(Interruptions)

Sri K. Rosaiah, Hon. Minister to speak.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరు ఆదేశించారు కాబట్టి నేను జవాబు చెప్పేదానికి ఉద్యుక్తుడ్ని అవుతున్నాను. కానీ లేకపోతే నేను క్రొత్తగా మాట్లాడవలసింది కానీ, జవాబు చెప్పవలసింది కానీ ఏమీ లేదు మరలా రిపీట్ చేస్తున్నాను. బహుశా నేను రిపీట్ చేసింది వారికి ఇష్టం లేకపోయినా కూడా తప్పదు. కోర్టులో ఆర్గ్యుమెంట్సు జరుగుతున్న ఈ తరుణంలో ఈ ఇస్యూకి సంబంధించి ఏ పేసాఫ్ పేపర్ని కూడా నేను ఇక్కడకు తీసుకు వచ్చి ఇచ్చేదానికి కానీ శాసనసభలో పెట్టేదానికి కానీ తయారుగా లేను. గౌరవనీయులు పెద్దలు వెంకటేశ్వరరావుగారు అటు కూర్చున్నప్పటికీ కూడా మా బాగుపట్ల, మేము అభివృద్ధి చెందడంపట్ల వారికి ఉన్న ఆవేదనకు, ఆలోచనకు నా ధన్యవాదాలు. వారు చెప్పారు. అయ్యా మేము చెప్పేది మీ బాగుకోసమే అన్నారు. అందుకని పెద్దవారు కాబట్టి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈనాడు కోర్టులో ఏమి జరుగుతున్నదీ పత్రికలలో చూచి గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు కానీ మరొకరు కానీ వాదించనక్కరలేదు. గవర్నమెంటుచేసిన డెసిషన్ మీద ఇవ్వాళ వాదన కోర్టులో జరుగుతున్నది. ఆ డెసిషన్ ఎలా ఉన్నదో అడ్వకేటు జనరల్‌గారు ఆ డెసిషన్‌కు అనుగుణంగా, ఆ డెసిషన్‌ను సమర్థించుకుంటూ వస్తాడు తప్ప ఆ డెసిషన్‌కు భిన్నంగా, ఆ డెసిషన్ ప్రక్కనపెట్టి మరొకరకమయిన వాదన చేయరు. అధ్యక్షా, తమరు రికార్డులు కూడా పరిశీలించండి. మొన్న కూడ రిపీటెడ్‌గా చెప్పాను ఫైనల్‌గా ఏదయితే నిర్ణయం వస్తుందో ఆ నిర్ణయాన్ని అమలుచేసే దానికి ఈ ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. గౌరవనీయులు అనేకమంది సూచనలు చేసారు. యాజమాన్యం కోటాలో ఉన్న దానిలో కూడా రిజర్వేషన్స్ అమలు చేయండి అని నర్సింలుగారు చెప్పారు. దానిలో కూడా మెరిట్ చేయమని ఇంకెందరో చెప్పారు. ఏదయినా సుప్రీంకోర్టు అంతిమ నిర్ణయం వచ్చిన తరువాత ప్రభుత్వం ఈ ఆలోచనలు అన్ని దగ్గర పెట్టుకుని, సుప్రీంకోర్టు తీర్పు దగ్గర పెట్టుకుని ఆలోచన చేయగలుగుతుంది తప్ప కోర్టులో వ్యవహారం ఉన్నప్పుడు కమిట్ చేయడానికీ, భిన్నమయినది ఏమి చెప్పడానికీ నాకు సాధ్యం కాదని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

12.30 ను. శ్రీ ఎన్.టి.రామారావు:- గౌరవనీయ మంత్రివర్యులు రోశయ్యగారు నా సంగతి ప్రస్తావించారు. కోర్టులో ఏ విధంగా జరుగుతుందో అక్కడ వినే వాళ్ళకు తెలుసు. ప్రభుత్వం ఇక్కడ చెబుతున్న విధానం ఒకటి, అక్కడ చేస్తున్నది ఒకటి. రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటిస్తామని ఇక్కడ చెప్పడం, అక్కడ ఏమో రూల్ ఆఫ్ రిజర్వేషన్ కానీ, మెరిట్ కానీ ఏమీ కన్సిడరేషన్ చూపవలసిన అవసరం లేదని ప్రయివేట్ కాలేజీలలో చెప్పడం జరుగుతున్నది. ఇది కేవలం ప్రజలను మోసం చేయడమేనని మనవిచేస్తున్నాను. ఇప్పుడు సుప్రీంకోర్టువారు ఇచ్చే తీర్పును గౌరవిస్తాము అన్నారు.

(అధికార పక్షం నుంచి అభ్యంతరాలు)

మిష్టర్ స్పీకర్:- ట్రెజరీ బెంచెస్‌కు నేను సలహా ఇస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- అసలు విషయం మరచిపోతున్నారు మేము ఎక్స్‌పర్ట్ రిపోర్ట్ అడిగాము. We asked about the expert Committee report but not the court proceedings. Whether they are going on that. That is the point but not the court decision.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మేము పదే, పదే మా విజ్ఞప్తిని ప్రభుత్వానికి తెలిపాము. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్ట్ ఇక్కడ పెట్టడంవలన సబ్‌జుడీస్ కాదని చెప్పాము. సరే, వారి వాదనలు వారికి వున్నాయి. మా అభిప్రాయం మాకు స్పష్టంగా వున్నది. ఈ ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు బయటపెడితే వారి బండారం బయటపడుతుందని భయపడుతున్నట్లు కనిపిస్తున్నది.

(ప్రతిపక్షం నుండి హర్షధ్వానాలు)

ఏమయినా మేము మూడు రోజులపాటు మా ఆవేదన తెలియపరచడానికి తప్ప ఈ హౌస్‌ను, తమరిని అగౌరవపరచడానికి కాదు. మా ఆవేదనను తెలియపరచడానికి మేము ఈ పద్ధతిని అవలంభించవలసి వచ్చింది. అయినా సరే ఈ ప్రభుత్వం మొండిది, బండది, కళ్లు, చెవులు, నోరు లేనిదని వారి పార్టీ నాయకులే చెబుతున్నారు సమాధానం చెప్పే దశలో వారు లేరు. వారి సమాధానమే వారు చెప్పుకోలేని దశలో ఇక మాకు సమాధానం చెబుతారని మేము అనుకోవడంలేదు. కానీ ఇప్పుడు అంటున్నారు ప్రజా సమస్య చాలా వున్నాయి, అవన్నీ చర్చించకుండా దీనినే పట్టుకున్నారని అంటున్నారు. వారికి ప్రజా సమస్యల మీద శ్రద్ధ వున్నదనే అభిప్రాయం వున్నది. అంతకంటే మాకు ఎక్కువ శ్రద్ధ వున్నది. వారు ధర్మవరంలో, లేకపోతే చిత్తూరులో మహిళల మీద జరుగుతున్న దౌర్జన్యాలమీద, ఇతర శాంతి భద్రతలమీద, లేకపోతే ప్రాజెక్టులమీద, భూసంస్కరణల మీద, వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలమీద చర్చించవలసిన అవసరం వున్నదని మేము కూడా భావిస్తున్నాం. ఈ హౌస్ సమయాన్ని దుర్వినియోగం చేయాలనే అభిప్రాయం మాకు లేదు. కానీ ప్రభుత్వం యొక్క మొండి వైఖరికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఐ. పార్టీ గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, కోర్టు తీర్పుకు, దీనికి ఏమీ సబ్‌జుడీస్ కాదు. వారి దగ్గర ఏ లోపం లేకపోయినట్లయితే - మెరిట్, డీ మెరిట్ ఆలోచించి సిఫారస్ చేయడం కోసం మేము ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేశాము అని చెప్పారు ఆ మేరకు స్పీకర్‌గారి సమక్షంలో వుంచమని పదే, పదే చెప్పాము 'చెవిటివాడి ముందు శంఖం వూదినట్లుగా' వున్నది తప్ప దాని గురించి మాట చెప్పేవారు లేరు. ఇవాళ ప్రభుత్వంయొక్క లక్షణం 'ఇల్లాలి లక్షణం ఇల్లు' చెబుతుందన్నట్లు ప్రభుత్వ లక్షణం చాలా స్పష్టంగా చెబుతున్నది. అడ్వకేట్ జనరల్ ఇవాళ కోర్టుకు వెళ్లి రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించవలసిన

అవసరంలేదని చాలా స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలు వున్నా చాలా స్పష్టంగా చెప్పారు. కాబట్టి ప్రభుత్వం యొక్క మొండి వైఖరికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఐ (ఎం) పార్టీ గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ).– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. రిజర్వేషన్ విషయం కూడా పరిశీలించబడిందని మంత్రిగారు ఇప్పుడు చెప్పారు అయితే అడ్వకేట్ జనరల్‌గారు దీనికి విరుద్ధంగా కోర్టులో చెప్పారు. రిజర్వేషన్ దానిలో మరి ప్రభుత్వ పాలసీ ఏమిటి? రిజర్వేషన్స్ విషయం తీర్పు అయిన తరువాత పరిశీలించే బదులు ముందుగా పరిశీలిస్తే తప్పు.

(తెలుగుదేశంపార్టీ నుంచి చప్పట్లు, షేమ్, షేమ్ అనే కేకలు)

మిష్టర్ స్పీకర్.– ఇది ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డర్?

శ్రీ ఎం ఓంకార్:– అధ్యక్షా, ఈ సమస్య పైన మా పార్టీ అభిప్రాయం నిర్దిష్టంగా చెప్పాము. అలాగే రిజర్వేషన్స్ విషయంలో కూడా మొత్తం 100 సీట్లకు రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని చెప్పాము.

(పార్టీ విఫ్ శ్రీ సి.వి శేషారెడ్డి, శ్రీ ఎ. వీరప్ప ప్రక్కన కూర్చుని మాట్లాడుతూ వుండడం తెలుగుదేశం సభ్యులు చూచి వీరప్పగారిని బెదిరిస్తూ వున్నారని కేకలు చేశారు)

మిష్టర్ స్పీకర్ – ఎవరు ఎవరిని బెదిరించుటలేదు శేషారెడ్డిగారు తమ సీటుకు వచ్చి కూర్చోండి. పత్రికలలో అందరివి వస్తాయి.

శ్రీ సి వి. శేషారెడ్డి (సర్వేపల్లి):– అధ్యక్షా....

మిష్టర్ స్పీకర్:– నేను అలౌవ్ చేయడంలేదు. విఫ్ పోస్టు ఎలా చేస్తున్నారు మీరు అని అనవలసి వస్తున్నది. ఓంకార్‌గారు మాట్లాడండి.

శ్రీ ఎం. ఓంకార్:– ఈ సమస్య మీద తగినంతగా చర్చించడానికి సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నేను రెండే రెండు సమస్యల మీద తీవ్రంగా స్పందిస్తూ చెబుతున్నాను. (1) ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక రహస్యమయినది ఏమీ కాదు. ఇదివరకు చూపడం ఆచారంగా వుండెను. అది చూపమని మొండిపట్టు పడుతున్నారు. 'పాపమే చేయకుంటే భయమే లేదు'. చూపడంలో అభ్యంతరం వుండవలసిన పని లేదు. కానీ చూపడంలేదు కాబట్టి తీవ్రమైన అనుమానాలకు, అపోహలకు తావున్నది. (2) రిజర్వేషన్స్ విషయంలో మొత్తం వంద సీట్లకు వర్తింపచేయవలసిన సూత్రాన్ని సగము సీట్లకే వర్తింప చేస్తున్నారు. ఈ రెండు అంశాల మీద విభేదిస్తూ నేను వాకౌట్ చేస్తున్నాను.

(ఎం సి.పి ఐ. గౌరవ సభ్యుడు శ్రీ ఎం. ఓంకార్ వాకౌట్ చేశారు)

(వీరప్పగారి ప్రక్కన శ్రీ సి.వి. శేషారెడ్డిగారు కూర్చుని మాట్లాడుతూ వుండగా)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- శ్రీ వీరప్పగారిని కంపెల్ చేస్తున్నారు.

శ్రీ ఎ. వీరప్ప:- నన్ను కొట్టేందుకు సిద్ధంగా లేరు. కొట్టించేది కూడా లేదు.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్:- ఎస్.... నర్సిరెడ్డిగారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా ఈ విషయంపైన నాలుగు రోజుల నుండి చర్చ జరుగుతున్నది అధ్యక్షా. అయినా ఇందులో చాల ముఖ్యమైనటువంటి విషయాలు రెండే రెండు మనకు కనబడుతున్నవి. ఒకటి ఆ ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు ఈ సభ ముందు ఉంచాలని, రెండవది అన్ని సీట్లకు మేనేజ్‌మెంట్‌కునూ, మరి గవర్నమెంట్ అలాట్ చేసే 50 పర్సెంట్‌కునూ రూల్ ఆఫ్ రిజర్వేషను అప్లై చేయాలనేటువంటి విషయాన్ని మేము ప్రభుత్వాన్ని పదేపదే చాల న్యాయమైన, సమంజసమైనటువంటి కోరిక కోరుతా ఉన్నాము. అధ్యక్షా, ఈవేళ ఈ ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు ఈ సభ ముందు ఉంచడానికి ఏమైనా ఇబ్బంది ఉంటే కనీసం చదివైనా వినిపించవచ్చు ఈ సభలో. అయ్యా దిస్ ఈజ్ ది రిపోర్టు ఇది ఈ విధంగా దీనిని ఆధారంగా చేసుకొని మేము ఏదో చేశాము అని. కనీసం చదివి అయినా వినిపించవచ్చుకదా ఏమి ఇబ్బంది లేకపోతే. మీరు అది కూడా ఎందుకు కనీసం చేయలేకపోతున్నారు అన్నది ఒకటి అధ్యక్షా. దానికి నా అభ్యంతరం తెలియచేస్తున్నాను. రెండవది రూల్ ఆఫ్ రిజర్వేషన్ - ఎన్ని ఏజిటేషన్లు జరిగిన తరువాత మరీ మొత్తం దేశంలోను కూడ కాన్స్టిట్యూషనల్లీ అడుగంటిన వారికి, వెనుకబడినవారికి మొత్తం అందరికీ సహాకరించి, అందరితో సమానంగా అభివృద్ధిని సాధించుకొనేటటువంటి విధానాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ వారు, అన్నీ పార్టీలవారు కూడ అనుకొన్నప్పటికీ దానిని ప్రక్కన పెట్టేటువంటి ఉద్దేశ్యంతో కేవలం 50 శాతం మాత్రమే వాటికి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అప్లై చేసి, తక్కువ మేనేజ్‌మెంట్ కోటాకు అప్లై చేయకుండా వారికి డబ్బు ఆర్జించుకొనేటటువంటి అవకాశం కల్పించినందుకు నేను నిరసనగా వాకౌట్ చేస్తున్నాను అధ్యక్షా.

మిష్టర్ స్పీకర్:- యస్. విద్యాధరరావు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈనాడు ప్రయివేటు మెడికల్ కాలేజీస్ సాంక్షన్ గురించి మాట్లాడుతూ మంత్రిగారే సమాధానం చెబుతూ చెప్పారు మేము ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని అపాయింట్ చేశామన్నారు. వాళ్ళు ఒక డాక్యుమెంట్ ఇచ్చారు, దానిని బేసిస్‌గా తీసుకొని చేశామన్నారు. మా మిత్రులు యన్.వి. కృష్ణయ్య రూల్ 297 కోట్ చేస్తే కాదన్నారు. రూల్ 297 వెరీ క్లియర్‌గా ఉంది. పార్ట్ ఆఫ్ డిస్కషన్‌లో వచ్చినపుడు బేసింగ్ ఆన్ ఏ డాక్యుమెంట్ కనుక మంత్రిగారు లేవనెత్తితే, ఇట్ ఈజ్ ఆబ్లిగేటరీ దట్ ది డాక్యుమెంట్ షుడ్ బీ ప్లేస్డ్ బిఫోర్ ది హౌస్ అని క్లియర్‌గా ఉంది. మీరు చదివి కాదని మీరు ఎక్స్‌ప్లేయిన్ చేసి చెప్పండి మేము సంతోషిస్తాము. అది కాకుండా ఈవేళ in the course of the Government appeal in the High Court, a very dangerous trend has been adopted by the Advocate-General, who is the representative of the Government. He is the voice of

the Government. ఆయన మాట్లాడుతూ చాల - dangerous trend - He has opened up a big issue in the State which has to be debated. అధ్యక్షా, ఆయన చెప్పారు" ఆర్టికల్ 15(4) was only an enabling provision and did not compel the state to necessarily provide reservation" ఈనాడు రాజ్యాంగంలో మనం సోషల్లీ బ్యాక్వర్డ్ ఎకనామికల్లీ బ్యాక్వర్డ్ వాళ్ళకు ఒక స్టేటస్ ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో చెప్పి 20 సంవత్సరాలుగా మనం కొన్ని రిజర్వేషన్స్ క్రియేట్చేసి హరిజన సోదరులకు, గిరిజన సోదరులకు, మైనారిటీస్వారు అందరూ పైకి తీసుకొని వచ్చేందుకు అని చెప్పి మరొక్క 10 సంవత్సరాలకు ఎక్స్టెండ్ చేయడానికి పార్లమెంట్లో శాసనం చేశాక, అధికారం కల్పించాక, ఈనాడు మీ ప్రభుత్వం హైకోర్టులో మీ రిప్రజెంటేటివ్ ఇట్ ఈజ్ నాట్ ఆబ్లిగేటరీ అని చెప్పడం, ఇట్ ఈజ్ ఓన్లీ ఏ ప్రొవిజన్ అనీ చెపితే, ఇట్ డజ్ నాట్ కంపెల్ ది స్టేట్ అని చెపితే, Are you not opening the Pandora's box అదికాక అధ్యక్షా........నా మాట వినండి...He goes further to add - i.e., the Advocate General argues that "the concept of merit was already eroded by way of Reservation granted on the basis of caste, backwardness and to satisfy rules like Ex-Service men. He says that 15-4 is only a proviso and the merit has been eroded providing reservation of the Caste system" మంత్రిగారు ఏమి చెప్పారు అధ్యక్షా, నేను ఈనాడు తిరిగి ఓపెన్ చేశామంటే ఇక్కడ చర్చ దీనికి కూడ సంబంధం ఉంది సార్....

మిస్టర్ స్పీకర్:- కమ్ టు ది సబ్జెక్ట్.

శ్రీ కె. విద్యాధరరావు:- దయచేసి వినండి .. ఐ యామ్ కమింగ్ టు ది సబ్జెక్ట్

మిస్టర్ స్పీకర్:- మీకు మీరే సబ్జెక్టు తెలుసు అనుకొంటే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:- సార్ దీనిని చర్చించి, ముఖ్యమంత్రిగారు వచ్చి ప్రభుత్వం యొక్క స్పందన ప్రభుత్వానికి చెపితే being on this as my Friend Mr. Narasimhulu, said "this is going to blow dynamite balls in the whole State".

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు సెపరేట్ సెపరేట్గా తోవ పట్టించే అవసరంలేదు.

K. Vidyadhara Rao:- He goes on saying "EAMACET" is also necessary. Sir, you are aware the Minister assured the House that they are bound by the Reservations - they are bound by the Supreme Court.

మిస్టర్ స్పీకర్:- మేము పెట్టదలచుకొలేదన్న వారి మీదనే ఈ డిస్కషన్. The Other part does not suit here.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈవేళ రాజ్యాంగానికి విరుద్ధంగా జరుగుతూవుంటే ఈవేళ మమ్మల్ని మాట్లాడకుండా కూర్చోమంటే ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్:- మిమ్మల్ని మాట్లాడ వద్దని అనలేదు. సబ్జెక్టుగా మాట్లాడండి, ప్రొసీజర్‌గా మాట్లాడండి.

Sri K. Vidyadhara Rao:- Sir, it is pertaining to the Medical Colleges. మేము ఒకటి అడుగుతున్నాము సార్. ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు... దయచేసి మీరు వినాలి.

మిస్టర్ స్పీకర్:- మీకు 20 నిమిషాలు ఇచ్చాను. one cannot attribute motives against the chair.

Sri K. Vidyadhara Rao:- Sir, I do understand Sir. I do admit Sir, that I am not attributing motives. Sir, We have got great regards for you. సార్ ఒకటి చెప్పండి. Is it part of the Expert Committee's Report that Reservations should be provided. It is why the reason that Mr. T. Anantha Babu, your Advocate-General is arguing on your behalf in the High Court saying that 15-4 is only the proviso and that the Government is not bound by it. Is it also included in your Experts Committee Report that the EAMACET results and the ranking should not be followed. He has argued in the High Court that the EAMACET ranking is not at all necessary. We need not follow it, as per merit. మేము ఎందుకు.... ఒక్క నిమిషం ఓపిక పట్టండి సార్.... మీరు ఇక్కడ చెప్పిన దానికి భిన్నంగా మీ ప్రతినిధి హైకోర్టులో వాదిస్తున్నాడు. మీ స్టాండ్ ఇక్కడ ఒక రకంగా ఉంటే, అక్కడ వాదనలు ఒకటి అవుతున్నాయి. అది అంతా మీ ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టులో భాగమా? మేము తెలుసుకోవాలి. ఈ సభ తెలుసుకోవాలి. ఈ రాష్ట్రం తెలుసుకోవాలి. ఈ ప్రజానీకం తెలుసుకోవాలి. అందుకే మేము ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు అడుగుతున్నాము అధ్యక్షా. ఇవి అన్నీ మీరు బయట పెట్టాలి మీరు కేవలం ఇక్కడ చెప్పేది ఒకటి, మీ ప్రతినిధి He is your mouth-piece- He is the Advocate General - your own mouth-piece-the Advocate-General advocates something in the High Court - Do you want to take that "he is lying?"

(interruptions)

Sir, we want this Government to answer all these questions, by placing the Experts' Committee Report, if they will be able expose their stand and as to whether the stand

taken by the Advocate-General, Anantha Babu is unilateral - Or the Government has directed him to act like that? దయచేసి మంత్రిగారిని in view of the exposure of all these things, I would like to request him to clarify the stand.

(Interruptions)

Mr. Speaker:- You take your seats please. Please resume your seats.

శ్రీ డి కె· సమరసింహారెడ్డి:- వాట్ అడ్వకేట్ జనరల్ ఆర్గ్యూడ్······

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- అధ్యక్షా ఇప్పుడు నేను మాట్లాడిన తరువాత వారు రిప్లై ఇస్తే బాగుంటుంది·

మిష్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ఇప్పుడు అధ్యక్షా, He has raised a legal issue. Just I wanted to answer him. Sir, what the Advocate-General and what were the submissions made by him, should not be a matter of discussion here. This is one issue Sir.

(Interruptions)

Mr. Speaker:- You cannot come in the middle like that. Let him say please. Let him complete. Unless I hear him totally, I cannot hear anybody also.

Sri D.K. Samarasimha Reddy:- Sir, not decision can be made on a piecemeal observation, I say.

(Interruptions)

(shouts from the Opposition Benches)

Sir, unfortunately they do not have the patience. I appeal them to have patience and hear me completely Sir.

Sir, I once again repeat it, that during the course or arguments; number of submissions will be made by the counsels before the Court. The counsel, while making a submission makes a number of folds - it will be a two-fold submission - a three-fold submission - or a four-fold submission. Whatever the submission he made - and ultimately what will be consequential effect of that submission; will depend upon the result that the Court is going to arrive at.

Now, about the article 15-4, has he read 15-4. He has not read it. About the applicability of 15-4....

(Interruptions and Shouts)

Sir, let me say. What is this shouts? The Constitution book is with me.

For the sake of his convenience, I will read 15-4 for a minute and I will make my submission.

Mr. Speaker:- I have followed... let him complete please.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I think I can clear his doubt. I appeal to Mr. Vidyadhara Rao, to please hear me totally.

Sri K. Vidyadhara Rao:- Sir, his ignorance of rules cannot be everybody's ignorance.

(Shouts and Counter Shouts)

Mr. Speaker:- You cannot blame like that.

Sri K. Vidyadhara Rao:- Sir, he cannot throw a blame. He cannot throw allegation against any member, saying that:- "He is not aware - he does not know" etc., He can exhibit his knowledge. Let him answer my allegations Sir. He can express his view.

I request the Hon'ble Chair to expunge the remarks made by Sri D.K. Samarasimha Reddy, the Hon'ble Minister for Law i.e. saying "That he is not aware of the rule 15-4 - he has not read rule 15-4." Sir, it is very bad, throwing allegation against another Member.

(Hon'ble Members from both the sides were on their legs shouting at each other)

Sri D.K. Samarasimha Reddy:- Sir, he does not know the difference between the Rule and an Article! This is article 15, but not Rule.

Mr. Speaker:- Yes - Article 15.

Sri K. Vidyadhara Rao:- Sir, I have said "Article 15" only.

Sri D.K. Samarasimha Reddy:- Sir, just he has quoted as "Role" - Do you know the difference between the rule and article?

(Repeated Interruptions)

Sri K. Vidyadhara Rao:- Sir, are you going to allow all sorts of such idiotic allegations in this House?

Sri D.K. Samarasimha Reddy:- Sir, I take it as a serious objection. What does hè mean by saying "Idiotic"? Is it an idiot's expression?

I will also illustrate it Sir. Suppose there are 100 seats in a particular medical college. Let us take it like that. If there are 100 seats in a particular medical college the present Law, as it stands, 50 seats go for the regular admission and according to the basis, that has been observed for the said seats in the Government Colleges, following the principles of the reservation and everything. Most of the students are under the impression that those seats do not go for reservation. They go for reservation and all the seats are admitted on the basis of following the rule of reservation, the Roster system will also be followed. Rule of Reservation system will be directly adhererd to and only those who have passed in the EMCET alone will be eligible for seeking the rest of 50% of seats. That, nobody can dispute - but the ......

(Shouts - Interruptions from Opposition Benches)

Sir, these people have mislead the students in this manner. They are trying to mislead the students and they gave an impression to the students that all the seats are going to be

(Interruptions from either sides - shouts)

filled up without reservation. That is incorrect. 50% of the seats will be filled up on the basis of reservation.

(ప్రతిపక్షాల వైపు నుంచి 'అబ్బా' 'అబ్బా' అంటూ గట్టిగా శబ్దాలు)

శ్రీ డి కె· సమరసింహారెడ్డి:- అర్థం అయిందా? అధ్యక్షా, ఈ అబ్బా, అమ్మాలు యిప్పుడుగుర్తుకు వస్తున్నాయి· ఆర్టికల్ 15(4) చదివినపుడు అడ్వకేట్ జనరల్‌గారి ఆర్గ్యుమెంట్‌లో ఎలాంటి తప్పు లేదు·

Mr. Speaker:- He made his submission as per the provisions and as per the intention of the legislature...

Sri D.K. Samarasimha Reddy:- On the basis of EAMACET the rest of the 50%.. The management have to pay the salaries to the employees. They have to construct buildings. They have to build the laboratories. They have to provide the Library facilities. గవర్నమెంట్ పార్టిసిపేషన్ లాంటిది లేకుండా ఒక ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ రావాలి అన్నప్పుడు వారు ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి· బిల్డింగులు కట్టించాలి ఇవన్నీ ఎక్కడ నుంచి వస్తాయండీ? మీరు ఎవరైనా దమ్మిడీ యిస్తారా? They have to construct 700 bedded hospital.

శ్రీ సల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేస్తున్నాను· కేవలం కోర్టులోవున్న ప్రొసీడింగ్స్·····

Mr. Speaker:- There cannot be any discussion and I am not going to allow further on this. It is not good on your part.

Sri K. Vidyadhara Rao:- Because he thinks that his ignorance is everybody's ignorance!

Mr. Speaker:- When you have a right to say about "Ignorance" of others, how is that, you are saying that others have no right to say against you? That is what I observed.

(Interruptions - Some Members were on their legs demanding permission to speak)

Mr. Speaker:- Please resume your seats. The exchanges of both the sides, experienced here - i.e. the exchanges between both of them, will not go into the records.

Sri D.K. Samarasimha Reddy:- What is it Sir?

Mr. Speaker:- If anybody said wrong I shall have to...

Sri D.K. Samarasimha Reddy:- Sir, whatever he said, let it go into the records and I am not asking for its expunge. Are you allowing his Idiotic expression - because it applied to him Sir.

Mr Speaker:- No, I am not allowing that also. Now, you explain so far as 15-4 is concerned please.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I invite your kind attention to Article 15.

(Again shouts and counter-shouts both the sides)

Mr. Speaker:- What do you know about it? Please all of you resume your seats. This has become habit...

Sri D.K. Samarasimha Reddy:- Sir, I can make a submission to the people who are susceptible to the reason or amenable for logic! They are neither susceptible to the reasoning nor amenable for logic. What am I to say to that Sir. If they have some patience to hear, I can tell them. They do not have the patience to read the article. Sir, Part III of the Constitution deals with the fundamental rights, i.e. article 12 to 35 of the Constitution, which are part of the Part III, deals with that, under which the article 15 is the relevant article. It reads like this:-

"Prohibition of discrimination on grounds of religion, race, caste sex or place of birth, the State shall not discriminate against any citizen on grounds of only religion race, caste, sex - place of birth or any of them. While making an enactment if you want to make any reservation proviso or anything-then, 15-1 runs counter. Then, Sir, if

you go to Article 15-4, nothing in this article or in Clause-II or Article 29 shall prevent the State from making any special provision - "Shall prevent the State".

In case the State thinks of making provision - "Shall not prevent the State from making any special provision for the advancement of any socially and educationally backward classes of citizens or for the Scheduled Castes and the Scheduled Tribes.."

Sir, 50% of the seats were given to the Management and there is nothing wrong in it. What the Advocate General said, it is perfectly in order and Sir, I totally endorse his stand.

Mr. Speaker:- Now, there cannot be any further discussion and I am going for the next issue.

Sri N. Chandrababu Naidu:- Mr. Speaker, Sir.

Mr. Speaker:- Mr. Naidu, it is not good on your part. I will quote the Rules of Lok Sabha also that any important matter which is under adjudication of the Court of Law, that cannot be raised in the House. It is there. I am giving this as my ruling then now the discussion is clossed.

శ్రీ కె· విద్యాధరరావు:- సార్· లా మినిష్టర్····

మిష్టర్ స్పీకర్:- ఇది సబ్జెక్టు కాదు మీది ఏది తీసుకున్నా ఈ డిస్కషన్‌లోకి రాకూడదు మీకు అసెంబ్లీ అవసరంలేదు· డిమాండుమీద వచ్చినపుడు మాట్లాడండి· నేను రూలింగు యిచ్చిన తర్వాత పాయింట్ ఆఫ్ ఆర్డరు వినను·

(అంతరాయం)

1·00 మ· మీకు దేని మీద క్లారిఫికేషను కావాలో చెప్పండి· రాసి తెప్పిస్తాను· మీ 73 మంది వుంటే సరిపోతుంది· మీ 73 మంది వుంటే అసెంబ్లీ నడిచినట్లే·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- సార్· పాయింట్ ఆఫ్ ఆర్డర్····

మిష్టర్ స్పీకర్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ అవసరం లేదన్నాను·

శ్రీ ఎం· నర్సింహులు:- అధ్యక్షా, మంత్రిగారు రోశయ్యగారు··· మీరు కొంచెం మా రెస్క్యూలోకి రావాలి· మా హరిజన గిరిజన బలహీన వర్గాలకు చెందిన హక్కులను రక్షించాల్సిన అవసరం ఉంది· అలాగే, అధ్యక్షా, న్యాయం చేయడానికి గవర్నమెంట్‌ను మందలించవలసిన అవసరం కూడా ఉంటుంది·

మిష్టర్ స్పీకర్:- మిమ్ములను కూడా మందలించాల్సిన అవసరం ఉంది· మీరెంతో వారూ అంతే·

శ్రీ ఎం. నర్సింహులు:- రోశయ్యగారు చెప్పారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాత రిజర్వేషన్ విషయాలు కూడా మేము పరిశీలన చేస్తామని చెప్పారు. మేము అనుకున్నాము ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందనే ఆలోచనలో వున్నాము. ఈ రోజు వాదన చూసిన తరువాత సమరసింహారెడ్డి తనకున్న ప్రతిభతో వాదించడం చూచిన తరువాత వారి వాదన చూచి సంతోషపడవచ్చు. కానీ ప్రతిపక్షం నోరు మూయించడానికి ఆ వాదన ఉన్నదిగానీ హరిజన, గిరిజన బలహీన వర్గాలవారికి నోళ్ళు మూయించే పరిస్థితిగా వుంటే బాగుండదని మనవి చేస్తున్నాను. సమరసింహారెడ్డిగారు అడుగుతున్నాను. రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయంలో గవర్నమెంట్ పాలసీ ఏమిటి? ఈనాడు కోర్టులో వచ్చింది ఏమిటంటే, అడ్వకేట్ జనరల్ క్లియర్‌గా చెప్పి వున్నారు. ప్రభుత్వపాలసీ రిజర్వేషన్‌కు వ్యతిరేకమా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, హరిజన గిరిజనుల పేరు వాడుకొని ఏదో ఉద్ధారకం చేస్తామని అనుకుంటే పొరబాటు. హరిజన, గిరిజనులకు వ్యతిరేకంగా కానిస్టిట్యూషన్ ప్రొవిజన్‌లో లేదు. వాళ్ళు మిస్‌లీడ్ చేస్తుంటే కరక్టు పొజిషన్ నేను చెప్పాను. If I am not understood I cannot help it. Let them understand me properly.

మిస్టర్ స్పీకర్:- ఆయన వారికి ఖిలాఫ్‌గా ఏమీ చెప్పలేదు.

శ్రీ ఎం. నర్సింహులు:- ఇది హరిజన, గిరిజన బలహీనవర్గాల వారికి అన్యాయం చేసే పద్ధతిగా ఉందే తప్ప సర్యైనది కాదు. దయచేసి మంత్రిగారు ప్రభుత్వ పాలసీ ఏమిటి? ఎస్.సి., ఎస్.టి.లకు న్యాయం చేస్తారా లేదా తెలియజేయవలసిన అవసరం....

Mr. Speaker:- You have already said it.

Sri Nallapareddi Srinivasul Reddy:- You do not hear anybody also.

Mr. Speaker:- You cannot dictate on behalf of him. He has already completed. I will come to him. You cannot come to his rescue.

శ్రీ ఎం. నర్సింహులు:- ఏ విధంగా అయినా సరే ప్రైవేటు కాలేజీలు స్వంతానికి పెట్టుకున్నారేగానీ ప్రజలకొరకు కాదనీ, ప్రజోపయోగమయిన కార్యక్రమాలు కాకుండా మీరు మీ స్వలాభాలకు ఈ విధమయిన పద్ధతులు అవలంభించడం మంచి పద్ధతి కాదు. అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి. ఇది ప్రజావ్యతిరేక విధానం.

మిస్టర్ స్పీకర్:- వాళ్ళు హరిజన, గిరిజన బలహీనవర్గాలకు ఎగెనెస్ట్‌గా లేరని ఎక్స్‌ప్లనేషన్ యిచ్చారు. I heard you. Again you need not speak. You do not know about the subject.

(అంతరాయం)

శ్రీ ఎం. నర్సింహులు:- మా హరిజన, గిరిజన బలహీనవర్గాలకు ఈ ప్రభుత్వం చేస్తున్న అణచివేత చర్యలకు నిరసనగా, కనీసం మా బాధ చెప్పుకోడానికి ఈ శాసనసభలో నాకు అవకాశం యివ్వనందుకు వ్యతిరేకంగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ ఎం. నర్సింహులు వాకౌట్ చేశారు)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- అధ్యక్షా, నా సబ్మిషన్ ఒకటి. తమరు మూడు పాయింట్స్ మీద రూలింగ్ యివ్వాల్సి ఉంటుంది. నేను 3 పాయింట్స్ రైజ్‌చేసి వదిలి వేస్తాను. The articles of the Constitution are mandatory and they are not obligatory.ఇంకొకటి ఏమిటంటే, సమరసింహారెడ్డి ఆర్టికల్ 15ను కోట్ చేసినప్పుడు, ఆర్టికల్ 15 (4)లో ఆర్టికల్ 29 గురించి ప్రస్తావించారు. దానిని ఎడ్వాంటేజ్‌గా తీసుకొని మేము హరిజన, గిరిజనులకు యివ్వం అనడానికి వీలులేదు.

(అంతరాయం)

నేను చెప్పేది వినండి. ఆర్టికల్ 29లో ఏమున్నదంటే, దయచేసి వినండి సార్. ఎందుకో నేను మాట్లాడేటప్పుడు యిబ్బందులు వస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్:- లేనిది మాట్లాడితే యిబ్బందులు రాక ఏమి వస్తాయి?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- నేను అన్యాయంగా ఏమీ మాట్లాడడంలేదు. I am quoting Article 29 - sub-article 2. No citizen shall be denied admission into any educational institution maintaining by the State or receiving aid out of the State funds on grounds only on religion, race, caste, creed, colour or language.ఇప్పుడు నేను చెప్పేది వినండి. నేను ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను. ప్రైవేటు ఇనిస్టిట్యూషన్స్ యిచ్చి, గవర్నమెంట్‌కు ఎయిడెడ్ అని ఫార్వర్డ్ క్యాస్ట్‌లను ఎడ్మిట్ చేసుకొని, హరిజన గిరిజన, మైనారిటీలకు ఎగ్గొడతారా? ఇక పాయింట్ 1 ఎడ్వకేట్ జనరల్ కోర్టులో ఏమి మాట్లాడారు అని అడగడంలేదు. Whether the opinion expressed by the Advocate-General is the opinion of the State Government or not. మిమ్మల్ని రూలింగ్ యివ్వమని అంటున్నాను. మీకు బాగా తెలుసు. ఇక రెండవది Whether the Advocate-General is the mouth-piece of the State Government or not. మూడవది. ఇది మీరు రూలింగ్ యివ్వాల్సినది. ఎంతసేపు అడిగినా రిపోర్టు యివ్వము. అని అంటున్నారు మీరు పెట్టమంటున్నారు. మీరు రూలింగ్ యివ్వాల్సింది ఏమిటంటే Whether the report is part of the subject-matter pending before the Court or not. టేబుల్ మీద పెడతారా పెట్టరా? కోర్టులోవున్న అంశానికీ ఈ రిపోర్టుకూ సంబంధం ఉందా లేదా, సంబంధం లేదని అంటున్నాను. అసెంబ్లీలో చేసిన ఎమెండ్‌మెంట్ మీద ఉంది కోర్టులో అందువలన ఈ రిపోర్టుకు కోర్టులోవున్న అంశాలతో భాగస్వమ్యం ఉన్నదా లేదా. లేదని మేము అంటున్నాము It is not the private property of any individual. మీరు రూలింగ్ యివ్వాలి సార్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరొకసారి ఇటుచూడండి సార్. మీతో మనవిచేసేది ఏమిటంటే, ఇప్పుడు బడ్జెట్‌మీద చర్చ ప్రారంభం కావాల్సి ఉంది. మరి సమరసింహారెడ్డిగారు క్లారిఫికేషన్ యిస్తూ, కొత్త విషయాన్ని ప్రస్తావించారు కాబట్టి ఖచ్చితంగా దీనిగురించి చెప్పాలి. ఈనాడు రిజర్వేషన్లు ఉన్నాయా, లేవా అనే విషయాన్ని హైకోర్టులో మన ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అడ్వకేట్ జనరల్ వాదిస్తున్నారు మనం పాస్ చేసిన బిల్ ఆధారంగా రాజ్యాంగబద్ధంగావున్న ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్‌ను, ప్రైవేటుగా కానీ, ప్రభుత్వపరంగా గానీ ఉన్న సీట్లలో ఎవరికీ తగ్గించే అవకాశంలేదు. రెండవది మన రాష్ట్రంలో ఉన్నటువంటి రిజర్వేషన్లు ఏవైతే ఉన్నాయో, బి.సి. నాలుగు గ్రూపులు అవి కూడా రాజ్యాంగబద్ధంగా ఉండి తీరతాయి. ఇది సుప్రీంకోర్టు డెసిషన్ ఇది ఏ కోర్టుకు గానీ, సుప్రీంకోర్టుకు గానీ తీసివేసే అధికారం లేదు. ప్రభుత్వపరంగా ఆయన 1.10
ఆర్గ్యుమెంటు చేస్తున్నాడు. హైకోర్టులో వాదనయొక్క ఆలోచన ఏమిటి? దానిని మనకు మ.
శ్రీ సమరసింహారెడ్డిగారు ఏమిటి చెబుతున్నారు మనము ఏ విధంగా అర్థంచేసుకోవలసి వుంది? నేను ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. మీరు చట్టం ప్రకారంగా రిజర్వేషన్ పెడుతున్నారని మీరు చెప్పలేదు. చట్టం తరువాత మీరు ఏమైనా రూల్సు ఫ్రేమ్‌చేస్తే మీరు ఈ అంశాన్ని స్పష్టం చేయవలసి ఉన్నది లేకపోతే మొత్తం చర్చ జరిగిన తరువాత మేనేజిమెంటు కోటా యిందులో ఉన్నదో లేదో అనే అభిప్రాయాన్ని వ్యక్తపరచినారా? ఇది పొరపాటు. ఇది సత్యదూరమైన విషయం. ఒకవేళ శ్రీ సమరసింహారెడ్డిగారు ఈ 50 శాతంలో రిజర్వేషన్‌లేదు అంటే ఇది చాలా ప్రమాదకరమైన విషయం. అసలు ఈ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఒక క్షణం పరిపాలించే హక్కులేదు అని నేను చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఆయన ఈ 50 శాతం రిజర్వేషన్ పెట్టలేదు అంటున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా! అసలు ఈ రిజర్వేషన్ ఆధారంగా మన చట్టంలో యిదే మాట కేవలం మేనేజ్‌మెంటు కోటా ... మేనేజ్‌మెంటు కోటా అయినా రాజ్యాంగబద్ధంగా ఈ రిజర్వేషన్ కోటా ఉండి తీరుతాయి. అందులో ఒకవేళ రిజర్వేషన్ ఉంటే రూల్సు ఫ్రేమ్‌చేసినారా అసలు రూల్సు మాకు చెప్పినారా ఈ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రూల్సు చెప్పలేదు. మీరు ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టు చెప్పారు రూల్సు ఏమిటి చెప్పారు. మరి చట్టంమీద ఆ విధానాల మీద తాడు బొంగరంలేని ఆరుగ్యుమెంట్సు నడుస్తూ ఉంటే ప్రభుత్వం స్పష్టమైనటువంటి వాళ్ల వైఖరి ప్రదర్శించకపోతే.... కాబట్టి ఈ రిజర్వేషన్సు ఉంటాయా అనేది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా! రిజర్వేషన్సు లేవనే మాట నేను ఎన్నడూ చెప్పలేదు. నేను రిజర్వేషన్సుకు వ్యతిరేకంకాదు అనే విషయాన్ని కూడా ఈ సభలో మళ్లీ మనవిచేస్తున్నాను. Probably I am misunderstood or there was some communication gap. నేను ఒకటి మనవిచేస్తున్నాను. As it stands. ఏ చట్టాన్ని మనం ఎమెండుమెంటు చేశామో, ఏ చట్టాన్ని మనం యిక్కడ సభలో అందరూ డిస్‌కస్‌చేసి, చట్ట ప్రకారం తీసుకొన్న నిర్ణయప్రకారం Unless and until the Supreme Court or the High Court otherwise decides, there is reservation for 50% of the seats. In rest of the seats Art. 29(2)

will come into operation. నేను అదే మనవిచేస్తున్నాను. వేరుగా I will read once again Art. 29(2). జాగ్రత్తగా వినండి. "No citizen shall be denied admission into any educational institution maintained by the State". These institutions are not to be maintained by the State or will not be receiving aid out of the State fund. These institutions will not be receiving even a single pie of aid from the State Government. Sir, on grounds only of religion, race, caste, language or any of them-this applies to private institutions. Yet, being interested in the maintenance of reservations, we have allowed reservation in the 50% on the basis of EAMCET.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా! రూల్ ఆఫ్ రిజర్వేషన్ను మెయిన్టైన్ చేయడం లేదు. ఎందుకంటే స్టేటుకు ఏమీ బాధ్యతలేదు అటువంటి విధంగా ప్రయత్నిస్తోంది. ప్లీజ్ అవకాశం యివ్వండి.

(అంతరాయం)

Mr. Speaker:- They have reservations. He is saying... Definitely we are all bound by Constitutional provisions.

(Interruption)

శ్రీమతి కె ప్రతిభాభారతి:- అధ్యక్షా! మాకు అవకాశం యిస్తారా లేదా?

మిష్టర్ స్పీకర్:- నేను అందరికి అవకాశం యిచ్చినాను.

(అంతరాయం)

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- అధ్యక్షా! మొన్న లా ఆఫీసర్సుకు రిజర్వేషన్సులో తోక కోశారు ఈ లా మినిష్టరుగారు. పబ్లిక్ ప్రాసుక్యూటర్సుకు, గవర్నమెంటు ప్లీడర్సుకు రిజర్వేషన్సు లేకుండా చేశారు మొన్న. ఈ రోజు మొత్తం రిజర్వేషన్సు అన్నిటిని తీసివేసి ప్రతి యొక్క 100 సీట్లకు 24 1/2 సీట్లు మాకు నష్టం అవుతున్నాయి. రిజర్వేషన్సు తీసే అవకాశం వీరికి లేదు. అధ్యక్షా! జవాబు చెప్పమనండి.

(అంతరాయం)

## 1992-93 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణచర్చ

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా! గత 1991-92 సంవత్సరంలో పెట్టినటువంటి ఈ రాష్ట్ర బడ్జెట్టులో చాలావరకు ప్రభుత్వం ఈ రోజు ఏది అయితే 1992-93 సంవత్సరం'

(Interruption)

Mr. Speaker:- It is not good on your part.. The third day discussion will run tomorrow. The House is adjourned to 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 1.15 p.m.)

(The House then adjourned at 1-15 p.m. to meet again at 8-30 a.m. on Thursday, the 27th August, 1992.)